త్వరలోమరోసస్పెన్సు సీరియల్
డా.కొత్త రవీంద్రబాబు
మోహినీతాండవం!
ఆంధ్రపత్రికలో
ప్రారంభం

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరాకిత్యక్షరాయుధాలు అందించిన అగ్రగామి దినపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 119 — హైదరాబాదు సోమవారం 30-7-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా పంపిన పక్షి 25 పైసలు అదనం)

స్థాపితము: 1988 — Regd No: 212/88
ఉద్యోగ అవకాశములు
ప్రభుత్వ వ్యవసాయ శాఖలో ఫీల్డ్ మెన్, నర్సరీ అసిస్టెంట్స్, మాలర్ వైజర్సుగా నెలకు రు.1650/- జీతము గల ఉద్యోగాలు పొందుటకు నాను ప్రభుత్వము వారు నిర్వహించు AGRICULTURE పరీక్షలకు 8th పాస్ నుండి డిగ్రీపాస్/ఫెయిల్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు 35 రోజులు శిక్షణ ఇవ్వబడుచున్నది. (హాస్టల్ వసతి ఉచితం) దరఖాస్తులకు, పూర్తి వివరములకు 10 రోజులలోపు 15/- M.O. చేసి పొందవచ్చును. S.C.,S.T.,B.C.లకు ఫీజు మినహాయింపుగలదు.
COROMANDAL TECHNICAL EDUCATION TRAINING SOCIETY
Near Govt. Hospital, CHILAKALURIPET - 522 616
MANIKANTA/CPT/R

# జిత్తులొద్దు ప్రధానిగారూ!

బెంగుళూరు, జూలై 29:

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం విషయంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ గతంలో కాంగ్రెస్ వాడిన విల్కాలనే ప్రయోగిస్తున్నారని భారతీయ జనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మురళీమనోహర్ జోషి ఆదివారం ఆరోపించారు. వివాదం పరిష్కరించడానికి కేంద్రం నిజాయితీగా చర్యలు తీసుకోవడంలేదని ఆయన విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

ఇది చర్చల ద్వారా కాని చట్టంద్వారా కాని పరిష్కృతం అవుతుందని బి.జె.పి. నూచించినట్లు చెబుతూ చట్టంద్వారా పరిష్కరించడం తుది మార్గమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటుందని ప్రధాని శనివారం చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ వివాదం అపరిష్కృతంగా ఉండడానికే ఈ మార్గం ఎన్నుకున్నారని శ్రీ జోషి వ్యాఖ్యానించారు.

ఈ సమస్య జాతీయతకు సంబంధించినది తప్ప కోర్టులకు, రాజకీయాలకు సంబంధించినదికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## అవలఉంటాం, కావలికాస్తాం

కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి వెలుపలనే ఉండాలన్న నిర్ణయాన్ని తిరగదోడే ప్రసక్తే లేదని భారతీయజనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మురళీమనోహర్ జోషి ఆదివారంనాడిక్కడ స్పష్టం చేశారు.

"మా నిర్ణయాన్ని మార్చుకోడానికి తగిన కారణం ఏమీ కనిపించడంలేదు" అని పత్రికాగోష్ఠిలో చెప్పారు. "ప్రభుత్వంలోచేరి బాధ్యతలు పంచుకోండి" అంటూ జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్.బొమ్మై చేసిన విజ్ఞప్తికి సమాధానంగా డాక్టర్ జోషి ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వంలో చేరకపోయినా దేశసమస్యలను బి.జె.పి. పట్టించుకుంటుందని జోషి వివరించారు. కొన్ని సమస్యలు సాక్షాత్తూ కొందరు దళ్ నాయకులవల్ల వచ్చినవేనని, సొంతపార్టీని కట్టుదిట్టంగా నిర్వహించడంలో బొమ్మై మరింతగా నిమగ్నమై, విజయం సాధించగలరనే ఆశిస్తున్నామని జోషి చెప్పారు.

అధికారం ఛాయలకు కాంగ్రెస్(ఐ) రాకుండా చేయడానికి బి.జె.పి.ని ప్రజలు కావలికుక్కగా ఎన్నుకున్నారని జోషి అన్నారు. ప్రభుత్వంలో బి.జె.పి. చేరి దానితప్పులను కాయాలని దళ్ కోరుతోందని అయితే అవిధంగా బలిపశువుగా, మాంసకబళంగా మారడానికి బి.జె.పి. తిరస్కరిస్తుందని జోషి అన్నారు. దళ్ అంతరంగిక వ్యవహారాలలో బి.జె.పి. ఎన్నడూ జోక్యం చేసుకోలేదని దళ్ అంతఃకలహాల సమయంలో ఎవరివైపువారు చేరలేదని జోషి చెప్పారు. "జనతాదళ్‌లో కొందరు ప్రభుత్వానికి చిచ్చుపెడుతున్నారు. దయచేసి వారు దానిని ఆపాలని మేం కోరుతున్నాం" అని ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికలకు సిద్ధంకావలసిందిగా తమ కార్యకర్తలను తాముకోరలేదనీ, ప్రభుత్వంలో అస్థిరతచిహ్నాలు కనిపించినందున ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధింగా ఉండవలసిందిగా మాత్రమే వారిని కోరామని జోషి వివరించారు.

"జాతి వాద్‌కో హమ్ తోడేంగే" అంటూ ఆదివారం ఒక వేదికపైనుండి నినాదాలుచేస్తున్న స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ అగ్నివేశ్ తదితరులు.

# అసమ్మతికిఫుల్ స్టాప్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29:

కాంగ్రెస్‌పార్టీలో, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో అసమ్మతివాదులు తమ కార్యకలాపాలకు స్వస్తి చెప్పి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వానికి సంపూర్ణమద్దతు ప్రకటించనున్నట్లు అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్ రాష్ట్ర కాంగ్రెస్(ఐ)పార్టీలోని వివిధ వర్గాలవారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

గత రెండు రోజులనుంచి శ్రీ భగత్ నగరంలో కాంగ్రెస్(ఐ) పార్టీ నాయకులతోను, అసమ్మతివాదులకు చెందిన ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులతోను కొందరు మంత్రులతోను విడివిడిగా చర్చలు జరిపి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టను దిగజార్చేవిధంగాను, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా విమర్శలు చేసేవారిపై కఠినమైన చర్యలు అధిష్ఠానవర్గం తీసుకుంటుందని శ్రీ భగత్ తనను కలుసుకున్న నాయకులను హెచ్చరించారని తెలిసింది.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు ఉంటే స్వయంగా పార్టీ అధిష్ఠాన వర్గంతో చర్చించి పరిష్కరించుకోవాలి లేకపోతే పార్టీ వేదికలో చర్చించుకోవాలేగాని పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఎవరూ వ్యవహరించకూడదని ఆయన కొందరు అసమ్మతివర్గనాయకులకు తెలిపారని తెలిసింది.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతోపాటు, పార్టీ అధిష్ఠానవర్గం

## కాంగ్రెస్‌వర్గాలకు భగత్ విజ్ఞప్తి

డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వంపట్ల, రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానాలపట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారని, డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన్ని మార్చే ప్రసక్తి లేదని శ్రీ భగత్ తనను కలసిన నాయకులకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

కాంగ్రెస్(ఐ) పార్టీలో కీచులాటలకు, ముఠాతగాదాలకు ఇది సమయంకాదని, ఏడేళ్ళ తరువాత రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు తరువాత కాంగ్రెస్(ఐ) పార్టీ అధికారంలోకి వచ్చిందని, ముఠతగాదాలు విభేదాలవల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని ఇటువంటి ధోరణులకు ఎవ్వరూ అవకాశం ఇవ్వకూడదని ఆయన పార్టీ ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు.

పార్టీలోను ప్రభుత్వంలోను పదవులు రానంతమాత్రాన బహిరంగంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పత్రికలకు ఎక్కడం ఎంతమాత్రం సమంజసం కాదని. పార్టీ [illegible] నికి ప్రభుత్వవిధానాలు, పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చే[illegible] పార్లమెంటు సభ్యులు కృషి చేయాలని శ్రీ భగత్ వారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

ప్రభుత్వం అమలు జరుపుతున్న కార్యక్రమాలు, [illegible] ఏమైన లోపాలు, లోటుపాట్లు ఉంటే వాటిని ఎత్తి చూపడంలోను, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడంలో తప్పులేదని, అదేవిధంగా ప్రభుత్వ విధానాలకు సంబంధించి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఎవరైనా చేయవచ్చునని కాంగ్రెస్(ఐ) నాయ

(మిగతా 7వ పేజీలో)

# వికలాంగులకోచట్టం

న్యూఢిల్లీ, జూలై 29:

వికలాంగులకు ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడాన్ని చట్టబద్ధం చేయడానికి ఒక శాసనం తీసుకురానున్నట్లు ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్ సింగ్ ఆదివారం ప్రకటించారు. దీనివల్ల అది న్యాయమైనదవుతుందని ఆయన చెప్పారు.

సంక్షేమ మంత్రిత్వశాఖ 'వికలాంగుల సంక్షేమం' అన్న అంశంపై ఏర్పాటు చేసిన మొదటి జాతీయ సెమినార్‌ను ప్రధాని ప్రారంభించారు. ఈ చట్టంలో వికలాంగులకు చెందిన అన్ని సంక్షేమాలు ఉంటాయని ఆయన చెప్పారు.

వికలాంగులకోసం ఒక సంక్షేమబోర్డును, మానసికంగా ఎదుగుదలలేని వారికి ఒక జాతీయట్రస్టును ఏర్పాటుచేయమన్నట్లు ప్రధాని ప్రకటించారు. వారివల్ల మనం ప్రదర్శిస్తున్న వైఖరిలో మార్పురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇటువంటివారి కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు అమలు అయ్యేలా స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కార్మికశాఖమంత్రి శ్రీ రామ్‌విలాస్‌పాశ్వాన్ పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు గ్రామాలకు చేరాలంటూ, 80 శాతం వికలాంగులు అక్కడే ఉన్నారని ఆయన చెప్పారు.

## తికాయత్‌తో దేవీ మంతనాలు

న్యూఢిల్లీ, జూలై 29:

ఉపప్రధాని దేవీలాల్ ఆదివారం నాడు బి.కె.యు వాయకుడు మహేంద్రసింగ్ తికాయత్‌తో అంతరంగిక సమావేశం జరిపారు.

# కిడ్నాప్‌కనివచ్చి ఇల్లుపేల్చారు

నిజామాబాద్, జూలై 29:

నిజామాబాద్‌జిల్లా వర్నిమండలాధ్యక్షుని ఇంటిని పీపుల్స్‌వార్ తీవ్రవాదులు పేల్చివేశారు.

జలాల్‌పూర్‌లోగల ఆయన ఇల్లును ఆదివారం ఉదయం 6-30 గంటలకు బాంబులుపెట్టి పేల్చివేశారు.

మండలాధ్యక్షుడు, ఆయన కుటుంబ సభ్యులు క్షేమంగా తప్పించుకున్నారు. ఇంకా వివరాలు అందవలసి వుందని జిల్లా పోలీసు అధికారులు చెప్పారు.

మండలాధ్యక్షుడు శ్రీ మధుసూదన్ రెడ్డిని కిడ్నాప్ చేయడానికి వచ్చిన తీవ్రవాదులు ఆయన తప్పించుకొని పారిపోయాడనే కోపంతో డైనమైట్లు పెట్టి పేల్చివేశారు.

ఆయన తండ్రిని, భార్య, పిల్లలను బయటకు నెట్టి వేసి, సామాన్లన్నీ వాటిలో పారవేసి ఆ తర్వాత ఇంటిని పేల్చివేసినట్టు పోలీసు అధికారులు చెప్పారు. శ్రీ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. ఇల్లు పేల్చి వేసిన సంఘటనలో పదకొండు మంది పాయుధ తీవ్రవాదులు పాల్గొన్నారు.

## గ్రామీణబ్యాంకుదగ్ధం

ఆదిలాబాద్ జిల్లా ఆవదం గ్రామంలో గల సరస్వతి గ్రామీణ బ్యాంకు బ్రాంచిని ఈ రోజు ఉదయం పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన నక్సలైట్లు నిప్పు అంటించి దగ్ధం చేశారు.

నిజామాబాద్ జిల్లాలో ఇటీవల పోలీసు ఎస్‌కౌంటర్లలో పల్లురు నక్సలైట్లను కాల్చి చంపినందుకు ప్రతీకారచర్యగా నక్సలైట్లు ఈ బ్యాంకుకు నిప్పు అంటించారు.

# రామజన్మభూమి బౌద్ధులదే

లక్నో, జూలై 29:

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదస్థలం బౌద్ధులకు చెందినదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భార్య శ్రీమతి సవితాంబేద్కర్ ఆదివారం ప్రకటించారు. అందువల్ల దానిని భారత బౌద్ధ సంఘానికి అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు.

ఆమె ఈ సందర్భంగా పురావిద్యాన, చారిత్రాత్మక ఆధారాలను ఉటంకించారు. అయోధ్య పురాతన నామం సాకేతమంటూ ఈ విషయం దానిని కోర్టులో నిరూపించగలవని ఆమె పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

## స్వార్థపరుల కుట్ర

వారణాసి, జూలై 29:

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని అక్టోబర్ 30వ కుప్పకూల్చడానికి కొందరు స్వార్థపరులు కుట్రపన్నుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ ఆదివారం ఆరోపించారు. వారణాసి-భటాని రైల్‌లైన్‌ను ప్రారంభిస్తూ అటువంటి కుట్ర జరుగుతున్నట్లు తన దగ్గర ఖచ్చితమైన సమాచారం ఉందని ఆయన చెప్పారు. కొన్నిశక్తులు రాష్ట్రంలో మత సామరస్యం ధ్వంసం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే కుట్రలో భాగస్వాములు ఎవరు, ఏపక్షాలు అన్నది శ్రీ ములాయం వివరించలేదు.

## బందీలకు 'ఉల్ఫా' విముక్తి

గౌహతి, జూలై 29:

యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా) జూలై 16వ కిడ్నాప్ చేసిన ముగ్గురినీ విడుదలచేసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ హెచ్.కె.ఎల్.దాస్ ఆయన కుమారుడు, డ్రైవర్ ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు బందీలను విడుదలయ్యారు.

ఉల్ఫా ఉగ్రవాదులు వారిని శ్రీదాస్ నివాసం వద్ద వదిలిపెట్టారు. ఉల్ఫా నాయకులు హీరాన్ జ్యోతి మహంతా, ఆనందర్ తకూరియా, చిపూల్ రావాలను కోర్టుఉత్తర్వులమేరకు బెయిల్‌పై శనివారం రాత్రి విడుదలచేశారు. అందువల్ల బంధితులను ఉల్ఫా వదిలివేసింది.

## గడ్డికరవడానికి గడ్డ ఏదైతేనేం!

న్యూఢిల్లీ, జూలై 29:

'డబ్బుకోసం గడ్డి కరవడం....'అనే మాట మనం తరచు వింటుంటాం. అయితే దానికి సమయం సందర్భం ఉంటాయి. స్థాయి, హోదా గమనించి కాస్త గొప్పగా ఇటువంటి పనులు చేస్తూ ఉంటారు. అయితే దూరదర్శన్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది మాకు ఇవేవీ లేవని చెప్పి గడ్డి కరవడానికి సిద్ధపడి పోలీసులకు దొరికిపోయారు.

ఈ సంఘటన ఇటీవల మాస్కోలో జరిగింది. ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రష్యా పర్యటన సందర్భంగా కొందరు దూరదర్శన్ సిబ్బంది రష్యా వెళ్లారు. అయితే తాము వచ్చిన సందర్భం మరిచి డబ్బు చేసుకోవడానికి సిద్ధపడ్డారు. వీరిలో ఇద్దరు తమ వద్ద ఉన్న డాలర్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మడానికి ప్రయత్నించి పోలీసులకు పట్టుబడ్డారు.

వారిని పట్టుకున్న రోజునే రెండు గంటల నిర్బంధం తరువాత వదిలిపెట్టారు. భారత దౌత్యకార్యాలయ జోక్యం వల్ల వీరు నిర్బంధం నుండి విడుదలయ్యారు. మాస్కో పోలీసులు టాప్ చేసి వీరిని పట్టుకొన్నారు. ఆ రోజు వార్తల సమయానికి ప్రధాని పర్యటన వివరాలు సంపాదనికి రష్యాలో ఒలివి జన్ నిపుణులను దూరదర్శన్ వినియోగించుకోవలసి వచ్చింది.

విదేశాంగమంత్రిత్వశాఖ వీరు నిర్బంధితులైన విషయాన్ని ధృవపరించింది. వీరు శుక్రవారం రాత్రి ఢిల్లీ చేరుకొన్నారు. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ప్రస్తుతం విదేశాలలో ఉన్నందున వారిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. అయితే ఇంత గందరగోళం జరిగిన విషయం ప్రధానికి తెలియదుట!.

# న్యాయంలో జాప్యంప్రమాదకరం

న్యూఢిల్లీ, జూలై 29:

సకాలంలో న్యాయాన్ని అందించకపోతే మొత్తం న్యాయవ్యవస్థ కుప్పకూలిపోగలదని న్యాయశాఖమంత్రి దినేష్ గోస్వామి హెచ్చరించారు. ఇది మాఫియా, ఇతర అక్రమ ముఠాలు పెచ్చుపెరిగిపోవడానికి దారితీస్తుందన్నారు. రాష్ట్రాల న్యాయమంత్రుల సమావేశాన్ని గోస్వామి ఆదివారం ఇక్కడ ప్రారంభించారు. జాప్యం లేకుండా ప్రజలకు న్యాయాన్ని అందించాల్సిన అవసరం వుందని ఆయన నొక్కి చెప్పారు. సకాలంలో న్యాయం అందితే ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం చెదరదని, తమ సమస్యల పరిష్కారానికి ఇతరత్రా మార్గాలను అన్వేషించబోరని అన్నారు. ఈ న్యాయమంత్రుల సమావేశానికి పుదుచ్చేరి, నాగాలాండ్ ముఖ్యమంత్రులు ఇతర రాష్ట్రాల న్యాయమంత్రులు ప్రముఖ న్యాయశాస్త్రనిపుణులు హాజరయ్యారు.

వివిధకోర్టులలో పెద్దసంఖ్యలో కేసులు పెండింగ్‌లో వుండటం ఆందోళనకలిగించే విషయమని గోస్వామి అన్నారు. ఈ కేసుల సంఖ్య పెరుగుతూంటే తప్పతగ్గడంలేదన్నారు. వివిధ హైకోర్టులలో సుమారు 18 లక్షల కేసులు పెండింగ్‌లో వున్నాయన్నారు. ఈ సంఖ్యను తగ్గించేందుకు తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా న్యాయాన్ని అందించాలన్న లక్ష్యంతో జాతీయ జుడీషియల్ కమిషన్ బిల్లును ఇప్పటికే పార్లమెంటులో ప్రవేశపెట్టామని చెప్పారు. సుప్రీంకోర్టులోనూ, వివిధ హైకోర్టులలోనూ ఇప్పటికే ప్రభుత్వం ఖాళీలను భర్తీచేసిందని గోస్వామి చెప్పారు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు హైకోర్టులలో 175 ఖాళీలు వున్నాయన్నారు. వీటిలో 97 ఖాళీలను భర్తీ చేశారు. సుప్రీంకోర్టులో 4 ఖాళీలకుగాను మూడింటిని భర్తీ చేశామన్నారు. హైకోర్టులకు న్యాయమూర్తుల పేర్లను సిఫారుచేసేటప్పుడు ముఖ్యమంత్రులు ఆయా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులతో సంప్రతించాలని గోస్వామి సూచించారు.

లిటిగేన్లను తగ్గించటానికి ప్రభుత్వం తీసుకోదగ్గ చర్యలను సిఫార్సుచేయడానికి ఉన్నతాధికార విభాగాన్ని ఏర్పాటుచేయాలని అటార్నిజనరల్ సోలి సొరాబ్జీ సూచించారు. జాప్యంలేకుండా న్యాయాన్ని అందించటానికి ఈ విభాగం ఏర్పాటుచోపాదవడగలదన్నారు. కేసులు దాఖలు చేయటానికిముందే వాటిని పరిశీలించటానికి ఒ కమిటీని ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. వివిధ సర్వీసు విషయాలకు సంబంధించి అప్పీళ్లదాఖలుపై మంత్రిత్వశాఖలకు విధానాలకు ప్రభుత్వం మార్గదర్శకసూత్రాలు జారీచేయాలన్నారు. కొన్ని కోర్టులలో న్యాయమూర్తులు కేవలం అయిదుగంటలపాటే విధులకు హాజరుకావడంవల్ల సొలిసొరాబ్జీ ఆందోళన వ్యక్తం చేశారు.

తగినంత కారణంలేకుండానే కేసులు వాయిదావేస్తుండటంతో అది చేరుకుపోతున్నాయన్నారు. చాలా పరిమితంగా మాత్రమే స్టేలు జారీచేయాలని అటార్నిజనరల్ సిఫార్సు చేశారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి డి. రామచంద్రన్ మాట్లాడుతూ, లోక్‌అదాలత్‌ల ద్వారా వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. న్యాయవిభాగాన్ని కూడా ప్రణాళికారంగం పరిధిలోకి తేవాలన్నారు.

## చెదిరిననుదుట, విరిసిన ఆశారేఖ

న్యూఢిల్లీ, జూలై 29:

శ్రీలంకలో మరణించిన భారతశాంతి పరిరక్షకదళ జవాన్ల భార్యలకు 500 మందికి రక్షణ మంత్రిత్వ శాఖ ఉద్యోగాలు ఇచ్చింది. మరణించిన సైనికుల కుటుంబాలకు ఉపాధికల్పించే పథకంలో భాగంగా రక్షణ మంత్రిత్వశాఖ ఉద్యోగాలనిచ్చింది.

గ్రూప్ సి, డి కేటగిరిలో వారికి ఉద్యోగాలు లభించాయి.

ఇదేపద్ధతిలో మిగిలిన వారికి కూడా ఉపాధి కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరణించిన జవాన్లపై ఆధారపడి ఉన్న కుటుంబాల వారిని స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రోత్సహిస్తోంది. శ్రీలంకలో సుమారు 1400 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.

దీనికితోడు పెట్రోలియం,రసాయన మంత్రిత్వశాఖ పెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాలకు అదనపు కేంద్రాలు ప్రారంభించింది. పునరావాస డైరక్టరేట్ సమాచార కేంద్రంలో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించడానికి ఒక కంప్యూటర్ కూడా నెలకొల్పారు.

# పంజాబ్ ఎన్నికలు తథ్యం

చండీఘర్, జూలై 29:

పంజాబ్ శాసనసభకు ఈసారి నిజంగానే ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. నవంబర్‌లోగా ఎన్నికలు జరుపుతామని విదేశాంగ మంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. గురువారంనాడు చండీఘర్‌ను సందర్శించిన ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. ఇదిలా వుండగా ప్రభుత్వ యంత్రాంగం ఓటర్ల జాబితాల సవరణను ఇంతకుముందే ప్రారంభించింది. ఈ విషయాలన్నిటినీ చూస్తుంటే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని భావించవచ్చు.

ఎన్నికలకు అనువైన వాతావరణాన్ని సృష్టించేందుకు శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచే చర్యలను నిర్దారించేందుకు దేశీయాంగ మంత్రి శ్రీ ముఫ్తీమహమ్మద్‌సయీద్ ఇంతవరకూ రెండుసార్లు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆ తరువాత దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్‌సహాయ్ మూడుసార్లు పంజాబ్‌ను సందర్శించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపారు. ఈ చర్చల ఫలితంగా పెట్రరిస్టులకోసం గాలింపు చర్యలను అధికం చేశారు. సరిహద్దులమీదుగా అక్రమ ప్రవేశాలను అరికట్టటానికి రక్షణరేఖను పటిష్టం చేసి సైనిక దళాలను నియోగించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ దళాలను కూడా కార్యరంగంలో ప్రవేశపెట్టారు.

పంజాబ్‌లో ఎన్నికలు జరుపుతారా జరపరా అన్న అనుమానాలు ఈ చర్యలకారణంగా కొంతవరకూ తొలగిపోయాయని చెప్పవచ్చు. ఈసారి ఎన్నికలు జరుగకపోతే ఎన్నటికీ జరుగనేమో అన్న అనుమానాలు కూడా రాజకీయపార్టీలలో చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికలు జరిగినా జరుగకపోయినా ఎన్నికలకు అయత్తం కావటం మంచిదనే ఉద్దేశంతో అకాలీదళ్‌వర్గాలలో రాజకీయ సంచలనం ఆరంభమైంది. అకాలీదళ్‌మాన్, బాదల్‌వర్గాలు అఖిలభారత సిక్కు విద్యార్థి సమాఖ్య మంచిత్‌సింగ్‌వర్గం అకాలీలు సమైక్యం కావటం (ఎన్నికల దృష్ట్యా) అవసరం అంటూ పిలుపు యిచ్చారు.

అకాలీదళ్‌మాన్ బాదల్‌వర్గాలమధ్య సయోధ్యకు ఇదివరకే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. యోగాలో బుధవారంనాడు జరిగిన అకాలీనాయకుల సమావేశం ముఖ్యంగా ఎన్నికలను గురించే చర్చించింది. బాదల్ తన నాయకత్వాన్ని అంగీకరించే షర్తులో ఆయనతో తనకు ఎలాంటి పేచీలేదని శ్రీ మాన్ ఇదివరకే స్పష్టం చేశారు. శ్రీ మాన్ నాయకత్వాన్ని అంగీకరించటానికి శ్రీ బాదల్‌కూడా సిద్ధంగానే వున్నట్లు కనిపిస్తున్నది. అందువల్ల ఈ రెండు వర్గాలూ ఎన్నికలలో ఏకంకావటం దాదాపుగా ఖాయం అని అనుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తనకు మద్దతు ఇచ్చిన బహుజనసమాజ్ పార్టీతో శ్రీ మాన్ ఇదివరకే సంప్రతింపులు ప్రారంభించారు. శాసనసభ ఎన్నికలలో విజయం సాధించాలనే ఆకాంక్ష శ్రీ మాన్‌లో బలంగా కనిపిస్తున్నది.

ఎన్నికల విషయంలో సిక్కు విద్యార్థి సమాఖ్య మంజిత్‌సింగ్ వర్గం కూడా ఆసక్తితో వుంది. అమాయకుల హత్యలను ఖండిస్తూ ఈ వర్గం గతవారం బహిరంగంగా ఒక ప్రకటన చేసింది. జాతీయ జీవన స్రవంతిలో చేరాలనే ఆకాంక్షకు ఈ ప్రకటన నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు. అభ్యర్థుల విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోయినా తాము మొత్తంమీద మాన్ వర్గాన్ని బలపరచగలమని మంచిత్ వర్గం ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ వర్గం నాయకుడు భాయ్ మంచిత్‌సింగ్ ప్రస్తుతం సంగ్రూర్ జైలులో వున్నారు. ఈ విద్యార్థి నాయకునికి బందిపోటు అనే మకిల అంటుకుంది. ఆ మకిలను తొలగించుకోవటానికి ఈ ఎన్నికలు ఒక అవకాశం ఇవ్వగలవని అతని ఆకాంక్ష.

విద్యార్థి సమాఖ్యకు చెందిన మెహతా, బట్టర్ వర్గాలు రెండూ తమకు రాజకీయాలతో సంబంధాలు లేవని ఇదివరకే ప్రకటించాయి. అయితే మాన్ అధికారంలోకి వస్తే ఈ వర్గాలకు అభ్యంతరం లేదు. సిక్కులకు విధికావాలో దానిని మాన్ సాధించగలరని ఈ వర్గాల అభిప్రాయం.

సిక్కు విద్యార్థి సమాఖ్యకు చెందిన చిట్టా వర్గం తనకు భారత రాజ్యాంగంలో నమ్మకంలేదని ఇదివరకే వెల్లడించింది. తమది ఖిండ్రన్‌వాలే సిద్ధాంతమనీ, సిక్కులకు ప్రత్యేక రాజ్యమన్నదే తమ డిమాండ్ అనీ ఈ వర్గం ప్రకటించింది.

మొత్తంమీద అకాలీలు ఎన్నికలకు అయత్తం అవుతున్నారు. అయితే ఎన్నికలు జరుగుతాయా అన్న అనుమానం శ్రీ మాన్‌కు లేకపోలేదు. "ఎన్నిక మైదానాలు మాపించి ఎన్నికల సమయం వచ్చేసరికి యుద్ధ పరిస్థితులు సృష్టించే శక్తిసామర్థ్యాలు సెంట్రల్ ఫ్రంట్ ప్రభుత్వానికి వున్నాయి" అని శ్రీ మాన్ అన్నారు. అలాంటిది జరుగకుండా వుండాలనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఎన్నికలకు అకాలీలు అయత్తం కావటం గమనించిన కాంగ్రెస్, భారతీయ జనతాపార్టీలు సైతం ఇక గోదావరిలోకి దిగకతప్పదన్న విషయాన్ని గుర్తించాయి. పెట్రరిస్టులు స్వైరవిహారం చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఎన్నికలు జరుపటం అనుచితమని భారతీయ జనతాపార్టీ ఆదినుంచీ అంటున్నది. కాంగ్రెస్‌కూడా దాదాపుగా ఈ అభిప్రాయంతోనే వుంది. ఈ రెండు పార్టీలూ ఇకమీదటకూడా ఇదే వైఖరిని కొనసాగిస్తాయని అనుకోవచ్చు. అయితే ఎన్నికలు ప్రకటిస్తే వెనుకంజ వేయటం ఈ పార్టీలకు ఇష్టంలేదు. అందువల్ల ఈ రెండు పార్టీలూకూడా తమతమ

(మిగతా 7వ పేజీలో)

## సైనికవాహనంపై పెట్రరిస్టులదాడి

చండీఘర్, జూలై 29:

పంజాబ్‌లో శనివారం రాత్రినుంచి జరిగిన వేర్వేరు సంఘటనలో -నలుగురు మరణించారు. వీరిలో ముగ్గురు పెట్రరిస్టులు. శనివారం రాత్రి ఒక సైనిక వాహనంపై పెట్రరిస్టులు మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక సుబేదార్ గాయపడ్డాడు. గురుదాస్‌పూర్ జిల్లా హర్‌చోవల్ గ్రామ సమీపాన ఈ సంఘటన జరిగింది.

పాలేరువంతెనతో పాట్లుతప్పుతాయి (8వ పేజీలో)

## నిన్నటి మధ్యమధ్యం

| | సెం.గ్రే. |
|---|---|
| హైదరాబాదు | 31.4 |

## వారం-వర్జ్యం

సోమవారం

| | | |
|---|---|---|
| ప్రమోదూతనామ

# రైళ్ల రాకపోకలు

## జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

### హైదరాబాద్-(బ్రాడ్ గేజ్)

| నెం. | రైలుపేరు | పోక | రాక |
|---|---|---|---|
| 7054/7053 | హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ | మ. 3.15 | ఉ. 7.30 |
| 325/326 | హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్ | సా. 5.30 | ఉ. 9.50 |
| 7429/7430 | హైదరాబాద్-తిరుపతి కాచిగూడ ఎక్స్‌ప్రెస్ | సా. 5.00 | ఉ. 8.00 |
| 6060/6059 | హైదరాబాద్-మద్రాసు చార్మినార్ ఎక్స్‌ప్రెస్ | సా. 6.30 | ఉ. 8.30 |
| 7008/7007 | హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్ | సా. 5.15 | ఉ. 6.45 |
| 5089/5090 | హైదరాబాద్-గోరఖ్‌పూర్ హైరేడ్కీ ఎక్స్‌ప్రెస్ | ఉ. 7.40 (బుధ, ఆదివారాలు) | సా. 4.10 (మంగళ, శుక్రవారాలు) |
| 7056/7055 | హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ | రా. 9.20 | ఉ. 6.15 |
| 7021/7022 | హైదరాబాద్-హజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ | రా. 8.00 | ఉ. 7.15 |
| 7032/7031 | హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్ | రా. 7.35 | ఉ. 6.30 |
| 349/350 | హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్ | రా. 9.30 | ఉ. 9.00 |
| 332/329 | హైదరాబాద్-పూనే పాసెంజర్ | మ. 2.40 | మ. 12.00 |
| 7085/7086 | హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్ | సా. 5.50 | ఉ. 9.15 |
| 8046/8045 | హైదరాబాద్-హౌరా లక్ష్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ | ఉ. 7.00 | సా. 6.55 |
| 7050/7029 | హైదరాబాద్-కొచ్చిన్ హైరేడ్కీ ఎక్స్‌ప్రెస్ | ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు) | మ. 2.25 (బుధ, ఆదివారాలు) |
| 360/359 | హైదరాబాద్-రాయి పాసెంజర్ | ఉ. 6.00 | రా. 12.00 |

### సికింద్రాబాద్ (బ్రాడ్ గేజ్)

| | | | |
|---|---|---|---|
| 2723/2724 | సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ | ఉ. 6.35 | సా. 4.50 |
| 7406/7405 | సికింద్రాబాద్-తిరుపతి కృష్ణాఎక్స్‌ప్రెస్ | ఉ. 5.45 | రా. 9.05 |
| 2120/2119 | సికింద్రాబాద్-భువనేశ్వర్ కోణార్క్‌ఎక్స్‌ప్రెస్ | మ. 12.40 | మ. 3.10 |
| 7202/7201 | సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్ | మ. 2.15 | మ. 1.35 |
| 7054/7053 | హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్ | మ. 3.45 | ఉ. 6.40 |
| 2102/2101 | సికింద్రాబాద్-బొంబాయి మినార్ ఎక్స్‌ప్రెస్ | మ. 3.35 | మ. 12.15 |
| 325/326 | హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్ | సా. 6.00 | ఉ. 9.05 |
| 6060/6059 | హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్ | రా. 7.00 | ఉ. 7.55 |
| 7008/7007 | హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్ | సా. 5.45 | ఉ. 6.00 |
| 7048/7047 | సికింద్రాబాద్-కాకినాడ గౌతమిఎక్స్‌ప్రెస్ | రా. 8.40 | ఉ. 7.00 |
| 7056/7055 | హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ | రా. 9.20 | ఉ. 6.15 |
| 7021/7022 | హైదరాబాద్-హజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ | రా. 8.00 | ఉ. 7.15 |
| 7032/7031 | హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్ | రా. 7.35 | ఉ. 6.30 |
| 349/350 | హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్ | రా. 9.30 | ఉ. 9.00 |
| 332/329 | హైదరాబాద్-పూనే పాసెంజర్ | మ. 2.40 | మ. 12.00 |
| 7085/7086 | హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్ | సా. 5.50 | ఉ. 9.15 |
| 8046/8045 | హైదరాబాద్-హౌరా లక్ష్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ | ఉ. 7.00 | సా. 6.55 |
| 7050/7029 | హైదరాబాద్-కొచ్చిన్ హైరేడ్కీ ఎక్స్‌ప్రెస్ | ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు) | మ. 2.25 (బుధ, ఆదివారాలు) |
| 360/359 | హైదరాబాద్-రాయి పాసెంజర్ | ఉ. 6.00 | రా. 12.00 |

### సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

| | | | |
|---|---|---|---|
| 7597/7598 | సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | మ. 3.30 | ఉ. 9.25 |
| 7551/7552 | కాచిగూడ-మన్మాడ్ అజంతాఎక్స్‌ప్రెస్ | సా. 6.30 | ఉ. 10.30 |
| 7570/7569 | కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్ | రా. 9.25 | ఉ.6.30 |
| 7507/7508 | సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ | ఉ. 7.35 | రా. 8.20 |
| 561/562 | సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్ | ఉ. 5.50 | రా. 10.15 |
| 7505/7506 | సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్ | రా. 8.05 | ఉ. 6.05 |
| 573/574 | సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్ | మ. 12.20 | ఉ. 9.55 |
| 582/581 | కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్ | సా. 4.35 | మ. 1.15 |
| 563/564 | కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్ | రా. 10.55 | ఉ. 4.00 |
| 7591/7592 | సికింద్రాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్ | ఉ. 9.10 | సా. 5.25 |

### కాచిగూడ (మీటర్ గేజ్)

| | | | |
|---|---|---|---|
| 7597/7598 | సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | మ. 3.55 | ఉ. 9.00 |
| 7551/7552 | కాచిగూడా-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్ | సా. 5.50 | ఉ. 11.10 |
| 7570/7569 | కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్ | రా. 8.45 | ఉ. 7.10 |
| 7507/7508 | సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ | ఉ. 7.52 | రా. 7.55 |
| 7505/7506 | సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్ | రా. 8.30 | ఉ. 5.30 |
| 553/554 | కాచిగూడా-భద్రాచలం పాసెంజర్ | ఉ. 6.10 | రా. 9.40 |
| 571/572 | కాచిగూడా-మహబూబ్ నగర్ పాసెంజర్ | ఉ. 9.25 | సా. 5.30 |
| 555/556 | కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్ | సా. 6.05 | మ. 12.40 |
| 582/581 | కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్ | మ. 3.50 | మ. 2.00 |
| 563/564 | కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్ | రా. 10.15 | ఉ. 4.40 |

సంకరజాతి ఆదోతులలో నాణ్యతను గుర్తించడానికి రాష్ట్రప్రభుత్వ పశుసంవర్ధకశాఖ ప్రవేశపెట్టిన సంతతి పరిశీలనా పథకానికి, చిత్తూరు పశువైద్యశాలలో ప్రారంభోత్సవం చేస్తున్న పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు శ్రీ వై. నారాయణమూర్తి.

# ఆగస్టు15కి కరీంనగర్ జిల్లాలో 17వేల పచ్చకార్డులపంపిణీ

కరీంనగర్, జూలై 29:

రైతులకు విత్తనాలు అమ్మే డీలర్లు వారికి నాసిరకం విత్తనాలు అధికరేట్లకు అమ్ముతున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖవారు రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీ చేయడంలేదని ఇటీవల జరిగిన కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

సమావేశానికి, పరిషత్‌చైర్మన్ శ్రీ సుద్దాల దేవయ్య అధ్యక్షత వహించారు. వాటర్‌షెడ్ పథకం సక్రమంగా అమలు జరగడంలేదని సభ్యులు ఆరోపించారు.

డీలర్ల అక్రమాలపై తగిన నిఘా ఏర్పాటు చేయాలని సిరిసిల్లా మండలాధ్యక్షుడు శ్రీ కొండా శంకరయ్య సూచించారు. పచ్చకార్డుల ఏరివేత గురించి పలువురు విమర్శిస్తూ, నూతన కార్డులు పంపిణీ చేయాలని కోరారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంలో అనేక అవకతవకలకు డీలర్లు పాల్పడుతున్నారని, రాయకల్ మండలాధ్యక్షుడు శ్రీ ఎం.పెరుమాళ్లు ఆరోపించారు.

డీలర్ల దగ్గరున్న బోగస్‌కార్డులను ఏరివేయాలని, బలహీనవర్గాలవారి కార్డులను రద్దు చేశారని, తిరిగి వారందరికీ కార్డులు పంపిణీ చేయాలని, ఆదాయపరిమితిని 12 వేలకు పెంచాలని, చిగురు మామిడి మండలాధ్యక్షుడు శ్రీ చదా వెంకటరెడ్డి, గంగాధర మండలాధ్యక్షుడు శ్రీ సి.జగన్‌రావు, శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు, రామగుండం మండలాధ్యక్షుడు శ్రీ ముంతా మల్లాగౌడ్, పార్లమెంట్ సభ్యుడు శ్రీ జె.చొక్కారావు, చొప్పదండి ఎం.ఎల్.ఎ శ్రీ రామకిషన్‌రావు, శ్రీ ముకుందరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు.

మెట్ట భూముల అభివృద్ధి నిమిత్తం మంజూరు చేయాల్సిన సి.బి.జ వ్యవసాయ బావులను మహామంత్రం మండలంలో ఒక్కటికూడా మంజూరీ చెయ్యలేదని మండలాధ్యక్షుడు శ్రీ కిషన్‌నాయక్ ఆరోపించారు.

ఆయా మండలాలలో బావులు మంజూరు చేయకపోతే ధర్నా కార్యక్రమాలు చేపడతామని కొత్తపెల్లి మండలాధ్యక్షుడు శ్రీ శ్రీహరి హెచ్చరించారు.

ఆగస్టు 15నాటికి జిల్లాలో 17 వేల ఆకుపచ్చ కార్డులు పంపిణీ చేయగలమని జాయింట్ కలెక్టర్ శ్రీ అరవిందరెడ్డి సమావేశంలో తెలియజేశారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి పథకాలలో బ్యాంకులవారు సరిగా సహకరించడంలేదని పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గ్రామీణాభివృద్ధిలో బ్యాంకులవారు చిత్తశుద్ధితో పాల్గొనకపోతే అభివృద్ధి కుంటుపడుతుందని మంథని ఎం.ఎల్.ఎ శ్రీ డి.శ్రీధరరావు అన్నారు. బ్యాంకు అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్‌వారితో చర్చించాలని, జిగురుమామిడి మండలాధ్యక్షుడు శ్రీ చదా వెంకటరెడ్డి కోరారు.

క్లస్టర్ గ్రామాలలో డి.ఆర్.డి.ఎ పథకాలు 91 శాతం ఫలితాలను సాధించాయని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ తుకారామ్ సమావేశంలో తెలిపారు.

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు, కాలువల మరమ్మత్తుపనులు పూర్తి చేసి, ఆయా మండలాలలో చివరిభూములకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని, అనేక మండలాల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

కాలువలనీరు సరిగా అందని భూములకు శిస్తు వసూలు చేయకూడదని కోరారు.

# రైతులకుటోపీ వేసిన ధనియాలవ్యాపారి

ఆదోని, జూలై 29:

ఆదోనిలో గత 2 సంవత్సరాలనుంచి అనామతుగ ధనియాలు, కుసుమలు కొనుగోలు చేసి లక్షలాది రూపాయలు అర్జించి చిన్న వ్యాపారులు రైతుల కొంపలు ముంచిన పెద్ద వ్యాపారుల ఉదంతం తెలియవచ్చింది. కొనుగోలు, అమ్మకం, డబ్బు చెల్లింపు ఇతర లావాదేవీలకు వ్రాతకోతలుండవు. అంతా నంబర్ టూ అకౌంట్--అనగా జీరో వ్యాపారం. ఈ విధంగా వ్యాపారులు రైతులకు, చిన్న వ్యాపారులకు డబ్బు ఇవ్వక ఎగనామం పెట్టడమేగాక లైసెన్సుఫీ, సెస్సు, ఇన్‌కంటాక్స్, కమర్షియల్ టాక్సులు కూడా ఇవ్వక ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం కలిగిస్తూ, అస్తులపై అస్తులు పెంచుకుంటూ, భవనాలపై భవనాలు కట్టించుకొని విలాస జీవితాలు గడుపుతున్నారని, ప్రభుత్వం వెంటనే తోక్కం కలిగించుకొని చిన్న వ్యాపారులను రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఈ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని, వారు అస్తులు ఎలా సంపాదించింది అరా తీయాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, ఇన్‌కంటాక్స్, సేల్స్‌టాక్స్ ఆఫీసర్లు, ఎక్సైజ్ అధికారులు వెంటనే రంగప్రవేశం చేసి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

పరిసర గ్రామాలనుంచి రైతులు పండించిన ధనియాలు కొందరు వ్యక్తులు వ్యాపారివద్ద అనామతుగ ఉంచి ధర హెచ్చుగా ఉంటే అమ్ముటకు, ధర తగ్గిన వ్రుద్దు వ్యాపారివద్దనే నిలువ ఉంచడానికి అలా ఉంచినందుకు గోడౌను బాడుగ, ఇన్సూరెన్స్ వ్యాపారే భరించుటకు అంగీకరిస్తారు. ఇంత ప్రయాసపడితే ధనియాలు సేకరించి తెచ్చినందులకు సంచికి రు.2 కమిషన్ వస్తుంది. నమ్మకంతో లక్షలాది రూపాయల సరుకు ఇచ్చి అమ్మకంపైకం అడుగగోయిన చిన్న వ్యాపారులు, రైతులు దౌర్జన్యం, రౌడీజం చేశారని, రౌడీ మామూళ్ళు వసూలు చేసేదానికి వచ్చారని ఆదోని వ్యాపార సంఘంవారు బంద్‌కు పిలుపు ఇవ్వడానికి, అందుకు ఎం.ఎల్.ఎ మద్దతు ఇవ్వడం విచారకరమని, పెద్దహోతూరుకు చెందిన గోపాలరెడ్డి, కమ్మరచేడుకు చెందిన దేవిరెడ్డి వాపోయారు.

ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఆదోనిలోని సోమిసెట్టి సుబ్బరాయుడు అనే ధనియాల వ్యాపారిని అతని అంగట్లో తను డబ్బును అడగడానికి ఈ ఇరువురు వెళ్ళారు. మాటామాటా పెరిగి ఘర్షణకు దిగడం, గోపాలరెడ్డిని మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేసి ఇరువైపుల వారినుంచి ఫిర్యాదులు తీసుకోవడం జరిగింది.

ఈ నెల 23వ తేదీ పెద్దహోతూరు గోపాలరెడ్డి తరపున నరసింహారెడ్డి, కమ్మరచేడు దేవిరెడ్డి తాము ఆదోని వ్యాపారి సోమిసెట్టి సుబ్బరాయుడువలన లక్షలాది రూపాయల మోసానికి గురి అయినట్లు విలేఖరులకు వివరించారు.

పెద్దలను ఆశ్రయించి పంచాయతీ పెట్టించినా సెట్టి రాకపోవడంతో, ఈ నెల 21వ తేదీ డబ్బు అడగడానికి వచ్చామని దౌర్జన్యం చేయలేదని, ఈ విషయంలో ఎలాంటి జుడీషియల్ ఎంక్వయిరీ, సిబిసిఐడి విచారణకు తాను సిద్ధమని, ప్రభుత్వం విచారించి రైతులు మోసానికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ దేవిరెడ్డి అన్నారు.

గతంలో మార్కెట్ యార్డులో వ్యాపారులు రైతులకు లక్షలాది రూపాయలు మోసం చేసినా బంద్‌కు ఎవరూ పిలుపు ఇవ్వలేదు. ఇప్పుడు సోమిసెట్టి సుబ్బరాయుడు విషయంలో బంద్ పిలుపు ఎంతవరకు సమంజసమో ప్రజలే తీర్పు ఇవ్వాలి. తాము ఎలాంటి విచారణ, పంచాయతీకి సిద్ధంఅని, రైతులను, చిన్న వ్యాపారులను ఆదుకొని న్యాయం కలిగించాలని ఆయన అన్నారు. (కం)

## సమ్మెలోదిగనున్న మున్సిపల్ కార్మికులు

రామగుండం, జూలై 29:

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ (గుంటూరు) పిలుపుమేరకు పెరవధిక సమ్మె చేయనున్నట్లు రామగుండం ఏరియా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.లింగయ్య తెలిపారు.

వది నుండి వదిహేను సంవత్సరాల సర్వీసు వున్న కార్మికులకి సెలక్షన్ గ్రేడు స్కేలు ఇవ్వాలని, ఐదు సంవత్సరాల సర్వీసు వున్న ఎస్.ఎం.ఆర్.కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు ఒకనెల వేతనం బోనస్‌గా ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల పిల్లలకుగాని, భార్యకుగాని ఎంప్లాయిమెంట్‌లో రిజిస్ట్రేషన్ లేకున్నా ఉద్యోగం ఇప్పించాలని, కార్మికుల పిల్లలకు విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని, ఎల్.టి.సి.సౌకర్యం మరియు ఇంటి అద్దె అలవెన్స్ వదిహేను శాతం పెంచాలని తదితర డిమాండ్లను తీర్చాలని యూనియన్ కోరింది.

## ఇండ్లస్థలాల పట్టాల పంపిణీ

నాగర్‌కర్నూల్, జూలై 29: (నవవార్త)

మహబూబ్ నగర్ జిల్లా తెల్కపల్లి మండలంలోని గౌతంపల్లి గ్రామానికి చెందిన 75 మంది బలహీనవర్గాలవారికి నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు శ్రీ పెంగా మోహన్‌గౌడు గత గురువారం నాడు ఇండ్లస్థలాలపట్టాలు పంపిణీ చేశారు.

పట్టాలు పొందిన వారిలో 16 మంది షెడ్యూల్డుకులాలవారు, 50 మంది వెనుకబడిన తరగతులవారు, 9 మంది ఇతరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన ఒక కార్యక్రమంలో శ్రీ మోహన్‌గౌడు ప్రసంగిస్తూ భూమిలేని నిరుపేదలకు వ్యవసాయం చేసుకొని జీవించటానికి ప్రైవేటు వ్యక్తుల నుంచి లోకల్ మార్కెట్ ధరపై భూములు కొనుగోలు చేసి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్కపల్లి మండల రెవెన్యూ అధికారి, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌ను కొనసాగించాలి

మోత్కూరు, జూలై 29:

నల్గొండజిల్లా మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఎఫ్.సి.ఐ. వారు కొనుగోలుచేసిన వరిధాన్యపు బస్తాలు అలాగే షెడ్‌లలో నిలువ ఉండడంతో గత మూడ్లేళ్ళ నుండిరైతులు తమవంటను అమ్మేటందుకు వీలులేక వ్యవసాయ మార్కెట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయి. పర్యవసానంగా రైతులు ఆముదాలు, వరి మొదలగు ధాన్యాలను మార్కెట్‌లో అమ్ముడానికి వీల్లేకపోవడంతో తిరిగి ప్రైవేట్ వ్యాపారుల ఇళ్ళ ముందిళ్ళలో అడ్డికి పావుశేరు చొప్పున (వాళ్ళడిగిన ధరలకు) అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించింది. వేవిలో కొనుగోలు చేసినట్లే తిరిగి ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కొంటే మంచిది. కానీ వాళ్ళు కొనే సమయం అయిపోయిందంటున్నారు. ఐనా కొన్న బస్తాలనే కంట్రాక్టర్ ఎఫ్.సి.ఐ. అధికారి శ్రీ ఆన్‌బలన్ వివరించారు.

గతంలో స్టోరేజ్ సదుపాయంలేక కొన్ని వేల బస్తాల వరిధాన్యం వానకునాని నష్టం కూడా వాటిల్లింది. ఈస్టోర్‌లో ఉన్న ఈ ధాన్యపు సంచులను రవాణా చేయకపోవడం వ్యవసాయ మార్కెట్ స్థంభించిపోవడంతో 150 మంది హామాలీలు, 30 మంది వడ్ల బండ్ల యజమానులు ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నట్లు బండి కార్మికుడు, రైతునాయకుడు శ్రీ దేవినేని శీతయ్యచౌదరి విలేఖరులతో తెలిపారు. ఈమేరకు జిల్లా మార్కెటింగ్ మేనేజర్‌కు, కలెక్టర్ శ్రీ నారాయణరావుకు వినతిపత్రాలు పంపుతూ వెంటనే మార్కెట్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో ప్రైవేట్ వర్తకులు కొనేటట్లు చూడాలని, మార్కెట్ యార్డులో చెట్లను పెంచాలని, మార్కెట్ ఉద్యోగులు వ్యాపారస్తులతో కుమ్మక్కయి చేసే 'జీరో' బిల్స్ వ్యవహారాన్ని (రహస్యంగా తనిఖీచేసి) విలిపివేయాలని శ్రీ శీతయ్యచౌదరి ఉన్నతాధికారులను కోరారు.

## ఎన్టీపిసి కాంట్రాక్టు కార్మికుల సమ్మె

రామగుండం, జూలై 29:

రామగుండం సూపర్ థర్మల్‌పవర్ ప్రాజెక్టు (యన్టీపిసి) లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది కాంట్రాక్టు కార్మికులు 19 నుండి సమ్మెలోకిదిగారు.

శాశ్వత పని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని కాంటీన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు రోజుకు రూ. 50 నుండి 75 రూ.లు చెల్లించాలని, వైద్య సదుపాయాలు కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో మొత్తం 13 డిమాండ్లతో ఎన్టీపిసి లోని పిలు కాంట్రాక్టు కార్మిక సంఘాలు సంయుక్త కార్యాచరణ కమిటీగా ఏర్పడి ఈ నెల రెండో తేదిన యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చారు.

దీనితో గత బుధవారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిగి ఏవిలం కావడంతో మరునాటి నుండి, కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొని తామ విధులను బహిష్కరించారు.

డిప్యూటి లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన ఈ చర్చలలో యన్టీపిసి డిప్యూటి జనరల్ మేనేజరు, పిఓ పర్సనల్ మేనేజరు, అసిస్టెంట్ లేబరు కమిషనరు, పిలు కాంట్రాక్టు కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు 16 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులు ఇలా సమ్మె చేయడం చట్ట వ్యతిరేకమని యన్టీపిసి అధికారులు అంటున్నారు. ఈ సమ్మెవల్ల యన్టీపిసి కోల్ తయారీ పనులకు అంతరాయం కలిగింది. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి దెబ్బతినకుండా వుండడానికి యాజమాన్యం సకల ప్రయత్నాలు చేస్తోంది.

ఈ సమ్మెకు పిలు కాంట్రాక్టు కార్మిక సంఘాలతో బాటు సింగరేణి కార్మిక సమాఖ్య (పిలుస్‌వార్) జనరక్షణ మొదలగు సంస్థలు తమ మద్దతును తెలిపాయి.

## డిస్‌మిస్ ఆర్డర్‌పై "స్టేటస్‌క్యూ" ఆర్డర్

మోత్కూరు, జూలై 29

నల్గొండజిల్లా మోత్కూరు మండలం కోటమర్తి గ్రామ సర్పంచ్‌ను కొన్ని కారణాలవల్ల ఈ నెల 6న రాష్ట్ర ప్రభుత్వం డిస్‌మిస్ చేస్తూ ఆర్డర్‌ను పంపింది. అనవసరపు ఆరోపణలతో కొందరు సర్పంచ్ పదవిని లేకుండా చేయాలనన్నాగాలు పన్నారని, ఇది సహించరాని విషయం అంటూ, ఆగ్రామ సర్పంచ్ శ్రీ బూరెలరాజు డిస్‌మిస్ ఆర్డర్‌కన్నా ముందే "స్టేటస్‌క్యూ" ఆర్డర్ కాపీని హైకోర్టు నుండి తెచ్చుకున్నట్లు విలేఖరులకు తెలిపారు. ఈ కోర్టు ఆర్డర్ ద్వారా తన సర్పంచ్ గిరికి ఎట్టి ఢోకాలేదని స్పష్టమవుతున్నదని ఆయన తెలిపారు.

## యం.ఆర్.ఓ. లేక ప్రజల బాధలు

నల్గొండజిల్లా మోత్కూరు మండలం (తాలూకా సెంటర్‌లో) ఎం.ఆర్.ఓ. లేక ప్రజలు విద్యార్థులు, రైతులు అనేక ఇబ్బందులు పెడుర్కొంటున్నారు. ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికేట్లు, పనాసీ, చౌస్టాంపు కట్టు రావడంలో ఎం. ఆర్.ఓ. లేక హౌస్ సైట్స్ హోమ్‌సైట్ సర్టిఫికెట్లన ఇన్‌చార్జ్ (రామన్నపేట ఎం.ఆర్.ఓ.) ఇవ్వనంటున్నందున ఎన్నో బాధలు పడవలసి వస్తున్నదని శోటమర్తి గ్రామ సర్పంచ్ కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో కోరారు. ఆర్.ఓ.ఆర్. పనుల్లో కూడా వెలకొట్టి జరుగుతున్నట్లు ఆయాగ్రామాలు రైతులు తెలిపారు.

# జంటనగరాలలో సినిమాలు

### తెలుగు

| | |
|---|---|
| అన్నతమ్ముడు | సంధ్య70,అంజలి, మేనక,నవరంగ్,గంగ, రాఘవేంద్ర,సుష్మ,శ్రీరమణ, మీరా,అంబా,సత్యం,శోభన, మరేష్,శ్రీనివాస(ఉప్పల్), జ్యోతి(రామచంద్రాపురం) |
| అంజలి | సంధ్య35,మనోహర్, మీరాడీలక్స్,లక్ష్మీకళ,కోణార్క, శ్రీదేవి,గీత(రామచంద్రాపురం) |
| మహాజనానికిమరదలుపిల్ల | దేవి70,అరాధన |
| అడవిదివిటీలు | వెంకటేశ,రాజేశ్వర్, ద్వారకామాయి |
| జయసింహా | దీపక్ |
| కాలాంతకుడు | సుదర్శన్35, రాజధాని,శీష్‌మహల్ |
| ముద్దులమేనల్లుడు | నవ్వగిరి |
| అత్తాఅల్లుళ్లసవాల్ | సుదర్శన్70, వెంకటాద్రి |
| కర్తవ్యం | శాంతి,యాదగిరి,ప్రతాప్ |
| ప్రజలమనిషి | రామ్ |
| ప్రేమనగర్ | శ్రీనివాస (రామచంద్రాపురం) |
| మనసుమమత | శ్రీనివాస |
| రౌడీయిజంవశించాలి | సంపూర్ణ,నవ్వగిరి |
| 20వ శతాబ్దం | తారకరామ |
| జగదేకవీరుడుఅతిలోకసుందరి | ఓడియన్ |
| శిలాశాసనం | బాలాజి |
| పోలీస్‌అధికారి | షాధిమేటర్ |
| నారీనారీనడుమమురారి | రాధిక |
| మామఅల్లుడు | అప్పర |
| ఇంద్రుడుచంద్రుడు | విజయలక్ష్మి |
| శివ | పల్లవిడీలక్స్ |
| ప్రతిమెలన | కల్పన |
| శ్రావణశుక్రవారం | శ్రీలక్ష్మి |

### హిందీ

| | |
|---|---|
| వీరుదాదా | వెంకటరమణ,ప్రశాంత్, మిలన్,తిరుమల,శ్యామ్, రాజాడీలక్స్,రామా,నిమల్ |
| మేరాపతిసిర్ఫ్‌మేరాహై | జమ్రుద్ |
| దీవానాముజ్‌సాహీ | ఏరమేశ్వరి, సంగీతాపిక్చర్‌ప్యాలెస్ (రామచంద్రాపురం) |
| దోబదన్ | ప్యాలెస్ |
| జుర్మ్ | మహేశ్వరి |
| గంగాజమునవరన్వతి | రామకృష్ణ35 |
| జాన్‌బాజ్ | అమరావతి |
| ఘాయల్ | సంతోష్,అజంతా,గోకుల్ |
| దిల్ | నవ్వ,నటరాజ్,మదాష్ |
| డిస్కోడాన్సర్ | లత |
| ఛాందిసీ | మంజు |
| పోలీస్‌పబ్లిక్ | షమా,రామచంద్ర |
| మైనేప్యార్‌కియా | రామకృష్ణ70 |
| నాగిన్ | సూరజ్ |

### ఇంగ్లీషు

| | |
|---|---|
| పాట్‌లాక్స్ | పాలిమార్,లాంబా, కమల్,రాజ్యలక్ష్మి(ఉప్పల్) |
| జకర్తా | సూర్య70,ఆనంద్ |
| అండ్‌గాడ్ క్రియేటెడ్‌వుమన్ | పద్మావతి |
| కాక్‌టైల్ | స్కైలైన్ |
| ఫౌల్ ఎట్రాక్షన్ | సంగీత70 |
| బ్రూస్‌లీదిలెజెండ్ | కుమార్70 |
| నమ్‌గర్ల్స్‌డు | సూర్య35 |
| దివిస్ట్ | స్కైలైన్ |
| అరైవింగ్‌ట్యూడే | లైట్‌హౌస్ |

### ఉదయంఆటలు

### తెలుగు

| | |
|---|---|
| అంజలి | రామకృష్ణ35,తారకరామ |
| అన్నతమ్ముడు | శాంతి |
| కాలాంతకుడు | అజంతా,అమరావతి |
| అడవిదివిటీలు | ఓడియన్ |
| మహాజనానికిమరదలుపిల్ల | లత,రాజేశ్వర్ |
| జగదేకవీరుడుఅతిలోకసుందరి | నటరాజ్,మహేశ్వరి,మేనక,సుష్మ |
| కర్తవ్యం | సంధ్య35,మంజు, సురేష్,రామచంద్ర,వెంకటాద్రి |
| నాగపొర్లమి | దీపక్,అప్సర |
| ఆగనికామం | సుభాష్,ఆరాధన |
| ఖైదీదాదా | వెంకటేశ |
| కాలిచరణ్ | విజయలక్ష్మి |
| మనసుమమత | మీరా |
| ముద్దులమేనల్లుడు | మనోహర్, కోణార్క,నిమల్ |
| ఆహుతి | వెంకటరమణ |
| ప్రేమలోకం | నవ్వగిరి |
| హోలీపక్కీరామ్ | సుదర్శన్35,ప్రశాంత్ |
| శ్రావణశుక్రవారం | శ్రీదేవి, ద్వారకామాయి |
| ప్రేమపావురాలు | సుదర్శన్70 |
| మౌనహృదయం | పల్లవిడీలక్స్ |

### హిందీ

| | |
|---|---|
| దిల్ | కుమార్70,మిలన్ |
| యాదోంకేమౌసం | నవ్వ,రాజాడీలక్స్ |
| పోలీస్ పబ్లిక్ | సంతోష్ |
| మేరాపతిసిర్ఫ్‌మేరాహై | ఏరమేశ్వరి |
| స్వర్గ్ | రామకృష్ణ70 |
| కాలాబజార్ | ప్యాలెస్ |
| దీవానాముజ్‌సాహీ | షమా |
| మర్‌హోతోఐసా | శోభన |

### ఇంగ్లీషు

| | |
|---|---|
| షావోలిన్ వెర్సస్‌నింజా | సంగీత70 |

# దినఫలం

# వాణిజ్యవీధి

## గ్యాస్ క్రాకర్ ప్రాజెక్టుకు డిబెంచర్లద్వారానిధులు

బొంబాయి, జూలై 29:
గ్యాస్ క్రాకర్ ప్రాజెక్టు స్థాపనకు కొరవడిన నిధుల సేకరణకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిబెంచర్లను జారీ చేయదలచింది.

ఫిక్సెడ్ డిపాజిట్లను సేకరించదలచింది. ఈ ప్రాజెక్టు స్థాపనకు కొరవడిన డబ్బులో ఎక్కువ భాగం మార్కెట్ నుండి సేకరించదలచింది. కంపెనీ రూ. 2100 కోట్లకు పైగా రుణం తీసుకునే అర్హత వుంది. అయితే అంత అవసరంలేదు.

గ్యాస్ క్రాకర్ ప్రాజెక్టుకు సవరించిన అంచనాల వ్యయం రూ.980 కోట్లు అవసరం. లార్సన్ అండ్ ట్యూబ్రో యిస్తానన్న రూ. 500 కోట్ల బుణం రద్దయిపోయింది.

గుజరాత్‌లోని హజీరాలో నెలకొల్పే ఈ ప్రాజెక్టు పని ఈ ఏడాది ఆఖరుకు ప్రారంభమవుతుంది.

## అంతర్జాతీయ కరెన్సీల రేట్లు

బొంబాయి, జూలై 29:
ఈ నెల 27వ తేదీతో ముగిసిన వారంలో ప్రధానమైన అంతర్జాతీయ కరెన్సీల రేట్లు ( రూపాయలలో) యిలా వున్నాయి.

| కరెన్సీ | యూనిట్లు | రూపాయలు |
|---|---|---|
| యుకెపౌండ్ | 1 | 31.59 |
| యుఎస్‌డాలర్ | 1 | 17.46 |
| కెనడియన్‌డాలర్ | 1 | 15.12 |
| జర్మన్‌మార్క్ | 1 | 10.75 |
| డచ్‌గిల్డర్ | 1 | 9.54 |
| ఫ్రెంచ్‌ఫ్రాంక్ | 1 | 3.2 |
| స్విడిష్ క్రోనర్ | 1 | 2.95 |
| ఇటాలియన్ లిరా | 100 | 1.47 |
| జపనీస్ ఎన్ | 100 | 11.60 |
| ఆస్ట్రేలియన్ డాలర్ | 1 | 13.62 |
| హాంగ్‌కాంగ్ డాలర్ | 1 | 2.25 |
| న్యూజిలాండ్ డాలర్ | 1 | 10.30 |
| సింగపూర్ డాలర్ | 1 | 9.69 |
| బహరియన్ దినార్ | 1 | 46.56 |
| ఖతార్ రియల్ | 1 | .254 |
| ఇరాక్ దినార్ | 1 | 56.32 |
| ఇజ్రాలి షేకెల్ | 1 | 9.66 |
| కెన్యాన్ షిల్లింగ్ | 1 | .76 |
| కువాటి దినార్ | 1 | 60.20 |
| లిబియన్ దినార్ | 1 | 61.17 |
| ఒమని రియల్ | 1 | 45.94 |
| కాటరి రియల్ | 1 | 4.81 |
| సౌదిఅరేబియన్ రియల్ | 1 | 4.65 |
| యుఎఇ దిర్హమ్ | 1 | 4.75 |

## దగ్గునివారణమందు 'నివారణ్90' మార్కెట్‌కు విడుదల




(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 29:
పార్మాకేర్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ తయారుచేసిన దగ్గు నివారణ మందు 'నివారణ్ 90'ను రాష్ట్ర ఆర్థిక, విద్యుత్‌శాఖమంత్రి శ్రీ కె.రోశయ్య నిన్న సాయంత్రం మార్కెట్‌కు విడుదల చేశారు.

వనమూలికలతో తమిళనాడులోని కడలూరులో తయారుచేసిన ఈ ఆయుర్వేద దగ్గునివారణ ఔషధాన్ని సాచెట్లలో దేశంలో వివిధప్రాంతాలకు సరఫరా చేస్తున్నారుని రం కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజకుమార్ పత్రికా విలేఖరులకు తెలిపారు.

రం ఔషధాన్ని గోద్రేజ్‌సోప్స్ లిమిటెడ్ సంస్థ పంపిణీచేస్తుందని గతంలో తాను కంపెనీ తయారుచేసిన వెల్‌వెట్ షాంపూను కూడా రం సంస్థ పంపిణీ చేసిందని ఆయన చెప్పారు.

సామాన్య, మధ్య వేదనరగతివర్గాలకు ఈ దగ్గు నివారణమందు అందుబాటులో ఉండేవిధంగా 'నివారణ్ 90' ధర సాచెట్ ఒకటికి 50పైసలు నిర్ణయించామని ఆయన తెలిపారు.

ఈ ఔషధంలో మత్తు ఇచ్చే పదార్థాలు ఏవీ లేవని ప్రయాణాలు చేసేటప్పుడు, కార్యాలయాలకు సులభంగా తీసుకువెళ్లడానికి ఈ సాచెట్‌లు అనువుగా ఉంటాయని ఆయన అన్నారు.

నాలుగు సంవత్సరాలపాటు నిరంతరం పరిశోధన చేసిన తరువాత ఈ దగ్గు నివారణ ఔషధాన్ని తయారు చేశామని, గ్రామీణప్రాంత ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా ఈ ఔషధాన్ని మందుల దుకాణాలకు సరఫరా చేస్తామని ఆయన తెలిపారు.

దగ్గును శీఘ్రంగా నివారించే ఈ మందు రుచికరంగా ఉండేవిధంగా తయారు చేశామని ఆయన తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్‌పరికరాల ప్రదర్శనకు పెక్కుమందిభారతీయులు

న్యూఢిల్లీ, జూలై 29:
పారిస్‌లో నవంబర్ 12 నుండి 16 తేదీల మధ్య జరిగే నాలుగవ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఉత్పత్తుల

## రు.6 కోట్ల వెండి దిమ్మలుస్వాధీనం

బొంబాయి, జూలై 29:
కస్టమ్స్,ఇంటలిజెన్స్ అధికారులు గత రాత్రి బొంబాయికి చెందిన ఒక బోటు నుంచి రు. 6కోట్ల విలువ గల 250 వెండిదిమ్మలను స్వాధీన పరుచుకున్నారు.

ఇంత పెద్ద ఎత్తున వెండి స్వాధీనం జరుపుకోవడం ఇది రెండవసారి.

"ప్రోనిక్-90"3 ఈసారి అనేకమంది భారతీయ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీదారులు పాల్గొనమన్నారు.

88లో జరిగిన 'పోనిక్' ప్రదర్శనలో 27 మంది భారతీయులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 770 మంది ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

ఈసారి ప్రదర్శనలో ఎలక్ట్రానికి వస్తువులయిన సెమి కండక్టర్స్, సర్క్యూట్స్ అనేక రకాల కాంపోనెంట్స్ ప్రదర్శనలో

వుంటాయని ప్రోనిక్90 ఉపాధ్యక్షుడు, ప్రదర్శన మేనేజర్, రాబర్ట్ కెరీర్ తెలిపారు.

## దిగుమతులపై ప్రాతిపదిక సుంకం30% తగ్గింపు?

న్యూఢిల్లీ, జూలై 29:
ప్రస్తుతం దుబాయ్‌లో జరుగుతున్న 'గాట్' సమావేశంలో భారత్ 6 సంవత్సరాల 30 శాతం ప్రాతిపదిక దిగుమతి సుంకాన్ని తగ్గించుకోవాలని ప్రతిపాదించింది. అయితే ఇందులోపల్పి రాయితీపిస్తామని పూర్వపరిస్థితులు దిగుమతులపై ఆంక్షలనుంచి సుంకాలను పెంచవచ్చు, అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాల కళ్ళలో మట్టికొట్టేందుకు భారత్ ప్రయత్నిస్తోంది.

దిగుమతి సుంకం 30శాతం కోత వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రు. 2000 కోట్లు రాబడి నష్టమవుతుందని అంచనా. 1991ఆగస్టునుండి అనేక దశల్లో ఈ నష్టంమొత్తం రు. 12 వేల కోట్లు వరకు వుంటుంది. అయినప్పటికీ పన్నుల అడ్డంకిని తగ్గించాలన్న అభివృద్ధి చెందిన దేశాలపట్టికి భారతదేశం వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతం 137శాతం కస్టమ్స్ సుంకంవుంది. ఇది చాలా ఎక్కువని భావించబడుతోంది. అయితే సగటున ఈ సుంకం 61 శాతం మాత్రమేనని భారత అధికారుల వాదిస్తున్నారు.

దిగుమతి సుంకం తగ్గిస్తామని భారత్ చెప్పడంవల్ల ఇ.ఇ.సి. తదితర అభివృద్ధి చెందిన దేశాలకు జవుళిదిగుమతులపై యిలాంటి సుంకాలతగ్గింపు రాయతీలను భారత్‌కోరవచ్చు.

2వేల సరుకులపై భారత్ దిగుమతిసుంకాన్ని 30 శాతం తగ్గించవలసి వుంటుంది. ఈ సుంకం తగ్గేసరుకులలో ముడిపదార్థాలు,యంత్రాలు, మొదలైనవి వున్నాయి.

ఈ సుంకం కోత నుండి పెట్రోలు, వ్యవసాయసరుకులు, ఎరువులు, రాగి, అల్యూమినియం, జింకు మొదలైనవి పోలు వినిమయసరుకులు మినహాయింపబడినవి.

## ఆసియాబ్యాంకు వడ్డీరేటుపెరుగుదల

బొంబాయి, జూలై 29:
ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎ.డి.బి.) అందించే సాధారణ అప్పులపై వడ్డీ రేటు 6.33 శాతం నుండి 6.36 శాతానికి పెంచారు.

వడ్డీ రేటు నూతన పెరుగుదల జూలై 1 నుండి డిసెంబర్ 31 వరకు అమలులో వుంటుందని ఆసియా అభివృద్ధి బ్యాంకు వర్గాలు తెలియచేశాయి.

## పోలండ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పోరాటం

వార్సా, జూలై 29:
పాశ్చాత్యతరహా పార్లమెంట్, పత్రికా స్వేచ్ఛను అధికారంలోవున్న కమ్యూనిస్టు పార్టీ చెప్పడంతో ఆ విధానాలను ఎలా కొనసాగించడమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పాతపద్ధతి పునరుద్ధరణ కూడా ప్రస్తావనకు వస్తోంది. ప్రజాస్వామ్యం నెలకొల్పుటకు, ఓటింగ్ మార్గాలను కొంత చూపాలి.

ప్రతిపక్ష సమ్మేళనాలు నెట్టుతగడానికి కారకులుగా ప్రభుత్వం ప్రత్యర్థివర్గం ఒకరిపైనొకరు విరుచుకుపడుతున్నారు. ప్రత్యర్థివర్గ నాయకుడు అహమద్ ఎల్-సాదాత్ "ఉమిక్ మనవాయకుడు. ఆయన పట్ల మన విశ్వాసం సడలలేదు.

అయినా ప్రజాస్వామ్యం కోసం పోరాటం ఆగదు" అన్నారు. ఆయన రద్దయిన పార్లమెంట్ సభాపతి. ఒక గోష్ఠిలో మాట్లాడుతూ తమ ఉద్యమాన్ని తిరుగుబాటుగా భ్రష్టతాశాఖ అధికారులు వర్ణించినట్లు తెలిపారు. శాంతియుత. ప్రదర్శనలు పోలీసులు నిర్దాక్షిణ్యంగా చెదరగొట్టారని, సభలు నిషేధించి ఎం.పి.లను అరెస్టుచేశారని ఆరోపించారు.

## హాంగ్‌కాంగ్‌లో ప్రజాస్వామ్య అనుకూల ప్రదర్శకుల విచారణ

హాంగ్‌కాంగ్, జూలై 29:
ప్రజాస్వామ్య అనుకూల కార్యకర్తలు ఐదుగురిని రాజ్యాంగ వ్యతిరేక ప్రదర్శన జరిపినందుకు నేరస్తులుగా భావించబడుతున్నట్లు మేజిస్ట్రేట్ బెట్టిస్వాన్ తీర్పునిచ్చింది. ఆ రాజ్యాంగం కేవలం మూల శాసనం చైనా 1997లో హాంగ్‌కాంగ్‌పై పెత్తనం చేపట్టాక అమలులోకి వస్తుంది.

ఈ ఐదుగురు దూరశ్రవణసాధనాలు అక్రమంగా ఉపయోగించారని, నమూళ్లు సాగించారని ఆరోపించబడింది. అరుదుగా అమలుచేసే శాసనం ప్రకారం వారిపై అభియోగం మోపారు. వారిపై నేరారోపణ, విచారణ అంతర్జాతీయ విమర్శలకు గురయింది. ఈ విచారణ

చేపట్టనున్న రాజకీయమైన వివాదాన్ని మేజిస్ట్రేట్ ప్రస్తావించలేదు. అయితే నిందితుల ఉద్దేశాలు మంచివే కావచ్చునని అభిప్రాయపడింది. కాని వారి కార్యకలాపాలు అవసరము, న్యాయబద్ధము అని శోధించలేదని స్పష్టం చేశారు.

# విశ్వదర్శనం

## హంగరీలో సెక్స్‌దాహం!

హంగరీలో ఒకప్పుడు అరుణతారలు మిలమిలలాడే ప్రదేశాలలో యిప్పుడు "ఎర్రదీపాలు" వెలుగుతున్నాయి. దేశం కమ్యూనిజం నుంచి ప్రజాస్వామ్యానికి మారుతున్న సంధికాలంలో "సెక్స్" వ్యాపారం జోరుగా సాగుతోంది.

బుడాపెస్ట్‌లోని లడ్డీలలో సెక్స్ పత్రికలు ధారాళంగా దొరుకుతున్నాయి. కడచిన జూన్‌లో మొదటి సారిగా "టాప్ షో" (అద్దాల కిటికీలలో నుంచి అమ్మాయిలు, అబ్బాయిలు నగ్న కామలీలలను చూపించే కార్యక్రమం) ప్రారంభమయింది. మగవారికి అందుబాటయిన నగ్న యువతులు మసాజుచేసే శాలలు కూడా వచ్చాయి.

హంగరీలో సెన్సార్ షిప్ నిబంధనలను గత ఏడాదే రద్దుచేశారు. దీనితో బూతు పుస్తకాలు, బొమ్మల, ప్రకటనల వ్యాపారం పెద్ద ఎత్తున ప్రారంభమయింది. నగ్నసుందరీమణులను ఫోటో తీసి అమ్ముకునే అన్‌టాల్ లాసిజో వొయిరోస్ అనే జర్నలిస్టు కడచిన వేసవిలో "సెక్స్ లేడీ" అనే బూతు మేగజైన్‌ను ప్రారంభించాడు. దీని ధర 90 సెంట్లు. 60 వేల కాపీలతో ఆరంభమయిన ఈ పత్రిక యిప్పుడు నెలకు పదిలక్షల కాపీలు అమ్ముడుపోతోంది!

"సెక్సీమాన్" అనే పత్రిక వచ్చింది కాని జనాన్ని ఆకర్షించలేకపోయింది. ఆంగ్ల, జర్మనీ భాషలలో మరో రెండు పత్రికలు వస్తున్నాయి. వొయిరోస్ నగ్న సుందరీమణుల బొమ్మల కాలెండర్లు అమ్ముకుని సంపాదించిన సొమ్ముతోను, బ్యాంకుల రుణాలతోను 'ఇంటర్ మొజాయిక్'' అనే ప్రచురణ సంస్థను నెలకొల్పారు. ఈ సంస్థ బూతు పత్రికను ప్రచురించడంతో పాటు బూతు వీడియో ఫిలింలను కూడా తయారుచేసి విక్రయిస్తోంది. ఆస్ట్రియా, హాలెండ్‌లలో కూడా ఈ వీడియో చిత్రాలకు మంచి గిరాకీ వుంది. అంతేకాదు ఇటాలియన్, పశ్చిమ జర్మన్ బూతు చిత్రాల నిర్మాతలకు అందమైన అమ్మాయిలను కూడా ఈ సంస్థ సరఫరాచేస్తోంది.

యిలా మూడు పువ్వులూ, ఆరు కాయలుగా విస్తరిస్తున్న సెక్స్ వ్యాపారంపై ఆధ్యక్షుల విధించాలని రోమన్ కాథలిక్ చర్చి వారు కోరుతున్నారు. పాల్‌బెకర్ వంటి బూతు సాహిత్య వ్యతిరేకి కూడా "పోర్నోగ్రఫీ"ని నిషేధించాలని అనడంలేదు. సెక్స్ వ్యాపారాన్ని కొన్ని ప్రదేశాలకుమాత్రమే పరిమితం చేయాలని ఆయన సూచిస్తున్నాడు.

కాని వొయిరోస్ తన సెక్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని రోజురోజుకు విస్తరించుకుంటూ పోతున్నాడు. హంగరీలో సగటు నెలసరి ఆదాయం 135 డాలర్లు. ఇలాంటిచోట నల్లరు ఖాతాదారులకు మసాజు చేసి 25 డాలర్లు సంపాదించుకోడానికి గుప్తప్రేక్షకుల కోసం (అద్దాల కిటికీల అవల నుంచి చూసేవారు) కామకేళిలో పాల్గొని 50 డాలర్లు సంపాదించడానికి అందమయిన అబ్బాయిలు, అమ్మాయిలు కోకొల్లలుగా దొరుకుతున్నారు. వొయిరోస్ రెండు వేశ్యా గృహాలను ప్రారంభించాలనుకుంటున్నాడు. కాని పార్లమెంటు యింకా వ్యభిచారిత్వాన్ని చట్టబద్ధం చేయకపోవడంతో అతడి ప్రయత్నం ఫలించడంలేదు. అందమయిన అమ్మాయిలు సడిపే 50 కార్లను ప్రవేశపెట్టాలనుకుంటున్నాడు. మగ ప్రయాణీకులకు అయిదుగురు అమ్మాయిలుతోడుగా వుండే విసోదయాత్రా బస్సు సర్వీసులను కూడా ప్రారంభించాలనుకుంటున్నాడు.

45 సంవత్సరాలుగా బూతుబొమ్మనికాని, నగ్నస్త్రీ చిత్రాన్ని కాని చూడని హంగరీ యిప్పుడు బంధాలు తెగిపోవడంతో సెక్స్ కోసం "హంగ్రీ" (అకలి)గా తయారవుతోంది. మధ్య ఐరోపాలో మరో థాయ్‌లాండ్ అవతరించబోతోంది!

## రష్యాలో యూదు వ్యతిరేకత!

సోవియట్ రష్యాలో యూదులపట్ల వ్యతిరేకత ప్రబలమవుతున్న సూచనలు కన్పిస్తున్నాయి. జనవరి 18వ తేదిన మాస్కోలోని కేంద్ర సాహిత్య భవనంలో యూదు రచయితల సమావేశం జరిగినప్పుడు కొందరు రష్యన్లు ప్రదర్శనలు జరిపి ఆ సమావేశాన్ని భగ్నంచేశారు. ప్రదర్శకులకు నాయకత్వం వహించిన 64 సంవత్సరాల కాన్‌స్టాంటిన్ స్కిర్‌నోవ్-ఓస్తాష్ విలీపై అధికారులు కేసు పెట్టారు. ఆ కేసుపై మాస్కో న్యాయస్థానంలో విచారణ జరిగింది.

## నాస్తిక ప్రచారానికి రష్యాలో స్వస్తి

సోవియట్ ప్రభుత్వం గతేడాది ప్రకటించిన 'మతస్వాతంత్ర్యం, మత నిరపేక్ష స్వాతంత్ర్య చట్టం ముసాయిదా' పట్ల సోవియట్‌యూనియన్‌లోని ముస్లింనాయకులు సానుకూల స్పందన వ్యక్తం చేశారు.

'సోవియట్‌యూనియన్ చరిత్రలో ప్రప్రథమంగా మత విశ్వాసాలకు వాస్తవమైన రాజకీయ, ఆర్థిక, సాంఘిక తిక సమానత్వాన్ని ప్రసాదించే చట్టం రూపొందుతోంది. ఈ చట్టం ఆమోదం పొందడంతో మతసంస్థలకు చట్టపరమైన గుర్తింపు లభిస్తోంది' అన్నారు జఖీల్ జాన్ ఖాంజర్. మధ్య ఆసియా ప్రాంతపు ముస్లింబోర్డు ఉపాధ్యక్షుడయిన ఖాదిర్ నదీస్తే ప్రతినిధికి చ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం పేర్కొన్నారు.

'సోవియట్‌యూనియన్‌లో నిరీశ్వర ప్రచారాన్ని మాత్రమే ఇంతవరకూ అనుమతిస్తూ వచ్చారు. ఈ చట్టం ద్వారా మత విశ్వాసాలకు నిర్భయంగా అధికారుల వేధింపులకు గురికాకుండా వస్తుందో మోనన్న బెదురు లేకుండా, తమ తమ విశ్వాసాలను ప్రచారం చేసుకునే అవకాశం లభిస్తోంది. ఈ చట్టం ద్వారా మతసంస్థలకు ధార్మికసాహిత్యాన్ని రచించేందుకు ఎగుమతి చేసుకునేటందుకూ దిగుమతి చేసుకునేటందుకూ హక్కు లభిస్తోంది. విద్యాసంస్థలను స్థాపించేందుకు, మతాధికారులు కాదల్చుకున్నవారిని విదేశాలకు పంపించేందుకూ కూడా మత సంస్థలకు హక్కు లభిస్తోంది. అంటే ముస్లిం మతవిశ్వాసాన్ని ప్రతి ఒక్కడూ సొంతంగా ఖురాన్ పవిత్ర గ్రంథాన్ని కలిగి వుండేందుకూ, ధార్మిక శిక్షణ పొందగలిగేందుకూ వీలవుతుందన్నమాట. మధ్యాసియా ముస్లింబోర్డు ఇంతవరకూ తాష్కెంటు నగరంలోనూ, బుఖారాలోనూ రెండు మద్రాసాలను స్థాపించింది. ముందు ముందు పవిత్రమైన ముస్లిం కుటుంబాలకు చెందిన పిల్లలకు ధార్మికజ్ఞానాన్ని బోధించే నిమిత్తం మక్తాబ్‌లను స్థాపించే అవకాశం అన్ని మసీదులకూ లభిస్తుంది. మాధ్యమిక, ఉన్నతస్థాయి ధార్మిక విద్యాసంస్థ సంఖ్య కూడా ముందు ముందు పెరుగుతుంది' అన్నారు ఖాదిర్.

'మతాధికారుల ఆదాయాలపై పన్నులు విధించే విషయంలో మతాధికారుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ చట్టం ముసాయిదా పేర్కొనడం ముదావహం.

# రామగుండంసూపర్ థర్మల్ వెదజల్లెనువెలుగు రేఖలు

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పన్ను తెచ్చిన ఎన్టీపీసీ, రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం అతిత్వరగా పూర్తయి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. పదిహేడు వందల కోట్ల రూపాయల ఖర్చుతో దేశంలోనే అతిపెద్దదైన సూపర్‌థర్మల్‌విద్యుత్ కేంద్రాన్ని కేవలం పదేళ్ళ కాలంలోనే పూర్తి చేశారు.

పన్నెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాన్ని చూస్తే చెట్లు, చేలు, చిన్న చిన్న కుగ్రామాలు దూరదూరంగా ఉండేవి. ఇంకో వ్రక్క మన్నని కొండలు, రామగుండం రైల్వేస్టేషన్, గోదావరిఖని మధ్య గల దాదాపు పన్నెండు కిలోమీటర్ల మేరకు కనిపించేవి. ఇప్పుడు గుర్తించలేని విధంగా రామగుండం-గోదావరిఖనిల మధ్య దాదాపు 10 వేల ఎకరాల విస్తీర్ణంలో రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్ ఆవిర్భవించి కన్నులపండుగా వుంది.

దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ నిర్మించిన పదమూడు సూపర్ థర్మల్ కేంద్రాలలో రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు మూడవ థర్మల్ కేంద్రంగా గణతికెక్కింది. మూడు 200 మెగావాట్ల సామర్థ్యంగలవి, మూడు 500 మెగావాట్ల సామర్థ్యంగలవి, మొత్తం ఆరు యూనిట్లలో రోజుకు 2100 మె.వా. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగివున్నది. ప్రస్తుతం 0పేరు, షట్‌డౌన్ లవల్ల ఉత్పత్తి 70 శాతం చేయగలుగుతున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో మూడవదిగా యున్నా, దక్షిణ భారత దేశంలో ఇది ప్రప్రథమ ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా-రామగుండం, గోదావరిఖని పట్టణాలమధ్య గోదావరినది దక్షిణ ఒడ్డున ఎన్టీపీసీ ఈ ప్రాజెక్టును నిర్మించాలని 1978 ఫిబ్రవరిలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించగా, 1979 జనవరిలో ప్రపంచ బ్యాంకు ఈ ప్రాజెక్టుకు ఆర్థికసహాయం చేయడానికి అంగీకరించింది. అప్పటి భారత ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ 1978 నవంబర్ 14న రామగుండం విచ్చేసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 1979 జనవరి నుండి సివిల్ పనులు ప్రారంభంకాగా, అదే సంవత్సరం నవంబర్ నుండి వివిధ యూనిట్ల పునాదిపనులు ప్రారంభమైనాయి.

మొదటదశ క్రింద మూడు 200 మెగావాట్ల యూనిట్లను, రెండవదశ క్రింద మూడు 500 మెగావాట్ల యూనిట్లను నిర్మించాలని నిర్ణయించారు. సైయూనిట్ల నిర్మాణానికి ఎన్టీపీసీ అధికారులు, ఉద్యోగులు, వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు, నిర్మాణసంస్థలు నిరంతర కృషి జరిపి అనుకున్నదానికంటే ముందుగా అన్ని యూనిట్లను పూర్తి చేశారు.

1984 ఫిబ్రవరిలో మొదటి 200 మెగావాట్ల యూనిట్‌ను ప్రారంభించాలని నిర్ణయించగా, అంతకన్న నాలుగునెలలు ముందుగా 1983 అక్టోబర్ 26నాడు మొదటి యూనిట్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. రెండవ 200 మె.వా. యూనిట్‌ను 1984 ఆగస్టులో ప్రారంభించాలని నిర్ణయించగా, మూడు నెలలు ముందుగా 1984 మే 29నాడు ప్రారంభోత్సవం జరిగినది. ఇక మూడవ 200 మె.వా. యూనిట్‌ను 1985 మార్చిలో ప్రారంభించాలని నిర్ణయించగా, మూడు నెలలు ముందుగా 1984 డిసెంబర్ 13నాడు ప్రారంభించారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే మూడు 200 మె.వా. యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం దేశవ్యాప్తంగా ఒక రికార్డుగా పేర్కొనవచ్చును.

రెండవదశ క్రింద మూడు 500 మె.వా. యూనిట్లను నిర్మించాలని నిర్ణయించి పనులను మమ్మరంచేసి అనుకున్నదానికంటే ముందుగానే పూర్తి చేశారు. 1988 జూలైకల్లా మొదటి 500 మె.వా. యూనిట్‌ను ప్రారంభించాలని నిర్ణయించగా, ఒక నెల ముందుగా 1988 జూన్ 26నాడు ప్రారంభించారు. తరువాత సరిగ్గా సంవత్సరం తరువాత 1989 జూలైలో రెండవ 500 మెగావాట్ల యూనిట్‌ను ప్రారంభించాలని అనుకోగా, నాలుగు నెలలు ముందుగా 1989 మార్చి 26నాడు ప్రారంభించారు. మళ్ళీ ఏడాదికి 1990 జూలైనాటికి పూర్తి చేయాలనుకున్న మూడవ 500 మె.వా. యూనిట్‌ను తొమ్మిది నెలలు ముందుగా 1989 అక్టోబర్ 16నాడు ప్రారంభించారు. మూడేండ్ల వ్యవధిలో మూడు 500 మె.వా. యూనిట్లను పూర్తి చేయాలనుకోగా, కేవలం 18 నెలల్లోనే పూర్తి చేయగలిగారు. దేశవ్యాప్తంగా ఇంత తక్కువ వ్యవధిలో ఇంత పెద్ద యూనిట్లను నిర్మించిన దాఖలాలులేవు. ఇదొక జాతీయస్థాయి రికార్డుగా పేర్కొనవచ్చు. ఒకవైపు థర్మల్ కేంద్రాలను నిర్మిస్తూనే మరొకవ్రక్క ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయగలిగారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ, గోవా రాష్ట్రాలను కలుపుతూ 2033 సర్క్యూట్ కిలోమీటర్లమేరకు 400 కె.వి.ట్రాన్స్‌మిషన్ లైన్లను నిర్మించారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే 2100 మె.వా. విద్యుత్తును వాగార్జునసాగర్‌మీదుగా మద్రాసుకు, కడపమీదుగా బెంగుళూరుకు, అటునుంచి కేరళ, గోవా, పాండిచ్చేరికు విద్యుత్ సరఫరా చేయడానికి నేరుగా నిర్మాణాలు జరిపారు.

ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తున్న విద్యుత్ వాటాలలో స్వల్పంగా మార్పులు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు మొదట 27 శాతం కోటా ఇవ్వాలని నిర్ణయించి ప్రస్తుతం 28 శాతం ఇస్తున్నారు. తమిళనాడుకు 22 శాతం, కర్నాటకకు 16 శాతం ఇస్తున్నారు. కేరళకు మొదట 11 శాతం ఇవ్వాలని నిర్ణయించి, ఇప్పుడు 12 శాతం, గోవాకు మొదట తొమ్మిది శాతం ఇవ్వాలని నిర్ణయించి ఇప్పుడు 5 శాతం ఇస్తున్నారు. పాండిచ్చేరికి ఇంత కుముందు కోటాలేదు. కాని ఉత్పత్తి ప్రారంభమయ్యాక రెండు శాతం కేటాయించారు. తక్కిన 15 శాతం జాతీయ గ్రిడ్‌కు కేటాయించినప్పటికీ ఈ విద్యుత్తును కూడ విద్యుత్‌బోర్డుల అవసరాలనుబట్టి కేటాయిస్తారు.

రోజుకు 25,000 నుండి 28,000 టన్నుల బొగ్గును ఈ కేంద్రంలో బూడిదగా మార్చడంవల్ల ఏర్పడే కాలుష్యాన్ని 99.95 శాతం వాతావరణంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకున్నారు. కోట్ల రూపాయల వ్యయంతో వాలును 225 మీటర్ల ఎత్తుగల చిమ్నీలు నిర్మించారు. ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్లు నిర్మించి వాయు కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించారు. ఆష్‌పాండ్లు నిర్మించి జలకాలుష్యాన్నికూడ పూర్తిగా నిరోధించడానికి చర్యలు తీసుకున్నారు. భూనిర్వాసితులను క్రమేణా తమ సంస్థలోనే ఉద్యోగులుగా తీసుకొనుటకు చర్యలు తీసుకుంటున్నారు. "జ్యోతినగర్" పేరిట అందమైన టౌన్‌షిప్ నిర్మించి ఉద్యోగులందరికీ సరిపడే అన్ని క్వార్టర్లు, అందమైన అనుపత్రి, పాఠశాలలు, ఆటస్థలాలు, క్లబ్‌లు, షాపింగ్ కాంప్లెక్సులు, పార్కులు, ఓపెన్ ఎయిర్ థియేటర్లు నిర్మించి కార్మికుల మానసికోల్లాసానికి కృషి చేస్తూ అందమైన తోటలు, విశాలమైన రోడ్లతో చూడముచ్చటగా రూపుదిద్దారు.

ఎన్టీపీసీకి అవసరమైన నీరును పొందడానికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలను మళ్ళించి దాదాపు ఐదు వేల ఎకరాల విస్తీర్ణంలో స్వంత రిజర్వాయరును నిర్మించి, శ్రీరాంసాగర్ నుండి వచ్చే నీటిని, వర్షపునీటిని నిలువచేసి వరి శుద్ధపరచి వాడుకుంటున్నారు. తమకు అవసరమైన బొగ్గును ఇక్కడి సింగరేణి గనుల నుండి పొందుతున్నారు. రోజుకు 25 నుండి 28 వేల టన్నుల బొగ్గును అందించవలసి యుండగా, కొన్ని కారణాలవల్ల అంత బొగ్గును అందించలేకపోతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ప్రారంభించిన ఓపెన్ కాస్ట్ గనులు పూర్తయితే 1993-94 కల్లా ఇక బొగ్గు సమస్య ఉండదని భావిస్తున్నారు.

ఎన్టీపీసీ నిర్మాణంలో అత్యంత ప్రముఖ పాత్ర వహించిన వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులను మాత్రం మరిచిపోయారు. వారికి ఎలాంటి రక్షణ సదుపాయాలు లేకుండా పోయాయనివాపోతున్నారు. కాగితాలపై రూపొందించిన ఈ ప్రాజెక్టు భువిపై దిగడానికి ఇరవై వేల మంది కాంట్రాక్టు కార్మికుల శ్రమ పరితమే ఈ "రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు". ఈ ప్రాజెక్టుని నిర్మాణ కాలంలో దాదాపు అరవై మంది కాంట్రాక్టు కార్మికులు తమ ప్రాణాలను వదులుకున్నారు. దేశంలోకల్లా అతి పెద్దదైన చిమ్నీలను నిర్మించామని చెప్పుకుంటున్నా వాటి నిర్మాణపు పనుల్లో నలుగురు కాంట్రాక్టు కార్మికులు, అందులో ఇద్దరు మహిళా కార్మికులు మృతి చెందారు.

గత సంవత్సరం ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్న సమయంలో ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేయిన కాంట్రాక్టు కార్మికుల జ్ఞాపకార్థం ఒక స్మారకస్తూపం నిర్మించాలని ఇక్కడి రెండు కాంట్రాక్టు కార్మిక సంఘాలు ఆందోళనలు కూడా చేశాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి, ఆసేతుహిమాచల నుండి కన్యాకుమారి వరకు గల నిరుద్యోగులు ఈ ప్రాంతానికి తరలివచ్చి కాంట్రాక్టు కార్మికులుగా బ్రతుకుతున్నారు. అన్‌స్కిల్డ్, సెమిస్కిల్డ్, స్కిల్డ్ అనే మూడు వర్గాలతో పాటు అర్టిజన్ లేబర్, క్యాజువల్ లేబర్ అనే ఆధునిక పేర్లతో ఇక్కడి కాంట్రాక్ట




## షుగర్ తియ్యనే ..... వ్యాధే చేదు !

చక్కెర వ్యాధిని మధుమేహం లేదా "డయాబిటస్" అని పిలుస్తారు. రక్తంలో చక్కెర మోతాదు ఎక్కువ కావడాన్ని ఈ వ్యాధి లక్షణంగా పేర్కొనవచ్చును. సాధారణంగా 80 నుంచి 100 మిల్లీ గ్రాముల చక్కెర ప్రతి వంద మిల్లిమీటర్ల రక్తంలో ఉంటుంది. అయితే ఈ మోతాదు తినే ఆహారాన్నిబట్టి, వయస్సునుబట్టి, లింగభేదాన్నిబట్టి, వంశ చరిత్రను బట్టి మారుతూ ఉంటుంది. ఎక్కువపాళ్లల్లో చక్కెర రక్తంలో కనుక చేరుకొంటే రక్తం గాఢతలో మార్పు వస్తుంది. పర్యవసానంగా రక్త ప్రసరణంలో వ్యత్యాసం గోచరిస్తుంది. శక్తిజనకాల నిర్మాణానికి తక్షణం వినియోగపడే యీ చక్కెర విశ్లేషించబడకపోతే జీవక్రియాసరంగా స్థబ్దత అలుముకొంటుంది. ఆకలి వేయకపోవడం, తిన్నా ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం, అలసత్వం, నీరసం - యిత్యాదులు క్రమక్రమంగా ఉద్భవమౌతాయి.

జీవశక్తిని సమకూర్చుకోవడంలో చక్కెర అణువులు ("గ్లూకోజ్" అణువులు) ఎంతగానో సహకరిస్తాయి. ఈ సహకారానికి ఇన్సులిన్ అనబడే ప్రోటీన్ అత్యవసరము. ఈ ప్రోటీన్ మధుర రస గ్రంధి లేదా క్లోమరస గ్రంధిలో (ప్యాంక్రియాస్‌లో) తయారు చేయబడుతుంది. ఈ ఇన్సులిన్ చక్కెర అణువులను శక్తి జనకాల తయారీలో వినియోగించుటట్లు చూస్తుంది. అయితే ఏ విధంగా ఇది తన ప్రభావాన్ని చూపుతుందన్నది ఇంకా ఈనాటికి స్పష్టంగా విశదం కాలేదు. పోనీ ఇన్సులిన్ అయినా ఎంతో క్లిష్టతతో కూడుకొన్న జీవరసాయనిక పదార్థమా అంటే, అదీ కాదు. అది కేవలమొక ప్రోటీన్ అణు మాత్రమే. ఇందులో 51 అమైనో ఆమ్లాలు ఉన్నాయి. అవి రెండు గొలుసులుగా ఉండి, ఆ గొలుసులు రెండూ సల్ఫర్ బంధాల ద్వారా కలుపబడి ఉంటాయి. రెండుచోట్ల ఈ బంధాలు ఉంటాయి. మొదటి గొలుసులో 21 అమైనో ఆమ్లాలు, రెండవ గొలుసులో 30 అమైనో ఆమ్లాలు ఉంటాయని పరిశీలనలద్వారా తెలిసింది. ఈ అమైనో ఆమ్లాల అమరిక నిర్దుష్టంగా ఉండడంవల్లనేమో బహుశా ఆ ప్రోటీన్ అణువు అంతటి విశిష్టమైన కార్యాన్ని నిర్వహిస్తోంది "ఇంటర్ ఫెరాన్" లాగ!

ఇన్సులిన్ తగిన పాళ్లలో లభ్యం కాకపోతే చక్కెర వ్యాధి వస్తుందని తెలిసాయింది. ఇన్సులిన్ క్లోమరస గ్రంధిలోని బీటా కణాల నుంచి తయారౌతుందని వెల్లడైంది. దాని క్రియాశీలత ఆల్బాకణాలవల్ల మరింత వేగవంతం చేయబడుతుంది. ఈ ఆల్బాకణాల నుంచి "ఇన్సులిన్"కు వ్యతిరేకంగా పనిచేసే "గ్లూకోగాన్" విడుదలౌతుంది. వంశ పారంపర్యంగా ఈ చక్కెర వ్యాధి రావచ్చు. "ఇన్సులిన్" జనూరీలో లోపంవల్ల కూడా రావచ్చును. లేదూ అంటే "ఇన్సులిన్" ఏర్పడడం పూర్తిగా స్తంభించిపోవచ్చు. "ఇన్సులిన్"ని బయటనుంచి అందజేసి చక్కెర వ్యాధి నుంచి తాత్కాలికంగా ఉపశమనాన్ని కలుగజేయవచ్చు. మానవుని క్లోమ రసగ్రంధి నుంచి బీటా కణాలను సంగ్రహించి, వాటిని "ఎస్కరిచియా కోలై" అనబడే "బ్యాక్టీరియమ్"లో ప్రవేశపెట్టి, వాటి ఉత్పత్తిని ప్రయోగాత్మకంగా పెంచి, వాటి ద్వారా "ఇన్సులిన్"ను కృత్రిమంగా తయారు చేయవచ్చు. ఈ "ఇన్సులిన్"ను రోగగ్రస్తులకు నిర్విపాయకరంగా నిరభ్యంతరంగా వాడవచ్చు. అయితే ఇందువల్ల చక్కెర వ్యాధి అదుపు చేయబడుతుందే తప్ప పూర్తిగా నయం కావడానికి అవకాశం లేదు. కాని యిప్పుడు "జెనెటిక్ ఇంజినీరింగ్" ప్రక్రియలవల్ల "ఇన్సులిన్" తయారీకి మూలమైన జన్యువులో మార్పులు కలుగజేసి రోగగ్రస్తులలో కూడా చక్కెరికంగా "ఇన్సులిన్" లభ్యమయ్యేటట్లు చూస్తున్నారు. ఇది నిజంగా ఎంతగానో కొనియాడవలసిన అంశం! జన్యువులో మార్పులవల్ల అమైనో ఆమ్లాల క్రమంలో మార్పు వస్తుంది. అంటే జన్యువుదాన్లలోని న్యూక్లియోటైడ్ల పంపిణీలో మార్పు వస్తుందన్నమాట. దీని ఫలితంగా లోపమున్న "ప్రోటీన్" అణువు సరిచేయబడవచ్చు. ఒకవేళ "ఇన్సులిన్"ను నిర్దేశించే జన్యువు లేకపోయినా, ఆ జన్యువును బాహ్య పరిసరాలనుంచి దేహంలోకి ప్రవేశ పెట్టే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి! - డాక్టర్ బాబు

## మహిళా సిగరెట్లపై భేరీ

మహిళల కోసం ముఖ్యంగా పత్రికా, విద్యావంతులైన మహిళల కోసం తయారుచేసిన ఎమ్‌ఎస్ సిగరెట్లపై గోవా మహిళా సంఘం రెయిలాంకో సాడ్ యుద్ధం ప్రకటించింది. గోవాలో హోటాక్ కార్పొరేషన్ (జి.టి.పి.) తరఫున డిప్టీ నానల్ అడ్వకేటుబిజింగ్ సంస్థ ఈ సిగరెట్ల ప్రచారం కోసం చేసిన బోర్డులను సాడ్..వారు రంగులు పులిమి ఆచూకీ లేకుండా చేశారు. సిగరెట్లు ప్రత్యేకంగా ఆడవారికోసం తయారు చేసినందుకు అగ్రహం ప్రకటించడమేకాక 'ఎమ్‌ఎస్' అని పేరు పెట్టినందుకు ఈ మహిళా సంఘం మరీ విరుచుకుపడిపోతోంది. తమ దృక్పథాన్నికి విఘాతంగా ప్రచురించ ప్రయత్నించినట్టుగా తమ పేర్లను ముందు మిస్, మిసెస్ పదాలను బదులుగా, 'ఎమ్‌ఎస్' అని పెట్టుకుంటున్నారు. ఈ మహిళా పదాన్ని సిగరెట్ల పేరుకు వినియోగించడంతో గోవా మహిళా సంఘం మరీ అభ్యంతర పెడుతోంది. పొగతాగడం మహిళల విమోచనమన్నట్లు జి.టి.సి. మహిళలను తప్పు దోవపట్టిస్తోందని రెయిలాంకోసాడ్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. అందుకు తావుంకీకరించమని, గోవాలోని మహిళలు ఈ సిగరెట్లను బాయ్‌కాట్ చేయాలని వారు పిలుపునిచ్చారు.

దేశంలోని మహిళా సంఘాలు కూడా 'ఎమ్‌ఎస్ సిగరెట్ల' ప్రకటనలను రూపుమాపాలని ఈ సంఘం పిలుపునిచ్చింది. ప్రచారం కోసం బోర్డులు పేస్తే వాటికి అదే గతిపడుతుందని కంపెనీకి వార్నింగ్ ఇచ్చింది. మహిళల కోసం తయారుచేసిన ఈ సిగరెట్లు మహిళలు తాగుతున్నారా అంటే గోవాలో మచుకు లేదని డీలర్లు చెపుతున్నారు. కాలేజీకి వెళ్లే కుర్రాళ్ళు కొనితాగుతున్నారని వారు తెలిపారు.

# కాంగ్రెస్ కూటములపై రాజీవ్ మాయాజాలం

ఆదివారంనాడు ఢిల్లీలో సమావేశమైన ఎ.ఐ.సి.సి. మహాసభలు రాజీవ్‌గాంధీ నాయకత్వంపై పార్టీ పెట్టుకున్న ఆశలకు అద్దంపట్టాయి. ఆయన నాయకత్వానికి తీవ్రమైన సవాలు ఎదురౌతుందని ఆశించిన వారికి ఆశాభంగమే మిగిలింది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర భారతంలో ఘోరపరాజయం పొంది అధికారాన్ని కోల్పోయిన తరువాత జరిగిన ఈ మహాసభలలో పార్టీకి ఓటమి పరస్పర దూషణలతో సంక్షోభం చెలరేగుతుందనీ, పార్టీ నాయకత్వంపైన, నాయకత్వం కనితిరుపైన విమర్శల పెల్లుబలు కట్టలు త్రెంచుకొని ప్రవహించగలదనీ అనుకున్నారు. "నీవే కారణమంతకు" అంటూ రాజీవ్‌గాంధీని నిగ్గదీయగలరని ఆశించినవారూ లేకపోలేదు. కాంగ్రెస్ అధికారచ్యుతి పొందిన తరువాత నాయకత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అనేక బృందాలు తలఎత్తడం కూడ ఇందుకు కారణం. కాంగ్రెస్ యూక్లెస్ ఫోరం, హర్యానా వికాస్‌మంచ్, బీహార్ వికాస్‌మంచ్ మున్నగునవి అన్నీ ఈ కోవకు చెందినవే. అంతేకాక ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలలోని కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ముగ్గురూ ఒకటయ్యారనీ, పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ఈ నాయకత్రయానికి పడటంలేదనీ అనేక పుకార్లు వ్యాపించాయి. అధికారం కోల్పయిన పార్టీలో ఆకుకూ పోకకూ అందకుండా పోయే నాయకులు అనేకులు వుండటం సహజం కాబట్టి అందులో కొందరైనా తన పంచకుచేరి బలం చేకూర్చకపోతారా అన్న భావం ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్‌లో కూడా లేకపోలేదు. ఆయన వస్తుతః కాంగ్రెస్‌వాడు. పరిస్థితుల ప్రాబల్యంవల్ల పరస్పర విరుద్ధశక్తులకు నాయకత్వం వహించి ప్రధానమంత్రి అయ్యారు. ఆయనకు తనను బలపరుస్తున్నవారిలో తన వాళ్ళనుకోదగినవారు జనమోర్చాకు చెందిన అతికొద్ది మంది మాత్రమే. అందువల్లనే మూతన పార్టీ వ్యవస్థలో ఆయన ఇమడలేకపోతున్నారు. రాజీవ్‌గాంధీని తప్పిస్తే కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించటానికి ఆయన ఇష్టపడితైనా సిద్ధమే. కాంగ్రెస్ పార్టీలోనే రాజీవ్ నాయకత్వంతో విసిగి వేసారిన పలువురు ఎం.పి.లు తన ప్రక్కన చేరుతారని ఆయన ఆశించారు. కారణాలు ఏవైతేనేం అప్పుడాపని జరగలేదు. ఆ తరువాత ఎన్నికలు జరిగి శ్రీ సింగ్ కాంగ్రెసేతర శక్తులు, వుక్షాల ప్రధాన మంత్రి అయ్యారు. ఆయనకు పదవి అయితే చిక్కింది గాని మనశ్శాంతి చిక్కలేదు. స్వంతపార్టీ నుంచేకాక కుడి ఎడమల నుంచికూడ ఒత్తిడి నానాటికీ అధికమౌతున్నది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ వారి బలం లభిస్తే ప్రధానమంత్రి అతితేలిగ్గా గట్టెక్కగలరు. అందుకు అవరోధం రాజీవ్‌గాంధీ నాయకత్వం.

శ్రీ రాజీవ్‌గాంధీ ఈరోజున ఎదుర్కొంటున్న పరిస్థితినే గతంలో శ్రీమతి గాంధీ ఎదుర్కొన్నారు. ఎమర్జెన్సీ తరువాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయింది. ఆ ఓటమి పార్టీ ఏలికకు దారితీసింది. ఆ తరువాత పలువురు అగ్రస్థాయి నాయకులు మమతాపార్టీతో చేతులు కలిపారు. ఆ తరువాత శ్రీ చరణ్‌సింగ్ ఏర్పాటు చేసిన సంకీర్ణ మంత్రివర్గంలో సైతం చేరారు.

గతం పునరావృతం కావచ్చని జనమోర్చా నాయకులు ఆశించటంలో తప్పు లేదు. అయితే ఢిల్లీలో జరిగిన ఎ.ఐ.సి.సి. మహాసభలు ఈ అంచనాలను తారుమారు చేసింది. రాజీవ్‌గాంధీ నాయకత్వానికి ఎదురౌతుందనుకున్న ప్రతిఘటన ఏదీ ఎదురుకాలేదు. ఇందుకు కారణాలు అనేకం.

ఎ.ఐ.సి.సి. సమావేశాలకు చాలా కాలం ముందుగానే రాజీవ్‌గాంధీ బహిరంగంగానే ఆత్మవిమర్శకు పూనుకున్నారు. 18 సంవత్సరాలుగా పార్టీ ఎన్నికలు జరుపకపోవటంతో ప్రజలతో, సాధారణ కార్యకర్తలతో సంబంధాలు తెగిపోవటమే అందుకు కారణమని గుర్తించారు. పార్టీ ఎన్నికలు జరిపించటానికి కార్యక్రమం రూపొందించారు. ప్రజలమధ్యకు వెళ్ళటానికి రెండవ తరగతి రైలు ప్రయాణాలు ప్రారంభించారు. ఈ యాత్రలు రాజీవ్‌గాంధీ కళ్ళు తెరిపించాయా లేదా అన్న విషయాన్ని అలా వుంచి ఆయనకుగల జనాకర్షణ శక్తి ఎంతమాత్రం తగ్గలేదనీ, అధికారచ్యుతి తరువాత ఈ ఆకర్షణ మరింత పెరిగిందనీ రుజువు చేశాయి. ఈ యాత్రలలో రాజీవ్‌గాంధీ తమ తప్పులను ఒప్పుకున్నారు. తమ ఆవేదనను ప్రజలతో పంచుకున్నారు. తల్లి, తాతలలాగానే ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకున్నారు. మేఘాలయ వెళ్ళినా, బీహార్ వెళ్ళినా ఆంధ్రప్రదేశ్ వెళ్ళినా ఎక్కడికి వెళ్ళినా ప్రజలనుంచి ఒకే విధమైన స్పందన. ఓడిపోయిన నాయకుల పర్యటనలే కాక గెలిచి అధికారం చేపట్టిన నాయకుల పర్యటనలు అనేకం మనం చూస్తూనే వున్నాం. ఆ పర్యటనల్లో జనం ఎంత ఆసక్తి కనపరుస్తున్నారో అందరికీ తెలుసు. అధికారం కోల్పోయిన రాజీవ్‌గాంధీపై ప్రజలు కురిపించిన ఆదరాభిమానాలు గతంలో ఆయన తల్లికి మాత్రమే లభించాయని అంగీకరించక తప్పదు.

రాజకీయ నాయకుడికి కావలసింది జనాకర్షణ. అంటే ఓట్లు సంపాయించే శక్తి. ఆ శక్తి శ్రీ రాజీవ్‌గాంధీకి వుందని రుజువైన తరువాత ఎ.ఐ.సి.సి మహాసభ ప్రతినిధులకు ఆయన నాయకత్వాన్ని కొనసాగించటానికి ఎలాంటి అభ్యంతరమూ కనిపించలేదు.

అధికారంలో వుండగా నాయకత్వం చేసిన తప్పులను మహాసభ ప్రతినిధులు మరచిపోయారనుకుంటే అది పొరపాటే అవుతుంది. అందుకు సంబంధించిన ఆగ్రహాన్ని అంతా శ్రీ జూటా సింగ్ వేదిక ఎక్కగానే వెళ్ళగక్కారు. పాపం జూటాసింగ్ ఇలాంటిదేదో జరుగుతుందని ముందుగా ఊహించటంవల్లనే కాబోలు గతంలో రాజీవ్‌గాంధీకి అంత రంగిక సలహాదారులుగా వున్న వారెవరూ వేదికపై కూర్చోలేదు. ఇందువల్ల నాయకత్వం తన లోపాలను, తప్పులను గుర్తించిందని అనుకోవచ్చు. స్వగతాన్ని ఇదివరకే బహిరంగంగా వ్యక్తం చేసిన రాజీవ్‌గాంధీపై ప్రత్యక్షంగా విమర్శలు చేసి ఆయనను మరింత కృంగదీయవలసిన అవసరం ప్రతినిధులకు కనిపించలేదు.

జూటాసింగ్‌కు లభించిన అక్షింతలలో తన కోటా తనకు వుందని గ్రహించినంత అమాయకుడుకాడు రాజీవ్‌గాంధీ. భారత దర్శన్‌లో ఆయనకు ఇలాంటి అనుభవాలు అనేకం కలిగాయి.

రాజీవ్‌గాంధీని క్షమించిన ప్రతినిధులు ఆయనకు పూర్తి బలం సమకూర్చటంలో ఎంతమాత్రం తటపటాయించలేదు. కాంగ్రెస్ యూక్లెస్ ఫోరం నాయకుడు శ్రీ యూ.పి.సింగ్‌కపూర్, పార్టీ నాయకత్వంపై పరోక్ష విమర్శలకు పూనుకోగానే ప్రతినిధులు కొందరు ఆయనకు అడుగడుగునా అడ్డు తగిలారు. పార్టీలో ఆంతరంగిక ప్రజాస్వామ్యానికి ఇది విరుద్ధమన్న మాట నిజమే. అయితే పోరాలు, మంచ్‌లు పార్టీ సమైక్యతకు భంగం కలిగిస్తాయన్న అభిప్రాయం ప్రతినిధులలో బలంగా వున్నట్లు కనిపిస్తుంది.

అధికారంలో వున్న నేషనల్ ఫ్రంట్‌లోని ప్రధానపక్షం జనతాదల్‌లో ఏర్పడ్డ సంక్షోభం, ఏక్షణాన అయినా మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం ఎ.ఐ.సి.సి మహాసభలు ఏకోన్ముఖంగా వ్యవహరించటానికి జయప్రదం కావటానికి ఎంతగానో దోహదం చేశాయి. కాంగ్రెస్ విధులలోని అసంతృప్తి ఢిల్లీ ఎ.ఐ.సి.సి. మహాసభలలో అంతగా జయటపడకపోవటానికి జనతాదల్‌లో ఏర్పడ్డ సంక్షోభమే కారణం. శ్రీమతి గాంధీ అధికారం కోల్పోయిన తరువాత జరిగిన ఎ.ఐ.సి.సి మహాసభలతో పోలిస్తే ఇటీవలి ఎ.ఐ.సి.సి. సభలలో సభ్యులు ఎంతో క్రమశిక్షణతో, కర్తవ్యనిష్టతో వ్యవహరించారని చెప్పాలి.

చాకిరేవు లేకుండానే ఎ.ఐ.సి.సి. సభలు సమాప్తమైనందుకు అసంతృప్తి చెందినవారు పార్టీలోనూ, వెలువలా కూడ లేకపోలేదు. చాకిరేవు మరికొద్దిరోజులగొట్టటానికి సంబంధించి మంచిదే. కాని జనతాదల్‌తో ఇటీవల చెట్టిన చాకిరేవులో మరికొలవదలలేదుకదా గుడ్డలు చిరిగే స్థితి వచ్చింది. అలాంటి పరిస్థితి రాకుండా కాంగ్రెస్ ప్రతినిధులు జాగ్రత్తపడ్డారు.

# మలుపుతిరిగిన జనతాదళ్ ప్రచ్ఛన్నయుద్ధం

బోఫోర్స్ కుంభకోణాలతో శ్రీ అరుణ్‌నెహ్రూ (ప్రస్తుత వాణిజ్యమంత్రి)కు సంబంధం వుందని ఆనాటి పార్లమెంటు సభ్యుడు శ్రీ విశ్వనాథప్రతాప్ సింగ్ 1987 నవంబర్ 26వ తేదీన వ్రాసిన లేఖ ఆయన వ్రాసినదికాదనీ, అది ఉపప్రధాని శ్రీ దేవీలాల్ సృష్టించిన ఫోర్జరీ అనీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు శ్రీ అరుణ్‌శౌరి ఒక సుదీర్ఘమైన వ్యాసంలో ఆరోపించారు. ఆయన ఈ ఆరోపణ వాస్తవమైనదని సహేతుకమైనదనటానికి అనేక ఆధారాలు చూపించారు. అన్నిటికన్నా ముఖ్యమైన ఆధారం ఈ లేఖ వ్రాసిన ఎం.పి.ల లెటర్‌హెడ్. లెటర్‌హెడ్‌పైన విశ్వనాథప్రతాప్‌సింగ్, పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ) ఫోన్ 694883, 28 లోదీఎస్టేట్, న్యూఢిల్లీ అని వుంది. అయితే శ్రీ సింగ్ ఈ అడ్రస్‌లోకి 1988 మార్చి 23వ తేదీనగానీ మారలేదు. ఆ పరిస్థితిలో ఈ అడ్రస్‌గల లెటర్‌హెడ్‌పై 1987 నవంబర్ 26వ తేదీన ఆయన రాష్ట్రపతికి ఎలా ఉత్తరం వ్రాయగలరన్నది ప్రశ్న.

ఈ ప్రశ్నకు సమాధానం ఈ లెటర్‌హెడ్‌ను తన్నడించినవారు అనుభవరాహిత్యంవల్ల ముందు తేదీవేసి ఫోర్జరీలేఖను సృష్టించి వుంటారు అని.

ఈ లేఖను ఫోర్జరీ చేసినవారు ఎవరైనా కావచ్చు. అయితే లేఖప్రతిని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్‌కు పంపటంవల్ల లేఖను ఫోర్జరీ చేయించింది శ్రీ దేవీలాలేనని శ్రీ అరుణ్‌శౌరి నిర్ధారించారు.

ప్రధాని మాస్కోవెళ్ళబోయేముందు శ్రీ దేవీలాల్ ప్రధానికి పంపిన లేఖ ఇదేనని తెలుస్తున్నది. అసలు లేఖ రాష్ట్రపతివద్ద వుంటుందనుకోవాలి కాబట్టి శ్రీ దేవీలాల్ దాని ప్రతిని మాత్రమే పంపగలిగారనీ, ఆ ప్రతిపై శ్రీమతి శాంత అనే బెంగుళూరు నోటరీ, సరియైన ప్రతి అని ధృవీకరిస్తూ సంతకం చేశారనీ, శ్రీ శౌరి వెల్లడించారు. శ్రీమతి శాంత సంతకం కూడ ఫోర్జరీదేనికే వస్తుందనీ, ఆమె మరేదో పత్రంపై చేసిన సంతకాన్ని శ్రీ వి.పి.సింగ్ పేరిట సృష్టించిన లేఖపై అతికించి పొరపాటుపడ్డారని శ్రీ శౌరి వివరించారు.

నోటరీగా శ్రీమతి శాంత తన వద్దకు వచ్చిన ప్రతి పత్రంమీదా చదివి పెట్టకుండా గుడ్డి ఎద్దు చేలోపడ్డట్టు సంతకాలు చేస్తారని నిరూపించటానికి శ్రీ శౌరి బెంగుళూరు మేయర్ శ్రీ విజయకుమార్‌చేత కార్పొరేషన్ భవనాలను కేంద్రమంత్రి శ్రీ దినేష్‌గోస్వామికి అమ్మించారు. ఉపప్రధాని దేవీలాల్‌కూ కొడుకూ ఓంప్రకాష్ చౌతాలాకూ మధ్య తట్టతగలేయించారు. అపిడివిట్లు సరి చూడకుండానే సంతకాలు చేయటం అలవాటని నోటరీ శాంతచేత ప్రకటింపచేశారు. పాపం ఆ శాంత ఎవరో కాని వివరిస్తూంతోనే అన్ని పత్రాలపై నోటరీ సంతకం చేశారు. 1987లో రాష్ట్రపతికి శ్రీ వి.పి.సింగ్ వ్రాశారంటున్న అసలు లేఖను చూడకుండానే నకలు సరియైనదని శ్రీమతి శాంత ధృవీకరించారని చెప్పటానికి శ్రీ శౌరి, ఆయన మనుషులు ఇంత శ్రమ తీసుకున్నారు.

శౌరి వ్యాసం చదివినవారికి ఆయన శ్రమకు తగిన ఫలితం లభించినట్లే అనిపిస్తుంది. బెంగుళూరులోని జిందాల్ ప్రకృతి చికిత్సా కేంద్రంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శ్రీ దేవీలాల్ ఆ విశ్రాంతిని ఈ విధంగా కూడ వినియోగించుకొని వుంటారని స్ఫురిస్తుంది. ఢిల్లీలో వుంటున్న శ్రీ వి.పి. సింగ్‌కు బెంగుళూరు నోటరీచేత తన లేఖ నకలును ధృవీకరించే చేసుకోవలసిన అవసరం వుంటుందని అనుకునే అస్కారంలేదు కాబట్టి ఆ పని చేసింది ఉపప్రధానేనని అనుకోవచ్చు. రాష్ట్రపతి భవనంలోని రికార్డులలో శ్రీ వి.పి.సింగ్ వ్రాసినట్లు చెబుతున్న లేఖ అందిన దాఖలాలు ఏవీ కనిపించలేదని శ్రీ శౌరి చెప్పిన మాటలనుబట్టికూడా శ్రీ దేవీలాల్ పంపినలేఖ ఫోర్జరీలేఖ అని అనుకోవచ్చు.

అంతవరకూ బాగానే వుంది. సరే ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఫోర్జరీ చేశారే అనుకుందాం. అది ఫోర్జరీ అని ఖచ్చితంగా తెలిసిన శ్రీ దేవీలాల్ ఆ లేఖను ప్రధానికి పంపటం. బ్లాక్‌మెయిలింగ్ తప్ప మరొకటి కావటానికి అస్కారం లేదు. ఇక్కడ బ్లాక్‌మెయిల్ చేసింది ఉపప్రధాని, బ్లాక్‌మెయిల్ చేయబడింది ప్రధానమంత్రి. ఉపప్రధాని తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని అనిపిస్తే ప్రధాని అయన మీద వెంటనే చర్య తీసుకోవచ్చు. మిగిలిన చర్యలు తీసుకోవటానికి సమయం పట్టినా, మంత్రివర్గంనుంచి బర్తరఫు చేయటానికి క్షణం పట్టదు. ఇందుకు ఆయన ఒకరిని సంప్రతించాల్సిన అవసరంకూడాలేదు. తన మంత్రులను ఎంచుకునే హక్కు తీసివేసే హక్కూ ప్రధానమంత్రిది. ఆయన ఆ హక్కును ఎందుకు వినియోగించుకోలేదన్నది ప్రశ్న.

బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఉపప్రధాని తానుగా తొలగించదలుచుకోకపోతే ప్రధాన మంత్రి తన కందిన ఫోర్జరీ లేఖను పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మైకి పంపి తగు చర్య తీసుకోమని కోరవచ్చు. ఇటీవల ఆయన తమ రాజీనామా లేఖను రాష్ట్రపతికాక శ్రీ బొమ్మైకే పంపించి సమస్యను సామూహికంగా పరిష్కరించుకున్నారు. ఈసారి ఆయన ఆ పని ఎందుకు చేయలేదో అర్థంకాదు.

తన పేరిట గల లేఖ నకలుపై నోటరీ సంతకం చేసి ధృవీకరించిన శ్రీమతి శాంత శాంత ఎటువంటిదో తెలుసుకోవాలంటే సమస్తాధికార సమన్వితుడైన భారతప్రధానికి క్షణాలమీద పని. అయితే ఆయన ఆ పని ఎందుకు చేయలేదు.

ఇంతకూ ఉపప్రధాని ప్రధానమంత్రికి పంపిన లేఖ శ్రీ అరుణ్‌శౌరికి ఎలా లభించింది. దేవీలాల్ స్వయంగా అందజేశారా. లేక ప్రధానమంత్రే అందజేశారా. శ్రీ దేవీలాల్‌గానీ, ఆయన మనుషులుగానీ అందజేస్తే, ఒక్క అరుణ్‌శౌరికి మాత్రం అందజేసి మిగిలిన పత్రికలకు అందగజేయకుండా వుంటారా, శ్రీ దేవీలాల్‌కు అరుణ్‌శౌరిపైనగానీ, ఆయన సంపాదకత్వానల ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌పైనగానీ అభిమానంకాదు సరికదా ఉభయులకూ మధ్య పచ్చిగడ్డివేస్తే భగ్గుమంటుందని అందరికీ తెలిసిన విషయమేకదా! అలాంటి పరిస్థితిలో దేవీలాల్ మనుషుల నుంచి ఈ లేఖ శ్రీ అరుణ్‌శౌరికి అందిందనుకోవటం ఊహాకందని విషయమే అవుతుంది.

పరిస్థితులనుబట్టి చూస్తే ఈ లేఖ ప్రధానిద్వారానే శ్రీ అరుణ్‌శౌరికి అందిందనుకోవటంలో తప్పులేదు. ప్రభుత్వ యంత్రాంగ సమస్తాన్నీ, అన్ని అధికారాలను అరచేతుల్లో పెట్టుకున్న ప్రధాని, తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవటానికి ఒక పాత్రికేయుణ్ణి, ఆయన పద్మభూషణుడే కావచ్చు - ఆశ్రయించాలా. పాత్రికేయుడు బెంగుళూరు నోటరీ శ్రీమతి శాంత ఎలాంటిదనే విషయాన్ని ప్రచరించానికి తెలియచెప్పటానికి స్వంతమనుషులకు వేషాలువేసి పంపించాలా. ఇదంతా సినిమాతంతనూ వుందిగాని హుందాగల రాజకీయంగాలేదు. నైతిక రాజకీయాలు అనే ప్రయోగాన్ని అందరూ గుడ్‌బై కొట్టారు కాబట్టి ఆ విషయం ఇప్పుడు ఆలోచించాల్సిన అవసరంలేదు.

పంజాబ్, కాశ్మీర్, అస్సాంలలో వేర్పాటు ఉద్యమాలు అదుపూ ఆపూ లేకుండా పెరిగి పోతున్న తరుణంలో, కదవానికి పాకిస్తాన్‌క కాలుదువ్వుతున్న సమయంలో ధరలు చుక్కలందటంతో సామాన్యుడు తిండికిలేక కటకటలాడుతున్న పరిస్థితిలో శ్రీ వి.పి. సింగ్‌కు తాను ప్రధానమంత్రినన్న విషయంగానీ, శ్రీ దేవీలాల్‌కు తాను ఉపప్రధానినన్న విషయంగానీ జ్ఞాపకం వున్నట్లు లేదు. ప్రధానికి తన సమయమంతా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవటంలోనే సరిపోతే దేశాన్ని గురించి ఆలోచించే తీరిక ఎప్పుడు. ఉపప్రధాని సంగతి సరేసరి. చేతికందిన ప్రధానిపదవిని చేజేతులా 'త్యాగం' చేసి వి.పి.సింగ్‌కు కట్టబెడితే ఆయన తన విషయంలోనే చికుమేకయ్యాడు. ఈ మేకు తిరిగి ఏ కన్నా కావాలి. కాకపోతే మేకునే పీకేసి ఎర్రకోటపై జండా ఎగురవేయాలి.

ప్రధానికీ ఉపప్రధానికీ మధ్య తలఎత్తిన సంఘర్షణను సామరస్యపూర్వకంగా పరిష్కరించామని సంతోషిస్తున్న జనతాదల్ నాయకులకు ఇద్దరి మధ్య తలఎత్తిన ప్రచ్ఛన్న యుద్ధం సరికొత్త సమస్యను తెచ్చిపెట్టింది. దేశాన్ని గురించి ఆలోచించే తీరిక అగ్రనాయకులు ఇద్దరికీ లేదుకాబట్టి సరికొత్త నాయకత్వం సమస్యను పరిష్కరించగలదా అన్న విషయాన్ని పాలకపక్షం సభ్యులు పరిశీలించటం అవసరమనే అభిప్రాయం రాజకీయవర్గాలలో బలపడుతున్నది.

విదురు

## గవర్నరుతో కరుణానిధి భేటి

మద్రాసు, జూలై 29:

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి గవర్నర్ శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలాను బుధవారం కలుసుకొన్నారు. ఆయన గవర్నర్‌తో 30 నిముషాల పాటు చర్చలు జరిపారు. అధికారవర్గాలు మాత్రం ఇది సాధారణ సమావేశమనే చెప్పాయి.

న్యూఢిల్లీలో శుక్రవారం జరుగనున్న గవర్నర్ల సమావేశంలో రాష్ట్ర అభిప్రాయాల వెల్లడి గురించి చర్చించినట్లు తెలుస్తోంది. చర్చల అనంతరం శ్రీ బర్నాలా న్యూఢిల్లీ వదులుతున్యారు.

## అజితాబ్ కేసులో వాదించినందుకు ఉద్వాసన

న్యూఢిల్లీ, జూలై 29:

గత దశాబ్దంగా బ్రిటిష్ కోర్టులలో భారత ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదసంస్థ "జైవాలా అండ్ కో"ను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం "బ్లాక్ లిస్ట్" లో పెట్టింది. ఈ సంవత్సర ప్రారంభం నుండి ఆసంస్థను ప్రభుత్వం తన ప్రాతినిధ్యం నుండి తొలగించింది. ఆసంస్థ స్వీడన్ దినపత్రిక "డేజెన్స్ నెయిటర్" పై శ్రీ అజితాబ్‌బచన్ వేసిన దావాలో ఆయన తరఫున వాదించడమే ఆ సంస్థ నేరం!

బోఫోర్స్ వివాదాన్ని దర్యాప్తు చేస్తున్న భారత ప్రభుత్వసంస్థ తమకు యీ కట్టుకథ అందించిందని, తాము దానిని ప్రచురించడం తమ పొరపాటేనని అవధికి బేషరతుగా క్షమాపణ చెప్పడంతో గత వారం శ్రీ అజితాబ్ ఆ కేసు నెగ్గారు. ఆ కేసులో "జైవాలా అండ్ కో" ఆయనకు ప్రాతినిధ్యం వహించింది.

ఈ సంవత్సరం మొదటి నుండి తమకు కేసులు ఒప్పగించడాన్ని ఎందుకు నిలిపివేశారని ఆసంస్థ ఉన్నతాధికారులు బ్రిటన్‌లోని భారత హై కమిషనర్ శ్రీ కులదీప్‌నయ్యర్‌ను అడిగారు. దానికి సంబంధించిన సైళ్లన్నీ కూలంకషంగా పరిశీలించిన శ్రీ నయ్యర్ ఆ సంస్థపై చర్యకు భారత హైకమిషనర్ కార్యాలయం నుండి ఎలాటి సూచన, సిఫార్సు ఎవరూ చేయలేదని తెలిపారు. వారికి కేసులు ఒప్పగించడాన్ని నిలిపివేయాలనే ఆదేశం ఢిల్లీ నుండి వచ్చిందని ఆయన ఆ

# సాహితి

కవిత్వమొక తీరనిదాహం

## ఆకాశం వెలుగు అందరిదీ!

కన్నీరు
పిరికితనంలా ఇన్నాళ్ళూ భయపెట్టేది
ఇకముందు
గుండెపంజరాల్ని చీల్చుకుని
బిగిసిన పిడికిళ్ళై ప్రవహిస్తుంది.
పట్టుకాన్ని తోకే
సప్తవర్ణాలైన శ్వేత కిరణంలా
నినాదాలై ప్రతిధ్వనిస్తుంది
హృదయంపై వాలిన దుఃఖం-
చెత్తకుండీలయిన జీవితాల్లోంచి
మొలకువ కాగితాలు ఎగురుతాయి.
గాడిపొయ్యిలైన కలత నిద్దుర కనులు
వేకువ తుఫానులను వీస్తాయి.
గాయాలు జనించిన మనసు
ఎర్ర మందారాల తోటవుతుంది.
బతుకులో ప్రశ్న
జవాబుకోసం వేటాడుతుంది.
నాలుగురోడ్ల కూడలిలో తెగివడి ఉన్న చెప్పులు
రాత్రులను ఎర్రెర్రగా విశ్లేషిస్తాయి.
ఆస్పత్రి గోడ పక్కన సీసా వెంకుల కుప్పలు
రహస్య జననాలను నమీక్షిస్తాయి.
రైలు పట్టాల నడుమ పడివున్న శవం పిడికిళ్ళు
బతికుండగా మరణించిన క్షణాల్ని వాంగ్మూలమిస్తాయి.
రేడియో గొంతుకలో సుప్రభాతం
మరు నిమిషంలోనే
వెన్ను విరిగిన వ్యక్తిత్వమవుతుంది.
చిరునవ్వులు కూడ చీచ్చు వెడతాయి.
నీడలు కూడ దగా చేస్తాయి.
కబళించే ప్రకటనల ప్రయాణాల్ని ఆపాల్సిందే!
ఇంటిదొంగ ఈశ్వరుడైనా శిక్ష వేయాల్సిందే!
ఆకాశం వెలుగు అందరిదీ కదా!

-భగ్వాన్

## ఒకనరకుడుచంపబడ్డ వేళ...

ఎంతమందిని పీడించాడో
ఎంత మందిని వుద్యోగాలిప్పిస్తానని ఆడించాడో
ఎంతమందిని బ్రదుకు పరుగులో ఓడించాడో
వెయ్యిగొడ్లని తిన్న రా. బంధు
ఒక్క గాలివానకి కూలినట్టు
ఎట్టకేలకి దిక్కులేని చావు చచ్చాడు
నాలోని స్వచ్ఛమైన జీవుడు మెచ్చాడు
అరె! బ్రతికుండగా ఆడపడుచుల్ని చెరిచాడా
అధికారంపు అండతో న్యాయానికి నిలబడ్డ వుద్యోగుల్ని కరిచాడా
ప్రభుత్వంలో నన్నునించి పలుకుబడిగల వాళ్ళు లేరని జబ్బ చరిచాడా
వంక దణ్ణాలు బెట్టి ఓట్లేయించుకున్న ప్రజల్నే మరిచాడా
ఎన్ని- ఎన్నని- ఘోరాలూ, నేరాలూ చేశాడు
ఆఖరికి దుర్మరణం చవి చూశాడు!

-నర్సాపేట ఒత్సల

# మహిళలకోసం కవి జాషువ వేదన!

మనసులో కష్టం కలిగిన బిడ్డ వెంటనే ఆ కష్టాన్ని తల్లికి చెప్పుకోవడం పరిపాటి. విద్యార్థియైన బాలజాషువా తాను ఒక వైశ్య బాలుణ్ణి తాకినందుకు ప్రతిఫలంగా పొందిన చెంపదెబ్బ వలన కలిగిన అవమానాన్ని తల్లికి చెప్పి ఊరట పొందాలనుకున్నాడు. ఉప్పొంగుతున్న కోపావేశాలతో ఊగిపోతున్న బిడ్డను చూసి ఆ తల్లి - "నాయనా ఇది భయంకర దేశము వర్ణ భేదములో గూడులు కట్టుకొన్న వనగూడదు వంచను జాతి వారికిన్ గూడు పాతళ్ళా, మూన వత గూడ పాతళ్ళా, పాతళ్ళా జన్మము!" అంటూ తన అసహాయతను వ్యక్తంచేసింది.

పూర్వజన్మ కర్మానుసార ఫలితమంటూ నెప్పనట్టి వర్ణ వ్యవస్థ నెదిరించలేని అబలయైన తల్లి మనసును అర్థం చేసుకొని స్త్రీలవట్ల తన కర్తవ్యాన్ని గుర్తించాడు జాషువ. తానింతవాడు కావడానికి తన తల్లి ప్రేమే కారణమని, తనను చూసి మురుసుకొని ఆమె 'చంద్రశేఖరీ' కరగిపోయిందనీ, ఆ తల్లి పాల పుష్టివల్లనే కవన బాలిక తన జిహ్వ నవత రించిందనీ కన్నతల్లి పట్ల ప్రేమను వ్యక్తం చేస్తూ, ఆమె జీవించి ఉన్నప్పుడు తాను తల్లి కోర్కెలు తీర్చలేకపోయినందుకు బాధపడ్డాడు.

అనేక కావ్య ఖండికలలోను, ఖండ కావ్యాలలోను కృతి భర్తలను గూర్చిన పద్యాలలోను గృహస్థు జీవితంలో స్త్రీలు నిర్వహిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. మహిళాభ్యుదయానికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అవరోధంగా వున్న కట్టుబాట్లను, మూఢనమ్మకాలను, అవిద్యను, ద్వంద్వనీతి ప్రమాణాలను తన కవితల్లో గర్హించారు. "యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః" అనే అభిప్రాయంతో పాటు మాతృమూర్తి నుండి తాను పొందిన ఆనందానురాగాలూ, దాంపత్య జీవితంలో చవిచూసిన భార్య ప్రేమ వారికి స్త్రీలమీద గౌరవాన్ని యినుమడింపజేశాయి. అందుకే స్త్రీల దుస్థితికి చింతిస్తూ తన కవిత్వంలో స్త్రీల స్థితిని కళ్లకు కట్టినట్లు చూపారు.

బాల్యంలోనే స్త్రీని అన్ని విధాలా కట్టుబాట్లకూ గురిచేసి ఆమె మనసును ఎదగనివ్వని సంఘంమీద జాషువ విరుచుకుపడ్డారు. అనేక నోములూ, వ్రతాలు, బోధలతో ఆమె మనసును బంధించింది లోకం. ఈ నోములు, వ్రతాల పేరుతో స్త్రీల జీవితాలు భర్త, భక్తి అనే చెరసాలల్లో బంధించబడ్డాయి. 'సతుల నైవర్గిక జ్ఞాన సన్యరమను చిత్ర చిత్రంబుగ పాత్య జేసి వాడు' అన్నాడాయన. భర్త దుర్మార్గుడైనా అతనిని త్యజించరాదనే ఆంక్షలు విధించి స్త్రీలను నూతిలో కప్పలుగా చేసిన సంఘాన్ని విమర్శించారు. ఆనాటి సమాజంలో ప్రబలంగా వున్న అనేక దురాచారాలనూ తీవ్రంగా ఖండించారు.

తన మనస్సును వేధిస్తున్న సమస్యలను సమకూర్చుకొని సంస్కరణాభిలాష, బాల వితంతువుల హృదయ వేదనలూ, తత్ఫలితంగా కలుగుతున్న అనర్థాలను 'తెరచాటు' నాటకంలో వివరించారు. బిడ్డల సుఖ సంతోషాలకన్నా ఆచారాలు, పేడుకలు ముఖ్యంగా భావించే ఆనాటి తల్లులను నిరసిస్తూ 'ఈడు రాకుండానే వేడుక కోసం అర్థంలేని పెండ్లి చేసి భవిష్యత్తులను పాడుచేసే స్త్రీ తల్లిరాదు బంగు పిల్ల' అంటూ విమర్శించారు. హీనాతిహీనమైన బాల వితంతువుల దుస్థితికి చలించిన జాషువ ఆవేదనకు అవధులు లేవు. అందుకే 'హృదయం ఎక్కడేడ్చిందిలే అనో, మరింకొక అభిప్రాయంతోనో చిన్నారియైన నిన్ను, నీ అందాన్ని, నీ బ్రతుకును బండలపాలు చేస్తారు నీ హృదయేశులు. నువ్వు ఎదురైతే నీ తండ్రులు దయాహీనులై నిన్ను తిట్టి పోస్తారు. అలివేణీ యిలాంటి ఘోరాన్ని నీవెలా సహిస్తున్నావో కదా! అంటూ బాధపడ్డారు. పతి మరణించిన వెంటనే ఆతని శవానికి సతి నంటగట్టి కొంచెమైనా కనికరం లేకుండా అగ్నికి ఆహుతిచేసే పురుషుడు ఎప్పటికైనా ప్రసన్నుడై నిన్ను ఉక్కు పట్టల నుండి వదలి పెడతాడా? అంటూ సతీసహగమన దురాచారాన్ని తలచుకొని 'వంచిత' ఖండకావ్యంలో తల్లిడిల్లిపోయాడు.



పురుషులు నిర్మించిన సంఘమనే మహాభూతపు కోరలకు స్త్రీలు చిక్కారనీ, దుష్టులైన భర్తల దయలేని ప్రవృత్తి స్త్రీ హృదయాన్ని అంపపు కోత కోస్తుందనీ, అది భరించలేని స్త్రీలు ఆత్మహత్యకు పాలుపడుతున్నారనీ, పుట్టింట్లోనూ మెట్టినింట్లోనూ స్త్రీ అనాదరణకు గురవుతున్నదని, ఇలాంటి సామాజిక అన్యాయాలకి బలికాకుండా రక్షించమని 'త్రాత్రలోకం'లో వేడుకున్నాడు. స్వార్థపరుల మాటలు నమ్మి అమాయక స్త్రీలు వారిచేత పరదాలో బంధించబడ్డారు.

ఒంటిమీద సొమ్ములూ, పురాణ కాలక్షేపమే వారి లోకంగా సృష్టించిందీ పురుషలోకం - ఆ స్థితిపోతేనే గాని వారిలో చైతన్యంరాదనీ, చైతన్యంవస్తేనే గాని సంసారమనే వాహనానికి రెండు చక్రాలుగా భార్యాభర్తలు అమరి ఒడుదుడుకులు లేకుండా సంసారయాత్ర చేయలేరనేది జాషువ సందేశం. భర్తల పోరు, గయ్యాళులైన అత్తల పోరు భరిస్తున్న దేవతా కాంతల వేదనాగ్నిని పోగొట్టడానికి నీ అవతారాలన్నీ చాలవని భగవంతుడికి విన్నవించారు.

పరదాలో నిన్ను దాచిపెట్టుకుంటూ స్త్రీ స్వాతంత్ర్యం కావాలని వీధులలో ఉపన్యాసాలు సాగించే టక్కరులే 'హైందవకోడు బిల్లులను పక్కా ద్వేషులై' నిలుస్తారు. విద్యావిహీనలైన స్త్రీలు ఈ దుర్మార్గాన్ని తెలుసుకోలేకపోతున్నారు. నిన్ను ఆకాశమంతెత్తున పొగడుతూ నీ అంద చందాలతో కవిత్వమల్లుతూ పై పై పరామర్శలతో నిన్నూ, నీ శరీరాన్ని, హృదయాన్ని భేదించి వేధించి పట్టెడన్నం పెట్టే ఈ సంఘాన్ని నీవెలా హర్షిస్తున్నావో నాకు అర్థం కావడం లేదంటూ ఆవేదన వ్యక్తపరిచారు.

అత్తమామల క్రూరత్వానికి లొంగి ఎదురు పలుకలేని కోడలి తనం, భర్త చనిపోగానే అతని ప్రాణవాయువులతోనే 'ముండ మోయిం'చే యిల్లాలి తనం, పతి భక్తురాలనే గౌరవం తప్ప సుఖంలేని చానతనం, అన్నదమ్ములాగా అస్తి పొక్కులేని ఆడుదనం భారతనారీవైన నీకే తగునని పొగుడుతున్న మోసగాళ్లను నమ్మి పూజించే నిన్ను జూచి శిష్ట జనుల కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. ఉక్కు పాదాలతో కూడిన సాంఘిక పుటుగ్ర పిశాచి చేస్తున్న గర్జనకు కుక్కిన పేనులాగ ప్రతిభ కోల్పోతున్నారు. వేయి రాచ రాజ్యాలు దృఢించినా, పదివేల స్వరాజ్యాలు కలిగినా నీమీద జాలి వహించే మహనీయులు పుట్టరు. స్త్రీ లోకానికి కలిగిన దుఃఖాన్ని పోగొట్టే శాసనాలకు, నాయకులే ప్రబల విరోధులైనారు అని ఆమె అబలత్వాన్ని చూసి బాధపడ్డారు.

అర్థంలేని ఆచారాలతో స్త్రీలను వ్యక్తిత్వంలేకుండా తయారు చేయడమే కాకుండా వంటింటి కుందేలుగా మార్చడానికి శాయశక్తులా కృషి చేసిందీ సమాజం. పురుషాధిపత్యాన్ని స్త్రీల నరనరాల్లోకి ఇంకిపోయేలా చేసాయి మూఢచారాలు. పురుషునికొక నీతి, స్త్రీలకొక నీతిని నిర్దేశిస్తున్న నైతిక సూత్రాలలోని ద్వంద్వప్రమాణాలు ఏ విధంగా స్త్రీని కుక్కిన పేనులాగా చేస్తున్నామో 'అల్లుడు' అనే ఖండకావ్యంలో పేర్కొన్నారు. 'మదన జ్వరావేశదంబులు మదవతులనే మాట మనసులో కదనుత్రొక్కుతుంటే హృదయం లేకుండా అల్లుడు భార్యనేలుతున్నాడు! కొట్టడానికి, తిట్టడానికి ఒక కట్టా పుట్టినట్లు భావించి యిల్లాలిని కష్టాలు పెడుతున్నా, ఇది నా కర్మ అనుకుంటూ సతి కూడా ఆ శ్రమలన్నింటిని ఓర్చుకుంటున్నది. ఎంత గడ్డికరచి ఎన్నిళ్లలో దూరినా సరిమ శక్తి అతనికి (పురుషునికి) సాయంగా ఉంటుంది. 'పడతి గడపదాట పదివేల కనులతో పట్టించుచ్చి' తగ తిట్టిపోస్తారట. పుట్టింట్లో కబళం లేని విషయాన్ని, లేమితనాన్ని ఆ కన్యకు తాళిగొట్టు కట్టిన వెంటనే మరచిపోయి పట్టపగ్రాలు కట్టబెట్టినా అత్తమామల మీదా వెండ్లాము తమ్ముళ్లమీద పెట్టు చేస్తారు గర్వంతో, అంటూ అల్లుడిమీద దీనత వ్యక్త పరిచారు.

మా భారత స్త్రీలకు శీలమే సంపదా యమని విదేశాలలో చాటిచెప్పే పాశ్చాత్యురుషుల మాటలకు వారి శరీరాలు పులకించి స్త్రీని మెచ్చుకుంటారేగాని వీరి కష్టాలు గుర్తించలేకపోతున్నారు. భారతదేశ 'సంస్కృతి'కి భంగం కలుగుతుందేమోనన్న భయంతో స్త్రీని విద్యకు దూరం చేసి ఆమె బ్రతుకు దోపిడీచేసి అజ్ఞానాన్ని చేరనీయకుండా చేశారు. అనివార్యమైన యవ్వనమనే పులికి చిక్కి మధురమైన కోర్కెలు చేదిస్తుంటే తీవ్రమైన వైధవ్యదావాగ్ని లోపలి ఆవేదన పాలౌతూ వ్రతాలు చేస్తూ జీవనం సాగించే వంచితయైన స్త్రీకి శ్రద్ధాంజలులర్పించారు జాషువ.

నెత్తిన కొమ్ములు మొలిచిన మహాత్ము లేమీ కాదు పురుషులు, స్వార్థపూరితమైన సమాజం నిన్ను శాసించి విద్యా సృళ్ళ లేకుండా జన్మాంతం దుస్తరమైన దాస్యానికి కట్టివేసింది పరదా దాటి స్వతంత్ర వీధులలో పాదమూనమని ప్రబోధించారు-

"నీ కడుపున జన్మించుచు
నీ కమ్మని పాలు ద్రావినెగడిన మగవా
డే కారణమున మనుజుని
యూకొట్టితివతని వంచనోత్తి స్తురణల్"

అంటూ వంచితయైన స్త్రీని నిలదీశారు జాషువ. గడ్డాలు, మీసాలున్నవాళ్లమని గర్వించి స్త్రీల నైపుణ్యం గొడ్డుపోయే విధంగా పురుషులు పన్నిన కుయుక్తులు నమ్మి, గుడ్డలు, నగలు ధరించి షోకు జేసుకొని సంతోషిస్తున్నావా? నీవెంత వెఱ్ఱిదానవు? 'అబల విద్యాపూర్ణమై తోడు రాకున్నచో దేశము నిద్రమేలుకొనునే?' అని ప్రశ్నించారు. పూబోండ్లు అబలలు, మనోహరుని పాదపద్మాలకు పూజావిధులు నిర్వహిస్తే పరలోక మబ్బుతుందని చెప్పి సరస్వతి(విద్య)ని దూరం చేసిన పురుషుని మోసాన్ని ఎప్పుడు వారించ గలుగుతావనీ ఆయన ప్రశ్నించారు.

(మిగతా ఆగస్ట్ 6 'సాహితి'లో)

- డా. తేళ్ళ సత్యవతి

దేశదేశాల కవితారహస్యం — సోవియట్ కవిత

## కళాశిల్పం

వేలాది వేల సంవత్సరాలుగా
మా
పవిత్ర కళాశిల్పం జీవిస్తూ ఉంది- ఆ
కళాశిల్పంతో చీకటిలో ప్రకాశవంతమై
ఈ
భూమి గూడా- కానీ
ఏ
కవీ సుఖదుఃఖాల మధ్య
విజ్ఞత- వయసు చావు
లేదని మాత్రం పలకలేదు-

మూలం: అన్నా అక్మతోవ — అనువాదం: కోటం చంద్రశేఖర్

సాహితీ వందన

## "చెప్పడం జరిగింది" అనే ఒక క్రియాపద విలయతాండవం

సాహితి (జులై 16)లో శ్రీ వల్లభాచార్యులు గారు వ్రాసిన "తెలుగు వ్రతికల్లో భాషా పరిణామం-క్రియాపదాల వైవిధ్యం-2" అనే వ్యాసం చదివి వ్రాస్తున్నాను. "జర్నలిస్టువెవులు షార్ప్‌గా వుండాలి. కలానికి కళ్లు వుండాలి" అని వ్రాసిరి. కానీ, శ్రీ వల్లభాచార్యులు ఇటీవలి కాలంలో ఒకనొక క్రియాపదం అసహ్యరూపంతో మళ్లీ మళ్లీ వినబడడాన్ని, విననూలేదు. చూడనూలేదనిపిస్తుంది. ఆ క్రియారూపం ఏమంటే "చెప్పడం జరిగింది", "చేయడం జరిగింది" మున్నగు రూపాలు. ఇది పత్రికల వలనే. రేడియోలోనికి ఉపన్యాసాలలోనికి తుదకు విశ్వవిద్యాలయాచార్యులు సిద్ధాంత వ్యాసాలలోనికి చొరబడింది. ఈ రూపాన్నుపయోగించి ఇట్లా వ్రాస్తాను "శ్రీ వల్లభాచార్యుల వ్యాసం చదవడం జరిగింది. అందు చెప్పడం జరిగింది." వంటి రూపాలను ఎత్తిచూపకపోవడం గమనించడం జరిగింది. వార్తా పత్రికలలో, రేడియోలో, వుపన్యాసాలలో ఈ క్రియారూపం విరివిగా వాడడం-జరుగుతున్నది. దీనిని గురించి వ్రాయవలెనని నా కనిపించడం జరిగింది. ఇది తెలుగు నుడికారం కాదని తెలుసుకోవడం జరిగింది. ఈ ప్రయోగాన్ని పరిహరించడం జరుగుతుందని ఆశించడంలో అత్యాశలేదని గ్రహించడం జరుగుతుందని ఇందుమూలంగా మనవి చేయడం జరుగుతున్నది."

-సర్దేశాయి తిరుమలరావు,
అనంతపురం.

అక్షరవీథి

## మహాదాత కర్ణ

(రచయిత : శ్రీ పురాణపండ, రాధాకృష్ణమూర్తి, ప్రతులకు శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి, రాజమండ్రి-4, డిమ్మీసైజు 190 పేజీలు, వెల 10-00 పదిరూపాయలు)

వ్యాసభారతాన్ని ఆధారంచేసుకొని వచనంగా శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి 'మహాదాత కర్ణ' అన్న పేరుతో ప్రభాతం, అంగరాజ్యం, బ్రహ్మాస్త్రం, పరాక్రమం, అవమానం, వస్త్రాపహరణం, శపథం, మహాదాత, అజ్ఞాతం, అభిమానం, ఆంతర్యం, సంయోగం, అర్జరథుడు, రణరంగం, నిర్యాణం, శాపం, స్వర్గం మొదలైన 17 పేర్లుతో శీర్షికలుగా విభజించారు. దీనిలో దానకర్ణుని పుట్టుక నుంచి స్వర్గవాసి అయ్యేంతవరకు గల కథను వివరించారు. ఆ అర్జరథుని అసమాన పరాక్రమాలు వర్ణించారు. చించే గారెలు తినాలి. చించే భారతం వినాలి అన్న సామెత అందరికీ తెలిసిందే 'కర్ణుని మరణంతో భారతం సరి' అన్న మాటలు ఆంధ్రులందరికి సుపరిచితమైనవే. కర్ణుని మరణాంతరం భారత కథ చాల నడిచింది. అయినా కర్ణుని చరిత్రకు మహాభారతంలో ఉన్న ప్రత్యేకత, విశిష్టత ఆలాంటిది. శిబి, శచి, బలి, దధీచి, కర్ణుడు మున్నగు వదాన్యమూర్తులు మనదేశ చరిత్రలో ప్రాతస్మరణీయులై వర్ధిల్లుతున్నారు.

మహాభారత యుద్ధంలో అర్జునుని విజయాన్ని కాంక్షించే దేవేంద్రుడు బ్రాహ్మణవేషధారియై కర్ణుని వద్దగల సహజ కవచకుండలాలను యాచించటానికి వస్తూ ఉన్నట్లు ముందే సూర్యభగవానుడు కర్ణునికి తెలిపి, వాటిని దానం చెయ్యవద్దని ఎన్నో విధాలుగా నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తాడు. ఆ మహనీయుని హితోపదేశాన్ని పెడచెవిని పెట్టి తనను దేహి అని అర్థించిన దేవేంద్రుడికి వాటిని మనస్సులో ఏలాంటి శంకలేకుండా దానంచేసి తన ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకున్న మహాదాత కర్ణుడు.

ఈ మహాదార్థికతత్పరుణ్ణి, శూరాగ్రేసరుణ్ణి గురించి శ్రీ పురాణపండ చక్కని గ్రంథం వ్రాసి, తక్కువ ధరలో అందిస్తూ ఉన్నందుకు అభినందనీయులు. ఈ దానకర్ణుని చరిత్ర సర్వులు చదివి తెలుసుకోతగింది.

పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు

# కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలో జలక్రీడా వర్ణన

"చదువుతున్న కొద్దీ చవులూరించే ఉత్తమ మహాప్రబంధం ఉత్తర రామాయణం. నా చిన్నతనంలో బమ్మెర పోతరాజుగారి భాగవతంతోపాటు కంకంటి పాపరాజుగారి ఉత్తర రామాయణం కూడా ఉండేది మా ఇంట్లో! అప్పటి నుండి ఉత్తర రామాయణం చదువుతూ వుండటంవల్ల అందులోని సరళ గంభీరమైన శైలి సౌభాగ్యానికీ, ప్రసన్న మధురమైన భావ రామణీయకానికి, నా మనస్సులో పాపరాజుగారి పట్ల ప్రత్యేక ప్రతిపత్తి పాదు కట్టుకొంది" అని కళాప్రపూర్ణ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు "ఉత్తర రామాయణాన్ని" గూర్చి చెప్పారు.

పాపరాజు పదిహేడవశతాబ్దికి చెందిన మహాకవి. బంధుర మనీషా విశేషుడు.

"పురాణ రచనను ప్రబంధవర్ణనలతో అలంకరించి కంకంటి పాపరాజు ఒక కొత్త వుంతను త్రొక్కినాడు. ఆతని ఉత్తర రామాయణం అలాంటి క్రొత్త ప్రక్రియకు దృష్టాంత"మని శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి గారన్నారు!

తెలుగులో ప్రబంధము ఇతర లక్షణములతో పాటు వర్ణనాత్మకమైనది! అలంకారిక నియమాను సారము మహాకావ్యము అష్టాదశ వర్ణనలతో కూడి వుండవలెను. ఆ పద్దెనిమిది వర్ణనలలో "జలక్రీడ" ఒకటి! కంకంటి పాపరాజు వుత్తర రామాయణములో చేయబడిన జలక్రీడా వర్ణనమును పరామర్శించుటకే ఈ వ్యాసము ఉద్దేశింపబడింది.

సీ. మొగములు గానరానిగిడి కామినులీద
గొలనెల్ల జంద్ర మండలములయ్యె
గుచములు గానరా గొమ్మలీద నరోవ
రం బెల్లగమల కోరకములయ్యె
గ్రొమ్ముడుల్ గానరా గ్రొమిరెలీదగ దటా
కంబెల్ల గాఢాంధకారమయ్యె
బిఱుదులు గానరా బిసరుహానన లీద
దీర్ఘకాంతరమెల్ల దీవులయ్యె
తే.గీ. బాహువులు గానరా పద్మపాణు లీద
సరసియెల్ల మృణాలైక సదనమయ్యె
నంగములు గానరా గాంచనాంగు లీద
సారసాకర మెల్ల బంగారమయ్యె.

సీతారాములు సఖీజనముతో వనవిహారము గావించి జలక్రీడను ప్రారంభించారు. సఖీజనము నీళ్లలో మునిగి తేలుచున్నారు ఉత్సాహముతో ఈదుచున్నారు.

ఆ సీసపద్య భావమిది- స్త్రీలు మొగములు కనబడునట్లు ఈదుచుండగా ఆ కొలను చంద్రబింబములతో కూడినదయ్యెను. కుచములు కనబడునట్లు ఈదగా సరోవరము పద్మకోరకములతో కలిసివున్నదయ్యెను. క్రొమ్ముడులు కనబడునట్లు యువతులు ఈదగా ఆ సరస్సు గాఢాంధకారము కలదయ్యెను. పిఱుదులు కనబడునట్లు పద్మముఖులీదగా కొలను దీవులతో కూడినట్లయ్యెను. బాహువులు గానబడునట్లు పద్మపాణులీదగా సరసి తామరతూడులకు నిలయమయ్యెను. కరచరణాద్యంగములు కనబడునట్లు ఆ సఖీజనము ఈదగా- ఆ కొలను బంగారుమయమయ్యెను.

ఈ ఈత వర్ణనలో కవి ప్రదర్శించిన అతిశయోక్తులు కావు పాఠకుని ఆశ్చర్యములో ముంచినవి. ఈ సీసపద్యములో ఆరు విధములైన ఈత ప్రక్రియలు వర్ణింపబడినవి. కవికి ఈదులాడుటయందు గల పాండిత్యమీ పద్యమునందు వ్యక్తమగుచున్నది.

లోకమలో ఇప్పుడున్నవి- నిలువీత- మునుగీత- బారుటీత- కాళ్లు చేతులు సీటిపైన కదలించుచు ఈదు సామాన్యమైన ఈత!

కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు "తన శిష్యుని వివాహ ఆశీః పద్యములో శిష్యుని తండ్రి జ్యోతిషము చెప్పటలో బారుటీతగాడని ప్రశంసించిరి.

ఈ సీసపద్యములో మొదటి పాదములో నిలువీతయు, మూడవ పాదములో మునుగీతయు, తేటగీతి ద్వితీయార్థములో చేతులు కాళ్లు కదలించుచు అవి కనబడునట్లు ఈదు సామాన్యమైన ఈతయు వర్ణింపబడినవి.

కానీ కుచములు మాత్రము గానబడునట్లు ఈదుట- బాహువులు మాత్రమే కనబడునట్లు ఈదుట పిఱుదులు మాత్రమే గానగునట్లు ఈదుట ఇప్పుడు కనబడని ఆనాటి ఈత విశేషములు. ఇవి చాలా కష్టమైనవి.

ప్రబంధకవి తామార్గదర్శియు- ఆంధ్రకవితాపితామహుడునగు అల్లసానిపెద్దనార్యుడు తన స్వారోచిషమను సంభవమను ప్రబంధమునందు జలక్రీడ వర్ణింపలేదు.

నాళిక మధూన్మత్త మరాళి ముఖరాళి
ముఖకరంబుల కొలనం
గేళ లాలస గీతి డిగి యాళి నివహంబు
లోలలాడెడు వేళన్

వరూధిని చెలికత్తెలు 'ఓల యోల' అని జలక్రీడలాడుచున్నారని, ఒక పద్యములో చెప్పి కథా కమనము కుంటుబడుననియో- మరి ఏ కారణము చేతనో తర్వాతి కథను గ్రహించాడు. అంతే కానీ ఈతను వర్ణింపలేదు.

తర్వాత చెప్పకోదగిన ప్రసిద్ధ ప్రబంధ కర్త రామరాజభూషణుడు తన వసుచరిత్రలో జలక్రీడను తొమ్మిది పద్యములలో వర్ణించాడు. కాని గిరిక చెలికత్తెలు సర్వసులో వివిధములుగా ఈదులాడినట్లు వర్ణింపలేదు.

ఆ తొమ్మిది పద్యములలో సౌకుమార్యమునకు ప్రసిద్ధి కెక్కిన పద్యమును ఇక్కడ ఉదహరించెదను.

ఉ. కొందరు మందగామినుల కోమలపాణి
తలంబులొక్క యిం
దిందిర నీలవేణి లెలినెమ్మొగమంబుల
ముంచుచొప్పనె
న్నందసు తావుబల్మి నలినమ్ములు
దొమ్ములుగూడి క్రమ్మివూ
ర్లేందుకి, మున్నుగొన్నరుచులిమ్మని
నీతికి దార్కుకైవడిన్

16వ శతాబ్దపు ప్రారంభమున నున్న అల్లసాని పెద్దన- ఆ శతాబ్ది ద్వితీయార్థమునునున్న రామరాజభూషణుడును వర్ణించని జవ్వనుల ఈతను 17వ శతాబ్దికి చెందిన కంకంటి పాపరాజు ఈదులాడుటలోని వివిధ భంగిమలను ఎందులకు వర్ణించినాడు? బహుశ కవికి ఈతయందున్న ఆసక్తి, కారణమై వుండవచ్చును.

మరియొక కారణము- రాయలకాలములో కంటె-పాపరాజు కాలమునో రాజకన్యలు తమ క్రీడా సరస్సులందు ఆరోగ్యమునకు- విలాసమునకు ఈదులాడుచుండెడివారని. ఆ రాచకొమరితలు ఈదులాడుటలో ప్రదర్శించెడి కౌశలమును పాపరాజు వర్ణించివుండును.

రాజకుటుంబములకు చెందిన పడుచుపిల్లలు తమ క్రీడా సరస్సులందు ఈదుట 17వ శతాబ్దియందు ప్రారంభమై ఇటీవలి కాలమువరకు సాగివచ్చినది! తెలంగాణములోని గొప్ప దేశముఖుల కుటుంబ స్త్రీలు తమ తోటలలోని దిగుడు బావులలో ఈదుచు క్రీడించుచుండెడివారని పెద్దలవలన విన్నాను. ఇప్పుడు ప్రభువుల కుటుంబములు లేవు, ధనిక కుటుంబ స్త్రీలును ఈదుట లేదు. ప్రపంచ జలక్రీడల పోటీలలో స్త్రీలు పాల్గొనుటకు మాత్రము టి.వి.లో చూచుచుందుము.

కంకంటి పాపరాజు స్త్రీలు చూపినట్లు వర్ణించిన ఈత విశేషములు కొన్నిటిని ఇప్పుడు పురుషులలో సైతము కనబడుచు. అవి పవనగా చేతులు మాత్రము కనబడునట్లు ఈదుట- పిఱుదులు మాత్రము కనబడునట్లు ఈదుట- కుచములు మాత్రము కనబడునట్లు ఈదుట.

ఈత 17 వ శతాబ్దిలో ఉన్నత కుటుంబమునకు చెందిన స్త్రీలు అభ్యసించెడి కళావిశేషమై వుంటుంది. ఏమైనను యవ్వనవతుల జలక్రీడ నెపమున నాటి ఈత కళా విశేషములను ప్రదర్శనము చేసిపెట్టిన పాపరాజు ప్రశంస్యుడు.

నేడు ప్రబంధ పఠనమునందు ఆసక్తి తగ్గిపోయినది. ఆ ప్రబంధకవులు తమ జీవితకాలములో నేర్చిన విజ్ఞాన సర్వస్వమును తమ కావ్యములయందు నిబంధించి వున్నారు! మనమా ప్రబంధములను చదవక ఎంతో విజ్ఞానానికి దూరమగుచున్నామని నా భావన!

-విన్నకోట సుశీలాదేవి

## జానపదసాహిత్యం-తక్షణకర్తవ్యాలు

ప్రాచీన సాహిత్యం అంటే నన్నయ, తిక్కన, పోతనల వంటి మార్గకవుల సాహిత్యమే అని రూఢి అయింది కాని, అంతకంటే ప్రాచీన సాహిత్యం జానపద సాహిత్యమే! లయ అనేది సృష్టిలో, వ్యక్తి జీవనంలో, రచన క్రమంలో తప్పనిసరి. పుట్టుట-జీవించుట- చనిపోవుట... ప్రాణిలయ. సుఖాను భూతులూ, దుఃఖానుభూతులూ పొందు జీవితం కొనసాగించటం... జీవన లయ.

మనిషి జీవించడానికి రక్తప్రసరణం ప్రధానాంశం.

నఖశిఖ పర్యంతమూ గల మానవ శరీరం రక్త ప్రసారలయలో పురోగమిస్తోంది. 'లయ' అనేది మానవజీవితానికి ఎంత ముఖ్యమైనదో లయాత్మకమైన జానపదగీత వాఙ్మయం కూడా అంతే ముఖ్యమైనది.

"కృత యజ్ఞశ్చ మేధావి
బుధో జానపద శ్శుచిః" అన్నాడు వ్యాసమహర్షి.

జానపదులు యజ్ఞాలు చేసిన మేధావుల వంటి శుచిమంతులని దీనిభావం. మహా భారత గ్రంథాధివి నిర్మాణ దీక్షాధురంధరుడైన వ్యాస భగవానుడే యజ్ఞంతో సమానంగా జానపదులని చూడాలని అంటే.... అలా చూడని మనస్తత్వం ఉండే కుహనా మేధావుల వైఖరి ఎటువంటిదో గమనించవచ్చు.

జానపదం అంటే గ్రామం అని అర్థం. నిజానికి ఏ పట్టణమైనా, నగరమైనా ఒకనాడు జానపదమే కదా! ఉదాహరణకి నేటి మహానగరాలైన మైసూరు, బెంగుళూరుల వంటివి ఇంకా 'ఊరు' అనే పేరు తమ పేర్లలో కలిగి ఉన్నాయంటే తొట్టతొలుత అవి ఊళ్ళేనని గమనించవచ్చు.

అందువలన- నగరస్థులైన నాగరికులు సైతం జానపద వాఙ్మయాన్ని అభిమానించటానికి కారణం వాటి నివాస స్థలమహాత్మ్యాలే అనవచ్చు.

తెలుగు వాఙ్మయంలో- జానపదరంగంలో బహుపరిశోధనలు జరగడం, విభిన్న దృక్పథాల గ్రంథాలు అవతరించడం, పరిశోధకులకు ముఖ్యాంశాలుగా భాసించడం నానాటికీ అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ మనం చాలా వెనుకబడి ఉన్నాం. ఎందుకంటే, అముద్రితంగా ఉండి జనరసనాగ్రాలపై మాత్రమే తాండవిస్తున్న ప్రాణప్రద జానపదాలను అచ్చొత్తించుకోవడం వరకూ అభివృద్ధిలోనికి వచ్చాం. కాని బాణీలే జానపదాలకు ప్రాణాలు. ఆ బాణీలలో ఉన్న పాటల మాధుర్యాన్ని శాశ్వతస్థితిలో రికార్డు చేసుకోగలగాలి. జాతి సెన్నిధులుగా భావించాలి. వారి వారి అవసరాలనుబట్టి ఆయా పరిశోధకులు సేకరించిన జానపద వాఙ్మయాన్ని రికార్డు చెయ్యాలి.

ప్రత్యేకంగా ఏ అకాడమీలు గాని, విశ్వవిద్యాలయాలు గాని తెలుగుదేశంలోని నాలుగు చెరగులా జానపద వాఙ్మయమదురస భాండాన్ని కేంద్రీకృత కృషితో భద్రపరచుకొనే నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టబడాలి. ఇదే నేటి తక్షణ కర్తవ్యం

**Andhra Pradesh State Electricity Board**

టెండర్లు అందుకొనే గడువుతేదీ పొడిగింపు

రేణిగుంట - పుత్తూరు 132 కె.వి. డబుల్ సర్క్యూట్ టవర్ లైను యొక్క లొకేషన్ 28 నుండి పుత్తూరు 132 కె.వి. సబ్-స్టేషన్ వరకు మొదటి సర్క్యూట్(Live) తోపాటు రెండవ సర్క్యూట్‌కు తీగలు వేయుటకు సంబంధించిన స్పెసిఫికేషన్ నం.APT 22/90కు గడువుతేదీని 17-8-90నాడు మ.12.00గం. వరకు పొడిగించడమైనది.

ఇదివరకు ప్రచురించిన ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
టెక్నికల్ (ప్రాజెక్టు)

Letter No.DM(GSII)5(4)797/90-2

విద్యుచ్ఛక్తిని అదాచేయండి-మీకుమరింత సేవచేయడానికి మాతోసహకరించండి


RAILWAY RECRUITMENT BOARD::SECUNDERABAD

Results of Employment Notice No. 2/88. (Ex-servicemen)
Category:App.Permanent Way Inspector Gr.III
App.Bridge Inspector Gr.III
App.Signal Inspector Gr.III — Scale
App. Mechanic/Train Examiner — Rs. 1400-2300
App.Electrical Chargeman — (RSRP)

* * *

As a result of the written examination conducted on 26th February, 1989 and interviews held on 9th & 10th July, 1990 the under mentioned candidates are recommended for appointment to the post mentioned below. The Roll Numbers are given in the order of their merit and also keeping in view the preferences given by the candidates.

Appointment orders will be issued by the Chief Personnel Officer, South Central Railway, Secunderabad subject to the candidates fulfilling the conditions laid down by the Administration.

App.Permanent Way Inspector Gr.III:
440007, 440259, 440348, 440148, 440257, 440138

App.Bridge Inspector Gr.III : 440103

App.Signal Inspector Gr.III : 440353, 440066
App.Signal Inspector Gr.III :
440344, 440321, 440327, 440199, 440153, 440071, 440244, 440160, 440082

App.Mechanic/Train Examiner :
440253, 440208, 440177, 440134, 440075, 440165, 440324, 440338
App.Electrical Chargeman : 440184, 440361

(Total Twenty Eight Candidates only)

(T.A. HANSRAJ),
for CHAIRMAN.
23.07.90.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## భూసేకరణ ప్రకటన

సహాయకలెక్టరుకార్యాలయము
వికారాబాదు డివిజను
ప్రభుత్వ ఉత్తర్వునెం.607 తేది:11-5-1990

పిటిషారుదం మరియు కామూండ్ ఏరియా అభివృద్ధిశాఖ గ్రామములోగల భూములు ప్రజాహిత కార్యాలకు అవగా రామస్వామి వాగునకు అనకట్ట నిర్మించుటకొరకు అవసరమైయున్నవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 భూసేకరణ (సవరణచట్టం) 1923లో 38వ చట్టము ద్వారా సవరించిన విధముగా ఉండే 1894 భూసేకరణచట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయముగురించి అందుకు సంబంధించిన వారందరికి ఎంపికమిత్తము యిందుమూలముగా తెలియజేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆచట్టంలోని 4 వ విభాగం (2)వ ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగపరిచేందుకు అసిస్టెంటు కలెక్టరు వికారాబాదు డివిజనుగారికి, ఆయన వనివారికి, సిబ్బందికి యిందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు(4) ఉపవిభాగం క్రింద ఈ విషయంలో నత్వరచేర్చ తీసుకొనవలసిన అవసరం ఉన్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చట్టంలోని 5-ఎ విభాగం క్రింది విషయానికి వర్తించరాదని యిందుమూలముగా ఆదేశిస్తున్నారు.

### షెడ్యూలు

ఉల్లా:రంగారెడ్డి మండలము:బషీరాబాదు గ్రామము:మంతన్‌గోడు

| స.నె. నెం. | భూమివివరములు స్వంతదారు/ మెట్టా/మాగాణి/ ఇనాం | ఆక్రమణదారుపేరు | తీసుకొనుభూమి యొక్కహద్దులు ఉ. తూ. ద. | తీసికొను భూమి మవిస్తీర్ణం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 34 | మెట్టా/పట్టా | 1.బాలోజి. 2.బాబు 3.లక్ష్మణ్ 4.హరి 5.విఠల్ తం.పొండు 6.వకీర్‌అహ్మద్ 7.శంకరప్ప(పట్టెదార్లు) 8.బాలోజి 9.బాబు 10.లక్ష్మణ్ 11.హరి 12.విఠల్ తం.పొండు 13.ఆశప్ప తం.బిచ్చప్ప 14.శంకరప్ప (కాస్తుదార్లు) | ఎస్.డి.రికార్డుల ప్రకారం | 2-11 |
| 35 | -డిటో- | 1.మతమెహ్మద్ తం.షేక్.మహ్మద్(పట్టెదారు) 2.వర్సప్ప 3.రాములు తం.అంతప్ప(కాస్తుదార్లు) 4.నర్సా తం.సాయిన్నా 5.బాలయ్యబాలప్ప(కౌలుదార్లు) | -డిటో- | 1-16 |
| 127 | -డిటో- | 1వర్సప్ప తం.పెద్దప్ప 2.నర్సింగ్‌రావు తం.నర్సప్ప (పట్టెదార్లు-కాస్తుదార్లు) | -డిటో- | 2-25 |
| 128 | -డిటో- | 1హనుమంతరెడ్డి తం.శాంతిరెడ్డి 2.వెంకటేష్ తం.శాంతిరెడ్డి (పట్టెదార్లు-కాస్తుదార్లు) 3.బసప్ప (కౌలుదార్లు) | -డిటో- | 0-13 |
| | | | మొత్తం | 6-25 |

అసిస్టెంట్ కలెక్టరు,
వికారాబాద్ డివిజన్.

DIPR No.22-200/RR/Ad1/C1/90.

### సి.పి.డబ్ల్యుడి.

ఈ దిగువ పనిచేయుటకొరకు అర్హులైయున్న సి.పి.డబ్ల్యుడి, ఎం.ఇ.ఎస్.రైల్వే, పీడబ్ల్యుడి మరియు రాష్ట్రసిడబ్ల్యుడీలకు చెందిన కాంట్రాక్టర్లనుండి 10.8.90 నాడు రూ. 3-00 గం వరకు ఐటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) హైదరాబాదు, సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నం IIసి.పి.డబ్ల్యు.డి నిర్మాణ్‌భవన్, 2వ.అంతస్తు, సుల్తాన్‌బజార్ హైదరాబాదు-500195, వారిచే కోరబడుచున్నవి.

పనిపేరు: హైదరాబాదు, కుషాయిగూడా వద్ద ఇ.టి.డి.సి.నకు టెక్నికల్‌భవన్ నిర్మాణం మరియు ఎలక్ట్రికల్ బిగింపులు ఫ్యాన్లు ఏర్పాటు చేయుట టెండరులంచనాఖరీదు రూ. 2,35,678/- దరావత్తుసొమ్ము రు. 5,892 /- తెరచుతేదీ 10-8-90. పనిముగించుటకు కాలవ్యవధి1నెల టెండరు ఖరీదు రు. 100 /-+సి.ఎస్.టి. టెండర్లు అదేరోజు 3.30 గం.లకు ఆసక్తిగల కాంట్రాక్టర్లసమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు, స్పెషిఫికేషన్లు మొదలియునవి ఇతనికార్యాలయం నుండి ఏ పనిరోజునైనా సా.4-00 గం.వరకు పైన తెలిపిన టెండరుఖరీదును (తిరిగిఇవ్వబడదు) చెల్లించి ఏదైనా ప్రభుత్వం విభాగాల నుండి రిజిస్ట్రేషన్ కాబడినట్లు ఇటీవలిబిన్‌కంట్రాక్ట్‌క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందువరచి పొందవచ్చును టెండర్లు తెరచుటకు రెండురోజులుముందుగా టెండర్లు అమ్మకం ఆపివేయబడును

davp 635(651)90

IN THE COURT OF THE III ASSISTANT JUDGE: CITY CIVIL COURT : HYDERABAD:
O.S.NO. 3933 OF 1985
between:
Indian Bank,
Himayathnagar Br...Plaintiff.
AND
D.V. Ramayya
and another Defendants.
To
A. Sanyasi Rao,
s/o. Narayana Murthy,
Hussain Shawali Durga,
Golconda, Hyderabad.
Sri K.Laxminarayana Rao
Advocate for
the respondent No.2
D.No.3-5-948/30,
New Colony Narayanaguda,
Hyderabad.

Take Notice that the above plaintiff has filed a petition in the above suit and it is posted to 31.7.1990 at 10.30 A.M. for your appearance. If you fail to appear on the said date and time in the above court, the petition (I.A.NO. 2570 of 1988) will be decided in your absence.

BYORDER OFTHE COURT
T.V.Raghavan,&
S.satyam
Advocates for the plaintiff.

### భారతప్రభుత్వం
### డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
### ఇంజనీరింగ్ మెయింటనెన్స్‌డివిజన్
### షార్ సెంటర్: శ్రీహరికోట

### టెండర్ నోటీసు

No.SCF/EMD/PT/2/90-91

నెల్లూరుజిల్లా, శ్రీహరికోట, షార్ సెంటర్‌వద్ద స్టైక్స్‌ఏరియలో (STEX area) సివిల్ పనులు చేయుటకు టెర్మ్ కాంట్రాక్టుపద్ధతి మీద పనులు బాగు చేయుటకు సి.పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. రైల్వేలు మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి.ల యొక్క తగిన తరగతి కాంట్రాక్టర్లనుండి సీలుపేసిన టెండర్లుకోరబడుచున్నవి.

అంచనాఖరీదు :రూ.3.00లక్షలు

పనిపూర్తికాలం:6నెలలు.

నిబంధనలు మరియు టెండర్ డాక్యుమెంట్లను 105/- అకౌంట్స్‌ఆఫీసర్, షార్ సెంటర్ వారి పేర్న శ్రీహరికోట వద్ద చెల్లించిబడునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించగా తగిన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిదర్శనం దాఖలుపర్చి 1-8-90నుండి 13-8-90 వరకు ఏ పనిరోజునైనా ఉ. 10 గంటలనుండి మ. 2 గంటల మధ్య హెడ్:ఇ.ఎం.డి.షార్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ శ్రీహరికోట -524124 వారినుండి పొందవచ్చును. టెండర్‌డాకుమెంట్లు పోస్టు ద్వారా పంపవలసిందిగా కోరే అభ్యర్థనతోపాటు అకౌంట్సుఆఫీసర్ షార్ సెంటర్, శ్రీహరికోట వారిపేర్న డిమాండ్ డ్రాఫ్టును పంపవలెను. తపాలా బట్వాడాలో అందకపోయినా/ఆలస్యంగా అందిననూ ఈ డిపార్ట్‌మెంటుబాధ్యత వహించదు. టెండర్లు హెడ్:ఇ.ఎం.డి. శ్రీహరికోట వారిచే 14-8-90నాడు మ.3గంటలవరకు అందుకోబడి అదే రోజు మ.3 గం తర్వాత హాజరయిన టెండరుదారులులేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు సొమ్ము రూ 7,500లను టెండరు డాక్యుమెంట్లలో నిర్దేశించిన ప్రకారం టెండరునకు జతపర్చవలెను. లేనిపక్షంలో టెండర్లు తిరస్కరించబడును.

davp 643(131)90

భిమ్మంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసమావేశాలను గురువారం ప్రారంభించిన శ్రీ వెంకయ్య నాయుడు. ప్రక్కనే శ్రీ దత్తాత్రేయ, శ్రీ బంగారు లక్ష్మణ్, శ్రీ విద్యాసాగరరావు తదితరులు.

# కర్నూలుజిల్లాలో ముఠాతగాదాలు నివారణ

ఆదోని, జూలై 29:

కర్నూలుజిల్లాలో శాంతి భద్రతల విషయంలో ఏమీలోటులేదని, జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొనియున్నదని కర్నూలు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఏలేఖరులలో అన్నారు. జిల్లాలో ముఠాతగాదాలు, కక్షలు అంతం చేయుటకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందుకు మూడు పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. అందులో మొదటి భాగంగా ముఠాతగాదాలు గల గ్రామాలు గుర్తించి ఆగ్రామాలకు సి.ఐ, ఎస్.ఐ. తరచుగా వెళ్ళి, సమస్యలు తెలుసుకొని ముఠాతగాదాలు తీర్చడం జరుగుతోందన్నారు. రెండవ పథకం ప్రకారం ముఠాతగాదాలు గల ఇరువర్గాలకు రాజీకుదర్చడం జరుగుతోందన్నారు. మూడవ పథకం అనుసరించి, జిల్లాలోని బాంబులు, అక్రమ ఆయుధాలను వెలికితీయడం, ఈ పథకాలు అమలుచేయడంతో సత్ఫలితాలు ఇచ్చాయని, వగ, కక్షలతో జరిగే హత్యలు తగ్గుముఖం పట్టాయని ఎస్.పి. చెప్పారు. బాంబులు, ఆయుధాలున్నాయని అనవసరంగా అమాయకులను వేధింపులకు గురి చేయడం గురించి అడుగగా, అలాంటివి తన దృష్టికివస్తే వెంటనే చర్య తీసుకొంటామని, ఈ విషయంలో ఒక సి.ఐ, ఎస్.ఐ, ఒక హెడ్‌కానిస్టేబులును సస్పెండు చేసినట్లు ఆయన చెప్పారు. ఒకే స్టేషన్‌లో ఉండే పోలీసు అధికారులను కూడ మార్చినట్లు ఆయన చెప్పారు.

ఆదోనిలో పోలీసు కంట్రోలు రూంవద్ద, బస్సుస్టాండునందు "ఫిర్యాదులపెట్టె" ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్.పి. చంద్రశేఖరరెడ్డి చెప్పారు.

జిల్లాలో తీవ్రవాదుల ప్రభావంలేదని, కొత్తపల్లి మండలంలోని మొసలిమడుగు, ఆత్మకూరు మండలంలోని వడ్లరామాపురం గ్రామాలయందు, ఇతర గ్రామాలయందు ప్రొటెక్టివ్ ఫోర్సు ఉందని, ఆ గ్రామాలలో ప్రొటెక్టివ్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేయడమేకాక, సంచారపోలీసుదళం తరచుగా గ్రామాలను దర్శిస్తూ, తీవ్రవాదుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించడం జరుగుతోందని యస్.పి. అన్నారు.

ఇటీవల 55 కానిస్టేబుళ్ళ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, దీనితో పోలీసు బలం సంపూర్ణంగా ఉందని, జిల్లాలో ఎక్కువగా ఉన్న 9 మంది ఎస్.ఐ.లను రిజర్వులో ఉంచినట్లు, మహిళా కానిస్టేబుళ్ళు చాలినంత మంది ఉన్నారని ఆయన అన్నారు.

తాడిచర్ల, చందోలి, చక్రాల గ్రామాలలోని ముఠాలమధ్య రాజీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం తుగ్గలి, పులిమద్ది, నెహ్రూనగర్‌లలో ఇరువర్గాలకు చెందిన ముఠాల నాయకుల మధ్య రాజీచేయడానికి గట్టి ప్రయత్నాలు జరిగాయని, రాజీకుదరటానికి తుదిచర్చలు జరగాల్సి ఉందని ఆయన అన్నారు. గత వెల నుంచి ఇప్పటివరకు నేరాలు, ముఠా హత్యలు చాలా తగ్గాయని, ముఠాలు అదుపులో ఉన్నట్లు ఎస్.పి. చెప్పారు.

జాతీయ రహదార్లయందు బస్సుల దోపిడీ అణచుటకు మఫ్టీలో కానిస్టేబుల్సును ఏర్పాటు చేయడమైందని, మఫ్టీలో పోలీసులు ఎక్కడ ఎక్కువతారో ఎక్కడ బస్సుదిగుతారో తెలియదని, దుండగులను కాల్చివేయుటకు కూడ అనుమతి ఇవ్వడం జరిగిందని, తరచుగా హైవేలపై గస్తీ బృందాలు తిరుగుతున్నాయని, చిప్పగిరి ప్రాంతంలో జరిగిన బస్సు దోపిడీలో స్థానికులేకాక బయటి వారి హస్తముందని, త్వరలోనే నేరస్తులను పట్టుకొంటామని ఆయన అన్నారు.

తీవ్రవాదుల ప్రభావం తగ్గించుటకు గ్రామాలకు ఎస్.పి, జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేయడంతో జిల్లా యంత్రాంగమే గ్రామాలకు వెళ్ళటం జరిగిందని, కొత్తపల్లి, నగిద్యాల మండలాలకు ఇటీవల ఉగ్రవాదులు పోయివచ్చారని, ఆ గ్రామాలను తాము దర్శించామని, పోవుటకు కష్టమైనా ట్రాక్టర్లలో వెళ్ళామని, వారి సమస్యల పరిష్కారానికి పనులు ఎంతవరకు అమలు చేయడం జరిగిందో తెలుసుకొంటున్నామని అన్నారు. ముఠానాయకులు తమపట్ల నిర్లక్ష్యం వహించారని, ప్రభుత్వ అధికారులు గ్రామాలకు వస్తూపోతుండటంతో గ్రామీణులలో సంతృప్తి నెలకొందని, చెప్పిన పనులు చేసి ప్రజలలో నమ్మకం కల్గించడం జరిగిందని, ప్రజలు కూడ జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమగుటకు సహకరిస్తున్నట్లు, కొత్తపల్లి, నగిద్యాల ఇతర మండలాల్లో ఎస్.పి, కలెక్టరు, ఇతర ఉన్నతాధికారులు పర్యటించడంతో తీవ్రవాదుల ప్రభావం మటుమాయమయిందని ఎస్.పి. శ్రీ చంద్రశేఖరరెడ్డి అన్నారు.

ఏదైన సమస్యలుంటే ఏలేఖరులు తన దృష్టికి తేవాలని శ్రీ చంద్రశేఖరరెడ్డి చెప్పారు. (కం)



కార్మికులు, నాయకులు ఏర్పాటుచేసిన సన్మానకార్యక్రమంలో శ్రీ తిక్కవరపు బాబురెడ్డి (మాజీ చక్కెర ఫ్యాక్టరీ చైర్మన్) మాట్లాడుతున్న దృశ్యం. చిత్రంలో మునిసిపల్ చైర్మన్ డా. నౌమాన్, కాంగ్రెస్ నాయకులు శ్రీ గోపవరం పార్థసారధి రెడ్డి తదితరులున్నారు.

# నష్టాల ఊబిలోఉన్న ఫ్యాక్టరీనివెలికితీస్తాం

నంద్యాల, జూలై 29:

స్థానిక సహకార చక్కెర కర్మాగారానికి పెద్ద ఎత్తులో నిధులను చేకూర్చి ఫ్యాక్టరీ అభివృద్ధికి తోడ్పడిన శ్రీ తిక్కవరపు బాబురెడ్డిని తిరిగి చైర్మన్‌గా నియమించాలని కర్నూలు జిల్లా నాయకులు శ్రీ గోపవరం పార్థసారధిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మానసభలో పలువురు కోరారు. శ్రీ బాబురెడ్డి కేవలం 4 మాసాల వ్యవధిలో ఊహించని విధంగా ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేసినందుకుగాను ఫ్యాక్టరీకి చెందిన కార్మికనాయకులు శ్రీ ప్రసాదరెడ్డి, ఓబులేసు, నాగేశ్వరరావు, నంద్యాల మునిసిపల్ చైర్మన్ డా. నౌమాన్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఇ.వి. కొండారెడ్డి, మాజీ డైరెక్టర్లు శ్రీ ఎం.సి. కొండయ్య, శ్రీ సుధాకరరెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి సమావేశంలో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల శ్రేయస్సుకోరి, ఫ్యాక్టరీని నష్టాల ఊబినుండి ఒడ్డుకు చేర్చడానికి తనవంతు కృషిచేస్తున్నానని దీనికి అందరి సహకారం అవసరమని, ఫ్యాక్టరీని ఆధారం చేసుకున్న రైతుల సమస్యలు కూడా తీర్చడానికి కృషిచేస్తానని, శ్రీ బాబురెడ్డి, తనకు జరిగిన సన్మానకార్యక్రమంలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

## విద్యుద్ఘాతంలో వ్యక్తికిగాయాలు

మదక్, జూలై 29:

మెదక్ పట్టణానికి మూడు కి.లో మీటర్ల దూరంలో వున్న నిజాం చక్కెర కర్మాగారంలో మంగళవారం నాడు మధ్యాహ్నం జరిగిన విద్యుత్ ప్రమాదంలో అబ్దుల్‌నబీ అనే ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డారు. విద్యుత్ మెయిన్ ఆఫ్ చేసి ఫ్యాక్టరీ క్వార్టర్లముందు వీధి దీపాలను ఆయన బాగు చేస్తుండగా విషయం తెలియని ఎవరో మెయిన్ ఆన్ చేయటంతో స్తంభంపై ఉన్న నబీ షాక్‌కు గురయ్యారు. ఇది గమనించిన ఫ్యాక్టరీ కార్మికులు కొందరు ప్రమాదం నుండి తప్పించారు. షాక్ వల్ల గాయపడ్డ నబీ మెదక్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జనరల్ మేనేజర్ ఆసుపత్రికి వచ్చి నబీని పరామర్శించారు.

# ఉపాధ్యాయులభవితవ్యం అంధకారమేనా?

ఆదోని, జూలై 29:

కర్నూలు జిల్లా ప్రజాపరిషత్‌లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయుటకై జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయుబడిన 436 రెగ్యులర్, 500 ప్రత్యేక ఉపాధ్యాయులను వారివారి మెరిట్-ప్రాతిపదికనా జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ జూన్ 16 తేదీ ఉద్యోగ నియామకాలు చేయడం జరిగిందని, కాని మెరిట్ జాబితాలో ఉండి మంచి మార్కులు సాధించిన దాదాపు 22 మంది ఉపాధ్యాయ నియామకాలు ఈ దినంవరకు సాధించిన దాదాపు 22 మంది ఉపాధ్యాయ నియామకాలు ఈ దినంవరకు జిల్లా అభివృద్ధి అధికారిగాని, పరిషత్ విద్యాధికారి కాని చేయలేకపోవడంలో గల ఔచిత్యం ఏమిటని జిల్లా పరిషత్తు చైర్మన్ నిరుద్యోగులు, స్థానిక ప్రజలు అడిగినప్పుడు, నిలిపి ఉంచిన జాబితా ఏమీ తన దృష్టికి పై అధికారులు తేలేదని తెలుపడం జరిగిందని, ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం! జిల్లా పరిషత్తు చైర్మన్‌కు ఇట్టి ముఖ్యవిషయం తెలుపక రహస్యంగా ఈ జాబితాను నిలిపి వుంచడంలో గల అంతర్యం ఏమిటని ఆదోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి.తిక్కన్న, మాజీ కౌన్సిలర్ శ్రీ జి.పి.గాదెన్న, శ్రీ జి.లింగారెడ్డి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నించారు.

ఈ విషయం తాము కాంగ్రెస్ కార్యకర్తలుగా వెలికి తీయగా డి.డి.ఓ, పరిషత్తు విద్యాధికారి, సిబ్బంది కలిసి ఆడిన అవినీతి నాటకంగా వెలుగులోకి వచ్చినట్లు వారన్నారు. ఈ 22 మంది మండి పెద్ద మొత్తంలో డబ్బులు ఆశించడంవలన వీరికి ఉద్యోగాలు ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా తెలుస్తుందని వారన్నారు. వెంటనే సంబంధిత అధికారులపై చర్య తీసుకొని బాధిత నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఈ విషయంపై ఉన్నతాధికారులు తగు విచారణకై ఆదేశించాలని, ప్రజలు, కాంగ్రెస్-పార్టీని దృష్టిలో ఉంచుకొని శీఘ్రమైన చర్య తీసుకోవాలని జిల్లా పరిషత్తు చైర్మన్ కూడా ఆదోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి.తిక్కన్న, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ జి.లింగారెడ్డి, శ్రీ జి.పి.గాదెన్న డిమాండ్ చేశారు. (కం)

# ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం అవినీతికి నిలయం

ఉప్పల్, జూలై 29:

ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని రామంతపురం, హబ్సిగూడ, ప్రాంతాలలో ఎన్నో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారుల అవినీతికి నిలయంగా, లంచగొండులకు కోటగా, భూబకాసురులకు పెద్ద నిలయంగా ఈ కార్యాలయం మారిందని ఉప్పల్ చైర్మన్ శ్రీ ఎం.శివారెడ్డి అధికారులపై ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితికి కారణమని బి.జె.పి.ఎం. కార్యదర్శి శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు.

అధికారులు అక్రమ వల్లకనెక్షన్లు, అక్రమ లేఔట్లు, అక్రమ కట్టడాలను అంచనాలకు మించి సివిల్ పనులు ఎస్టిమేట్స్ చేయటం, అధికారులు, చైర్మన్ కంట్రాక్టర్లతో కుమ్మక్కై, లక్షల రూపాయలు స్వాహా చేస్తున్నారని, డబ్బు చెల్లించనిదే తెల్లకాగితంపై సల్లగీతలు కూడా బయటకుపోవని ఇది ఉప్పల్ మున్సిపాలిటీ గర్వించదగ్గ పనులని శ్రీ ప్రభాకర్ ఆరోపించారు.

మున్సిపల్ కౌన్సిల్‌హాలు నిర్మాణంలో అంచనాలకంటే ఎక్కువగా చూపించి డిపార్ట్‌మెంటు ద్వారా నిర్మాణంలో అవకతవకలు జరిగి ఇంజనీరు బదిలీ అయ్యాడని శ్రీ ప్రభాకర్ తెలిపారు.

మధురానగర్‌లో డ్రైనేజి నిర్మాణానికి ఇ.ఎ.ఎస్ స్కీమ్‌క్రింద 4 లక్షల 50 వేల రూపాయలతో చైర్మన్ శ్రీ ఎం.శివారెడ్డి బంధువుకు కంట్రాక్ట్ ఇచ్చాడని, ఏనాడు తనిఖీ చేయలేదని క్వాలిటీ లేకపోవడం, అంచనా కంటే ఎక్కువ వేయడం జరిగిందని శ్రీ ప్రభాకర్ పేర్కొన్నారు.

హబ్సిగూడ రోడ్డు స్ట్రీట్ నెం.ఎనిమిదిలో బి.టి.రోడ్ వేయడానికి రు.4లక్షల 50 వేలతో పని అలాట్ చేయడమైనదని, కాని పని మాత్రం ప్రారంభదశలోనే వున్నదని, ఏమీ తెలియని వారితో పనులు చేయించడంతో రోడ్డు సరిగ్గా వేయలేకపోతున్నారని, అనుభవం గల వ్యక్తులచే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహం, గాంధీ విగ్రహంవద్ద మెర్క్యురీలైట్లు ఏర్పాటులో కాంగ్రెస్ కౌన్సిలర్లు మారుపేర్లతో కంట్రాక్ట్ సంపాదించి ఈ రెండు పనులలో నాసిరకం లైట్లను ఏర్పాటు చేసి భిన్నమైన మొత్తాలు తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

కస్టోడియన్ ప్రాపర్టీ 644, 645 సర్వే నంబర్ల భూమిని కాంగ్రెస్ కౌన్సిలర్లు కబ్జాకు ప్రయత్నం చేయడం, దానిని ప్రజలు త్రిప్పికొట్టడం జరిగిందని, అయినా ఆ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి లీజ్‌కి తీసుకున్నాడని, కోర్టుకు వెళ్ళారని, 1985 సంవత్సరంలో ఆ స్థలాన్ని మున్సిపాలిటీకి లీజ్ తీసుకోవడం జరిగిందని, బినామీ పేర్లతో కోర్టుకి వెళ్ళి కోర్టువారి తీర్పులో కస్టోడియన్ ప్రాపర్టీగా డిక్లేర్ చేయించడం, ఆ తరువాత హుడా అధికారులనుండి అనుమతి పొందడంలో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఆలేరుమండలానికి రోజ్‌గార్ నిధులు

ఆలేరు, జూలై 29:

ఆలేరు మండలానికి 1990-91 సంవత్సరానికి రోజ్‌గార్‌యోజన నిధులు విడుదలైనట్లు ఆలేరు ఎం.డి.ఓ శ్రీ లక్ష్మీనారాయణ తెలిపారు.

ఆలేరు రు.62,797, ఇక్కుర్తి రు.80,400, కొలనుపాక రు.52,478, గొలనుకొండ రు.13,441, దిలావర్‌పూర్ రు.6,232, టంగుటూరు రు.13,615, వేటేలుగూడెం రు.7,819 సూరారం 9,191, మంతన్‌గోడు రు.17,754, షాంజీపేట రు.17,754 వచ్చినట్లు ఆయన తెలిపారు.


ఏజెంట్లు కావలెను

1991 డిలక్స్ సీరీస్ క్యాలెండర్లు, కీచెయిన్లు, డైరీలకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషన్ ParasakthiPictureMart, P.B.No. 191, Sivakasi-626189

ఏజెంట్లు కావలెను

1991 లామ్కుల క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. హెచ్చు కమిషన్, బోనస్.
RAJ FINE ARTS
P.B.No. 312, Sivakasi-626123

ఏజెంట్లు కావలెను

1991 అన్ని రకముల క్యాలెండర్లు, కీచెయిన్లు, లెదరు బ్యాగ్‌లు, డైరీలు, స్టిక్కర్లకు ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను.
CHITRAKANNANPROCESS
P.B.No. 381, Sivakasi-626 123


## టి.వి.
### 30-7-1990
### సోమవారం

| | | |
|---|---|---|
| ఉ. 6.00 | ఉన్నతవిద్యా కార్యక్రమం | |
| 7.00 | ఉదయంప్రసారాలు. | |
| 9.00 | టెలిస్కూల్ | |
| మ. 12.00 | ఉన్నతవిద్యా కార్యక్రమాలు | |
| 1.00 | మధ్యాహ్నంప్రసారాలు | |
| సా. 5.30 | ఆనందశంకర్-భరతనాట్యం | |
| 6.00 | కరెంట్‌ఎఫైర్స్ | |
| 6.15 | కళావాహిని | |
| 6.30 | వయోజనవిద్యా కార్యక్రమం | |
| 6.45 | వ్యవసాయదారుల కార్యక్రమం | |
| 7.00 | సీరియల్ | |
| 7.30 | వార్తలు | |
| 7.45 | అలెగ్జాండర్-సీరియల్ 3వభాగం | |
| | **జాతీయకార్యక్రమాలు** | |
| 8.40 | సమాచార్ | |
| 9.00 | గుల్‌గుల్‌గుల్మ్-సీరియల్ | |
| 9.30 | ధిమ్యాన్ | |
| 9.50 | ఆజ్‌కల్-హిందీలో కరెంట్‌ఎఫైర్స్‌కార్యక్రమం | |
| 10.20 | జాతీయసంగీత కార్యక్రమం | |
| 10.50 | పరివర్తన్-గుజరాత్‌లో గ్రామీణాభివృద్ధి | |

## ఆకాశవాణి
### 30-7-90
### సోమవారం

**హైదరాబాద్"ఎ"**

| | |
|---|---|
| ఉ. 5.55 | వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగేయం |
| 6.10 | భక్తిరంజని |
| 6.30 | మహనీయులు మహితోక్తులు |
| 7.00 | ఈనాటిప్రసారవిశేషాలు |
| 7.15 | ఉదయతరంగిణి |
| 7.45 | ఈపాటనేర్చుకుందాం |
| 8.30 | వాసాసిద్ధనాటం-కర్నాటకగాత్రసంగీతం |
| 11.40 | ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు |
| మ. 12.40 | రాధా,జయలక్ష్మి-కర్నాటకసంగీతం |
| 1.30 | చిత్రసీమ |
| సా. 6.30 | గ్రామసీమలు |
| 7.00 | జానపదగేయాలు |
| 9.30 | వప్పచంద్రశేఖర్-వీణావాద్యం |
| 11.10 | వాతావరణసూచన |

**హైదరాబాద్"బి"**

| | |
|---|---|
| ఉ. 6.30 | వందేమాతరం, మంగళధ్వని |
| 7.10 | సుగమ్‌సంగీత్ |
| 8.00 | యువవాణి(తెలుగు) |
| 9.15 | సంగమేశ్వర్‌గూడూరు-సితార్‌వాద్యం |
| మ. 1.30 | రైల్వేసమాచారం శాస్త్రీయసంగీతం |
| 2.30 | మరాఠికార్యక్రమం |
| సా. 5.30 | ఖేల్‌కేమైదాన్‌సే, ఖతోంకేజవాల్, ఫిల్మీగానే |
| రా. 8.05

బషీర్‌బాగ్ ఓల్డ్ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్ రోడ్‌లో ఆదివారం అమరావతిహోటల్‌ను ప్రారంభించిన క్రీడలశాఖ మంత్రి శ్రీ వి.హనుమంతరావు.

# ఉమ్మడికోడ్‌కై యువమోర్చాడిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 29:

దేశంలో ఉమ్మడి న్యాయచట్టాన్ని అమలుపరచాలనీ, మతపరంగా ప్రత్యేక న్యాయసూత్రాలు ఉండరాదనీ భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేశారు.

ఈ నెల 26,27 తేదీలలో నగరంలో జరిగిన యువజన విధానాల సదస్సులో పాల్గొన్న బి.జె.వై.ఎం. అనేక ప్రతిపాదనలు చేసింది. యువతకు దేశంలోని ఏప్రాంతంలోనైనా తిరిగే అవకాశం ఉండాలనీ, ఎక్కడైనా స్థిరపడే హక్కు ఉండాలనీ కాశ్మీర్‌గానీ, కన్యాకుమారిగానీ మొత్తం దేశంలోని భాగాలే కనుక పైవిదంగా వారు డిమాండ్ చేశారు. అయితే తమ ఈ ప్రతిపాదనను వామపక్ష రాజకీయ పార్టీలవారు వ్యతిరేకించారనీ, శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యపై బి.జె.వై.ఎం. ఉద్యోగ నియామకాలపై ప్రస్తుతం ఉన్న నిషేధాన్ని తొలగించాలనీ, వరిహక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటించాలనీ, మిగులు భూములను గ్రామీణ యువతకు పంచాలనీ, భారతీయ యువమోర్చా ప్రతిపాదించిందని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

అలాగే జాతీయైక్యతా దృష్టిలో అంతర్రాష్ట్ర సాంస్కృతిక సమ్మేళనాలు ఏర్పాటు చేయాలనీ, భారతీయ సంస్కృతి వారసత్వం అనే విషయాన్ని అన్ని తరగతుల్లోనూ తప్పనిసరిగా బోధించాలనీ బి.జె.వై.యం. ప్రతిపాదించిందని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

తమ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ యువజన విధానంలో చోటు చేసుకుంటాయని శ్రీ కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగి, ఆయన త్వరగా కోలుకున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు హైదరాబాద్‌లోని 'రక్తనిధి'కి రక్తదానం చేస్తున్నదృశ్యం

# రాష్ట్రం నక్సలైట్ల రాజ్యంగా మారింది!

నంద్యాల, జూలై 29:

ఆంధ్రప్రదేశ్ నక్సలైట్ల రాజ్యంగా మారిపోయిందని మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు.

## నిర్బంధిత ప్రధానికే అమెరికా మద్దతు

టెన్నెబంక్‌పోర్ట్(మైనె) జూలై 29:

ట్రినిడాడ్‌లో జరిగిన సైనిక తిరుగుబాటు నిర్బంధితులైన అదేశప్రధానికి అమెరికా మద్దతు ప్రకటించింది. రెండు రోజులక్రితం ఇక్కడ సైనిక తిరుగుబాటు జరిగిన విషయం పాఠకులకు తెలుసు.

అమెరికా ఈశాన్యప్రాంతంలో వారాంతపు సెలవు విశ్రాంతి తీసుకొంటున్న జార్జిబుష్ అక్కడి పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. జాతీయభద్రతా సలహాదారు బ్రెంట్ స్కాక్రాఫ్ట్ కూడా దీనిగురించి ఎప్పటికప్పుడు తెలుసుకొంటున్నారని డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ అలెక్స్ గ్లెన్ శుక్రవారం చెప్పారు.

నడకకు ఎం.ఎల్.ఎ శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తె.సి.కాలువ అయకట్టు క్రింద వుండే పొలాలకు రెండవ దఫా నీరు ఇస్తామని వాగ్దానం చేసి, నీరు ఇవ్వలేదని ఆయన తెలిపారు. తె.సి. కాలువకు మొట్టమొదటిసారిగా కృష్ణా జలాలను మళ్ళించి, రైతాంగాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుందని ఆయన తెలిపారు.

నంద్యాల సహకార చక్కెర కర్మాగారాన్ని, కడప చక్కెర కర్మాగారాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టగలమని ఆయన హెచ్చరించారు.

భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కలసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు మండల స్థాయిలో, పట్టణస్థాయిలో అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మిగనూరు ఎం.ఎల్.ఎ. శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి ప్రసంగిస్తూ, తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత మాత్రమే ప్రజలకు ఓటుహక్కు అంటే ఏమిటో తెలిసిందని పేర్కొన్నారు. టిడిపి 7 సంవత్సరాల పాలనలో పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు.

జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీఅధ్యక్షుడు శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ ఫరూక్ నాయకత్వంలో తాము శివక్షేత్రమైన మహానంది నుండి మొదలై బండిఆత్మకూరు మండలాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందనీ, ఆయా ప్రాంతాలలోని ప్రజలకు తెలుగుదేశం పార్టీపైన, పార్టీ విధానాలపైన నమ్మకంపోలేదనీ, ఈనాడు తెలుగుదేశం పార్టీని అధికారంలోంచి పోగొట్టుకున్నందుకు వారు చింతిస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తమ అభ్యున్నతికి తోడ్పడిన దాఖలాలు ఎక్కడా కన్పించడంలేదని శ్రీ వెంకటేశ్వర్లు చెప్పారు.

## నాగార్‌కర్నూల్‌లో వనమహోత్సవం

నాగార్‌కర్నూల్, జూలై 29:

నాగార్‌కర్నూలు ఆర్డీవో ఆఫీసులో నాగార్‌కర్నూలు డివిజనల్ అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమము జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ టి.నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నాగార్‌కర్నూలు ఆర్.డి.వో. ఆఫీసు ఆవరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ జి.నర్సయ్య చెట్లు నాటారు. ఆతర్వాత ఆర్.డి.ఓ. శ్రీ మల్లారెడ్డి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ టి. తిరుపతిరెడ్డి, నాగార్‌కర్నూలు యం.ఆర్.ఓ. శ్రీసాయులు, నాగార్‌కర్నూలు యం.డి.ఓ. శ్రీ బాల్‌రెడ్డి స్థానిక జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ విక్రమార్కు, ఐ.సి.డి. యస్. ప్రాజెక్టు ఆఫీసర్ ఇక్బాల్ కొల్లాపురం యం.ఆర్.ఓ. నర్సింహారావు తెలంగాణా టి.యస్.జి.ఓ. జిల్లా ప్రెసిడెంట్ శ్రీ నర్సింహులు అచ్చంపేట యం.ఆర్.ఓ. అమరుల్లాఖాన్, డి.యల్.పి.ఓ. నాగార్‌కర్నూలు శ్రీ మట్టయ్య, డివిజనల్ పంచాయతి ఆఫీసర్ శ్రీ గోపాల్‌రెడ్డి ఆర్.డి.వో. ఆఫీసు సూపరింటెండెంట్ శ్రీ రామేశ్వరశర్మ, బిజ్నాపల్లి యం.ఆర్.ఓ.యల్.యం.టి. బ్యాంక్ మేనేజర్ శ్రీ జంగారెడ్డి తదితరులు ఈ వనమహోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకై విజ్ఞప్తి

నాగార్‌కర్నూలు డివిజన్‌లోని గోపాలపేట మండలంలోని ఏరుల గ్రామంలో పెనకబడిన తరగతుల కాలనీలో దాదాపు 100 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం లేక బాధపడుతున్నారని విద్యుత్‌శాఖవారు ఆకాలనీలో స్తంభాలు నాటి ఇంతవరకు తీగగుంజి విద్యుత్ సరఫరా చేయటంలేదని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి డి.స్వామిరెడ్డి తెలిపారు.

గ్రామంలోని కరెంట్ తీగలు క్రిందికి వ్రేలాడుతున్నప్పటికి శ్రద్ధ వహించడం లేదని వీటిని సరిచేసి ప్రజలు ప్రమాదానికి గురికాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బి.సి. కాలనీకి విద్యుత్ సరఫరా సర్పంచ్ శ్రద్ధవహించి విద్యుత్ సరఫరాలకై సర్పంచ్ శ్రద్ధవహించి విద్యుతు సరఫరా చేయించాలని రికార్డులో ఉన్న తీగలను బాగుచేయించాలని ఆయన కోరారు.

## క్రీస్క్ కన్నుమూత

వియన్నా, జూలై 29:

ఆస్ట్రేలియా మాజీ ఛాన్సలర్ శ్రీ బ్రూనోక్రీస్క్ ఆదివారం చనిపోయారు. వీరివయస్సు 79 సంవత్సరాలు. గుండె జబ్బుతో ఆయన వారంక్రితం ఆస్పత్రిలో చేరి చికిత్సచేయించుకున్నారు. కానీ లాభంలేకపోయింది.

## సభలు-సమావేశాలు

### రైల్ నిలయం

ఆంధ్ర లలిత కళా సమితి, దక్షిణ మధ్య రైల్వే, ధ్యానధారణ సామ్రాట్ మిమిక్రీ శ్రీనివాసనే మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.

# నడుస్తున్న భారతం స్పష్టించిన సంచలనం

స్టాక్‌హోం, జూలై 29:

ఏదేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని అని పాటలు పాడుకున్న జాతి మనది. రత్నగర్భ, సంస్కృత సంప్రదాయాల కాణాచి అని దేశదేశాలలో పేరుపడిన దేశం మనది. ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న చరిత్రను చూసి విదేశాలవారు ముక్కున వేలేసుకుంటున్నారు.

పశ్చిమజర్మనీకి చెందిన లూయిస్ క్రోస్, పీటర్ క్రెట్స్ కామ్నార్‌లో జరిగిన ఒక వాస్తవగాథని చలనచిత్రంగా మలిచారు. అది టెలివిజన్‌లో ప్రసారమయింది. దానితో భారతదేశంలో అవాగరికత, అమానుషత్వం ఎంతగా రాజ్యమేలుతున్నాయో ఇక్కడి ప్రజలందరికీ కళ్ళకు కట్టినట్లయింది. వారికి కలిగిన జుగుప్సకి అంతులేదు.

కొత్తగా పెళ్ళయిన రాణీని అత్తింటివారు సజీవదహనం చేశారు. కామ్నార్‌లో గత ఏడాది అలక, గుడ్డీ పూనం అనే ముగ్గురు అక్కచెల్లెళ్ళు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే ఇక్కడ టెలివిజన్‌లో ప్రసారమైన డాక్యుమెంటరీ చిత్రకథాంశం.

భారతదేశంలోని సమకాలీన పరిస్థితులను వ్యాఖ్యాత వివరంగా తెలిపారు. "భారతదేశంలో చాలా చోట్ల మగవారిని అధికులుగాను, ఆడువారిని తక్కువవారుగాను చూస్తారు. ఆడువారికి రోగాలు, రొష్టులు వస్తే పెద్దగా పట్టించుకోరు. అక్కడ పెళ్ళిళ్ళు సంతలో బేరంలాగా జరుగుతాయి. ఆడువారి అభిప్రాయాలను వినకుండా మగ 'బ్రోకర్లు' అన్ని నిర్ణయాలూ చేసేస్తారు. పోలీసు వ్యవస్థలో అవినీతి, దారిద్ర్యం ఈ దురన్యాయాలకు కారణాలు" ఇలా వడిచింది ఆ వ్యాఖ్యానం.

భారతదేశం అంతటా ఇలాగే జరుగుతోందనడం అన్యాయము, వాస్తవ విరుద్ధమే అయినా చెరకు తీపిని చెరచడానికి చివరకు పుట్టిన పెన్ను చాలు గదా!

## తెలుగుదేశం జిల్లా సమావేశం

కరీంనగర్, జూలై 29:(నవవార్త)

జిల్లాస్థాయిలో తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశము ఆగస్టు అయిదవ తేదీ జరుగుతుందని జిల్లా అడ్‌హాక్ కమిటి కన్వీనర్ శ్రీ గంధ్ర వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారము నాడిక్కడ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు.

ఈ సమావేశములో అయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా నియమించిన జిల్లా అడ్‌హాక్ కమిటి సభ్యులు మండల అడ్‌హాక్ కమిటికి పేర్లను సూచిస్తారని, సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# 'గిరిజన సంక్షేమపథకాల కుంటినడక'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 29:

దేశంలో భూసంస్కరణచట్టాలు అమలుచేయాలనీ, హరిజన గిరిజనులపై జరిగే దాడులను అరికట్టాలనీ, పదిపేలలోపు సహకారరుణాలను రద్దుచేయాలనీ, అధికధరలను అదుపుచేయాలనీ కోరుతూ భారతీయ వ్యవసాయ కూలీ సంఘం దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి తెలిపారు.

దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా రాష్ట్రంలో ఆగస్టు 20 నాడు రాజీభవన్ ముందు, 30 నాడు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నా చేస్తామనీ ఆయన తెలిపారు. గ్రామీణ కూలీలకు సంక్షేమనిధికి ఏర్పాటు చేయాలనీ, ప్రత్యేక కార్మికశాఖని ఏర్పాటు చేసి పెన్షన్, మెటర్నిటీ అవకాశం, వ్యాయసహాయం, అందించాలనీ, వీటిని చట్టబద్ధం చేయటానికి వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఒక బిల్‌పాస్ చేయాలనీ శ్రీ యల్లమందారెడ్డి డిమాండ్ చేశారు.

దేశంలో ఎస్.సి.ఎస్.టి. లపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయనీ, గత సంవత్సరం 17 వేల అత్యాచారాలు జరిగినట్లు రికార్డు అయినాయనీ, ఇటీవల విషయంలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఆదేశించినా ఆచరణలో మాత్రం సాధ్యంకాలేదనీ ఆయన విచారం వ్యక్తం చేశారు.

నిత్యావసర వస్తువులయిన బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, నూనె తదితర ధరలు విపరీతంగా పెరగటంవల్ల సామాన్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనీ, గ్రామీణ పేదరైతులకు ఈ వస్తువులు చవుకధరలలో అందించాలనీ శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి కోరారు.

భూపరిమితి చట్టాన్ని సవరించాల్సిందిగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అతిర్పు పాటించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందనీ, ఎస్సీ గ్రామాల్లో మిగులు భూమినా ప్రకటించిన భూమిని ఇంతవరకూ పంపిణీ విషయంలో ఎలాంటి చర్యలూ చేపట్టలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పైగా పేదలకు అనుకూలంగా ఉన్న ఆకుపచ్చ రేషన్‌కార్డులను తొలగించి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు.

పై సమస్యలన్నింటినీ ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకై వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకూ తాము వ్యాప్త ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు శ్రీ యల్లమందారెడ్డి తెలిపారు.

# అసమ్మతికిఫుల్ స్టాప్

(1వ పేజీ తరువాయి)

కులకు శ్రీ భగత్ సలహా ఇచ్చినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వ విధానాలను మంత్రివర్గ సమావేశాలలోను, మరికొన్ని విధానాలు రూపొందించే ముందు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అమలు జరుపుతున్నారని శ్రీ భగత్ తనకు కలసిన నాయకులకు వివరించినట్లు తెలిసింది.

మంత్రివదవులకోసం, ప్రభుత్వరంగ సంస్థ వైర్మన్ల వదవులకోసం ప్రాకులాడవద్దని, పార్టీ పటిష్టానికి అవిరతకృషి చేసిన వారికీ, చిత్తశుద్ధితో పనిచేస్తున్నవారికీ సమర్థులైనవారికీ వదవులు తప్పకుండా లభిస్తాయని శ్రీ భగత్ వారికి తెలియచేసినట్లు తెలిసింది.

ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీ గత నవంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో వరాజయం పొందిన దృష్ట్యా కాంగ్రెస్(ఐ) అధిష్టానవర్గం ఈ రాష్ట్రాలలో పార్టీని పటిష్టం చేయడానికి తన దృష్టిని అంతా కేంద్రీకరించిందని, మధ్యంతర ఎన్నికలు ఏ సమయంలోనైనా ప్రకటించే అవకాశాలు ఉన్న దృష్ట్యా ఎన్నికలను ఎదుర్కొనడానికి సమాయత్తం కావాలని కేంద్రంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అందరు శాయశక్తులా కృషి చేయాలని శ్రీ భగత్ వారిని కోరినట్లు తెలిసింది.

### ముఖ్యమంత్రితో భగత్ చర్చలు

ఎ.ఐ.సి.సి(ఐ) ప్రధాన కార్యదర్శి నిన్న న్యూఢిల్లీకి వెళ్ళేముందు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కలసి వివిధ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది.

జిల్లాలవారీగా ఎమ్మెల్యేలతోను, పార్లమెంటుసభ్యులతోను చర్చించిన విషయాలను శ్రీ భగత్ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి వివరించినట్లు తెలిసింది.

రాష్ట్ర మంత్రివర్గాన్ని రెండవ దఫా విస్తరించడానికి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అదిష్టానవర్గం అధికారం, స్వేచ్ఛ ఇచ్చినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ ఎవరెవరిని మంత్రివర్గంలో తీసుకుంటున్నది ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ భగత్‌కు వివరించినట్లు తెలిసింది.

మంత్రివర్గాన్ని మూడు దఫాలుగా విస్తరిస్తామని మూడవదఫా విస్తరణలో పునరుద్ధరించే శాసనమండలి నుంచి మరికొందరిని మంత్రివర్గంలో తీసుకుంటానని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ భగత్‌కు తెలిపినట్లు తెలిసింది.

రెండవదఫా మంత్రివర్గ విస్తరణకు ముందు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఢిల్లీ వెళ్ళి పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో చర్చించనున్నట్లు తెలిసింది.

# మంగోలియా గడ్డమీద స్వేచ్ఛా ఎన్నికలు

ఉలన్‌బతర్, జూలై 29:

సోవియట్ కూటమిదేశాలలో ప్రజాస్వామ్య సంస్కరణలు సమగ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా మంగోలియాలో కూడా ప్రథమంగా బహుళరాజకీయ పార్టీలు పాల్గొనే స్వేచ్ఛా ఎన్నికలు ఆదివారం జరిగాయి.

ఉలన్‌బతర్‌లో నగరంలోని ఉన్నతపాఠశాలలో పోలింగు అధికారులు ఖాళీగా ఉన్న బ్యాలెట్ పెట్టెలను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో విప్పిచూపెట్టి సీలుచేశారు.

మంగోలియా ప్రజలు తమ సాంప్రదాయదుస్తులతో ఆనందోత్సాహాలతో ఉదయం ఏడుగంటలకే పోలింగు కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఓటర్లలిస్టులో ఒక్కొక్కరి పేరు లిస్టులో ఉన్నది, లేనిది పరిశీలించి ఓటింగుకు అనుమతిస్తున్నారు.

ఓటింగు చాలా సక్రమంగా ప్రారంభమై, కొనసాగుతుందని, ప్రధాన ప్రతిపక్షమైన మంగోలియన్ డెమొక్రటిక్ పార్టీ నాయకులు అమర్‌బయాన్ గొలంచెప్పారు. ఆ పార్టీ తరవున ఆయన పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. 19 దేశాల నుండి కూడా పరిశీలకులు మంగోలియావచ్చారు.

అధికారంలో ఉన్న కమ్యూనిస్టులు మంగోలియన్ పీపుల్స్‌రివల్యూషనరీ పార్టీగా వ్యవహరిస్తున్నారు. 1921 నుండి మంగోలియాలో కమ్యూనిస్టులే ఏకఛత్రాధిపత్యం చెలాయిస్తున్నారు.

జాతీయ సభలో ఉన్న 430 సీట్లను తాము దక్కించుకోగలమని కమ్యూనిస్టులు ధీమాతో ఉన్నారు.

ప్రాంతీయ, స్థానిక పాలనావిభాగాలకు కూడా ఓటర్లు అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉన్నది.

గత శీతాకాలంలో రాజకీయ, ఆర్థిక సంస్కరణలకోరుతూ మంగోలియా ప్రజలందరూ బహ్మాండమైన ప్రదర్శనలు నిర్వహించడంతో కమ్యూనిస్టులకు ఈ స్వేచ్ఛావూరిత ఎన్నికలు నిర్వహించక తప్పేందికాదు.

# 'గిరిజన సంక్షేమ పథకాల కుంటినడక'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 29:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజన ప్రాంతాలలో గిరిజన సంక్షేమం పథకాల అమలు కుంటుబడిందనీ, ఈ పథకాల అమలువల్ల ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదని తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్.బి. దుక్కు ఆరోపించారు.

ఈరోజు తెలుగుదేశం లెజిస్లేచర్ కార్యాలయంలో కొందరు విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన ఉపప్రణాళిక క్రింద ఈ ఏడాది 65 కోట్ల రూపాయలమేరకు నిధులు ఇచ్చినప్పటికీ ఈ నిధులు ఏ పథకానికి ఎంత ఖర్చు చేస్తున్నది ప్రభుత్వం తేటాయింపులతో కూడిన వివరాలు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆయన అన్నారు.

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గిరిజన ప్రాంతాలకు స్వయంగా తరలివెళ్ళి అధికారులతో చర్చించి వారికి అవసరమైన పథకాలను రూపొందించి పటిష్టంగా అమలు జరిపారనీ, అప్పటి కార్యక్రమాలకు ప్రస్తుత ప్రభుత్వం విడులమ నెమకూర్చడంలేదనీ అందువల్ల గిరిజన సంక్షేమపథకాలు నిలిచిపోజూస్తాయని శ్రీ దుక్కు అన్నారు.

గిరిజన సమగ్రాభివృద్ధి సంస్థ పథకాలకూడా సక్రమంగా అమలు జరగడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విషయం పట్టించుకోకుండా కోట్ల రూపాయలు తేటాయించినట్లు చెప్పుకుని ముఖం తుడుచుకుంటే వైఖరిని అవలంబిస్తున్నదని ఆయన చెప్పారు.

గిరిజన సమగ్రాభివృద్ధిసంస్థ ఎడ్లులకొనుగోలుకు గిరిజనులకు సరఫరా చేసే మూడువేల రూపాయల విలువగల ఎద్దులను ఇవ్వకుండా కేవలం వేయిరూపాయలు విలువగల చిన్న కోడెదూడలను ఇస్తున్నారనీ, అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

గిరిజనులు అధికంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు గత ఆరునెలలుగా పూర్తిగా స్తంభించాయని ఆయన చెప్పారు.

గిరిజన ప్రాంతాలలో పోతున్న మలేరియా వ్యాధిని అరికట్టడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదని ఆయన తెలిపారు.

ఖమ్మం జిల్లాలో మలేరియా జ్వరంవల్ల 150 మంది, విశాఖపట్నం జిల్లాలో 5 మంది మృతి చెందారని ఈ వ్యాధి ఉధృతి ఎక్కువగా ఉన్నదని ఆయన తెలిపారు.

# పంజాబ్ ఎన్నికలు తథ్యం

(1వ పేజీ తరువాయి)

నన్నాపోలు ప్రారంభించాయి.

కేంద్రంలో అధికారంలో వున్న జనతాదల్‌కు పంజాబ్‌లో అమరవర్గం అంటూ ఏదీలేదనే చెప్పాలి. విదేశాంగమంత్రి శ్రీ గుజ్రాల్ పంజాబ్‌మంచే ఎన్నికైనా ఆ గెలుపు జనతాదల్‌దని చెప్పటంకన్నా మాన్ వర్గపుమద్దతుదని చెప్పటం సముచితంగా వుంటుంది. ఎన్నికలలోవున, అంటే నవంబర్‌లోగా పార్టీని నిర్మించటం సాధ్యంకాదు కాబట్టి, ఎవరు గెలిస్తే వారితో మైత్రి పాటించేందుకు వీలుగా జనతాదల్ పంజాబ్ ఎన్నికల్లో ప్రస్తుతానికి విశేషాసక్తి కనపరచకపోవచ్చు.

ఎన్నికలు ప్రకటిస్తే టెర్రరిస్టులపైకి ఎలా వుంటుందనేది ఇంకా ఒక పెద్ద ప్రశ్నగానే వుండిపోయింది. ఎన్నికలకు సిద్ధపడుతున్న పార్టీలలో ఏ ఒక్కదానికీ టెర్రరిస్టులపై వలుకుబడిలేదు. అలాగే టెర్రరిస్టులకు ఏ పార్టీపైనా అభిమానంలేదనే చెప్పాలి. టెర్రరిస్టులకు సంఖ్యాబలం తక్కువేకావచ్చు. కాని మందుగుండు బలం జాస్తి. టెర్రరిస్టులను అభిమానించే వారు తక్కువే కావచ్చు. అయితే వారంటే భయపడేవారు అధికం. ప్రజలలో ఈ భయభావాన్ని తొలగించి టెర్రరిస్టులను వికాకులను చేయటం, ఆ తరువాత నిర్మూలనం చేయటం జరిగితేకాని ఎన్నికలు వ్యాయంగా జరుగవు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించవు. ఈ విషయంలో ప్రభుత్వం, ఎన్నికలలో పాల్గొనే అన్ని పక్షాలూ కలిసికట్టుగా ఏకోన్ముఖంగా వ్యవహరిస్తేగాని సత్ఫలితాలు సాధించటం సాధ్యంకాదు. నవంబర్‌లోవున టెర్రరిజం వదుము విరగ్గొట్టడంలో ప్రభుత్వం విఫలమైతే ఎన్నికల్లో తుపాకులే విజయం సాధించవచ్చు. ఆ తరువాత "ప్రజాస్వామ్య పద్ధతి"లో ఏర్పడిన శాసనసభ ఖలిస్తాన్ తీర్మానాన్ని ఆమోదిస్తే ఏంచేయాలి.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీలు తమకు ఇష్టం వున్నా లేకపోయినా టెర్రరిస్టుల అడుగులకు మడుగులొత్తుతున్నారు కదా. సిక్కులకు పరమపవిత్రమైన స్వర్ణదేవాలయం టెర్రరిస్టుల ఆయుధాగారంగా మారినప్పుడు ఈ కమిటీ పెదవిమెదపలేకపోయింది కదా. స్వర్ణాలయ ప్రాంగణాన్ని టెర్రరిస్టులు ఎన్ని నాత్యలు చేసినా ఏమీ అనలేకపోయిందికదా.

పంజాబ్‌లో ఎన్నికలు ప్రభుత్వమూ, ప్రభుత్వ యంత్రాంగమూ ఇలాంటి కమిటీ సభ్యులచేతుల్లోకి పోతే కేంద్రప్రభుత్వం ఏంచేస్తుంది.

పరిస్థితి చక్కబడేవరకూ ఎన్నికలు జరిపించవద్దని బి.జె.పి. అనటానికి కారణం ఇదే. అయితే ఎంతకాలమని ఎన్నికలను వాయిదా వేయటం. ఎన్నికలు జరిగి ప్రజాప్రభుత్వం ఏర్పడితే టెర్రరిజం అణిచివేతలో స్థానికులకు ప్రమేయం కల్పించవచ్చని జనతాదల్ ఆశాభావం. నిజమే స్థానికుల సహకారంలేనిదే ఏ టెర్రరిస్ట్ ఉద్యమాన్నీ అణచివేయటం ఎవరికైనా సాధ్యంకాదు.

వెళ్ళి కుదిరితేకాని పిచ్చికుదరదు, పిచ్చి కుదరనిదే పెళ్ళి కుదరదు అన్నస్థాయిని చేరుకున్న ఈ సమస్యకు పరిష్కారం స్థానికుల చేతుల్లోనే వుంది.

# తొక్కిసలాటలో ఆరుగురుమృతి

జైపూర్, జూలై 29:

అజ్మీర్‌లోని ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ దర్గాలో ఆదివారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు అంధులతో సహా ఆరుగురు మరణించారు. పెక్కుమంది గాయపడ్డారు. ఇప్పటివరకు అయిదు మృతదేహాలను గుర్తించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లికి చెందిన అఫ్సర్ హుస్సేన్, మహమ్మద్‌కాసిమ్‌లు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయాయి. నలుగురిని అపస్మారక స్థితిలో ఆస్పత్రిలో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. సహాయ కార్యక్రమాల పర్యవేక్షణకు హోం మంత్రి సంపత్‌రావు, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎం.ఎల్. కలి అజ్మీర్‌కు హుటాహుటిన వెళ్లినట్లు ముఖ్యమంత్రి భైరాన్‌సింగ్ షెఖావత్ తెలిపారు.

మొయినుద్దీన్ చిస్తీ సమాధివద్ద భక్తులు ప్రార్థనలు జరిపేందుకు వీలుగా దర్గా తలుపులు ఉదయం తెరిచినవుడు ఈ తొక్కిసలాట జరిగిందని పోలీసులు తెలిపారు. దర్గా ఆవరణలోనే వున్న అక్బరీ మసీదునుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కదిలిరావడంతో దర్గా గేట్లవద్ద ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట జరిగింది.

# సినిమా ముచ్చట్లు

## అన్న-తమ్ముడు

ఎస్టేట్లు, జమీందారీలు ఏనాడో తుడిచిపెట్టుకుపోయినా ఇంకా మన చిత్ర నిర్మాతలు అవే ప్రధాన ఇతివృత్తంగా ఆ కుటుంబాల కథలే తెరపై చూపిస్తున్నారు. తాపడ చిత్రాలలో బావమరదులవలెనే సన్నిహిత బంధువులు ఎస్టేట్ యజమాని ఇంట్లో మకాం చేసి ఆస్తి స్వాహా చేయడానికి వారసులను మట్టు పెట్టడానికి కుటిల యత్నాలు చేయడం ఇలాటి కథా చిత్రాలు ఇంకా చూడవలసి వస్తున్నవి. మారిన, మారుతున్న సమాజాన్ని దేశ కాల పరిస్థితులను అవగాహన చేసుకోదలచని నిర్మాతలు కొందరు చిత్రాలు తీస్తున్నారు.

పద్మాలయ క్రియేటివ్స్ పతాకంపై తీసిన 'అన్న-తమ్ముడు' ఒక ఎస్టేట్ యజమాని వాసుదేవ ప్రసాద్ కుమారుడు విమానప్రమాదంలో మరణిస్తాడు. మనుమలు ఇద్దరు ఆ సంపదలకోసం చెరో మూల చిక్కుకు పోయారు. పెద్దవాడు, కృష్ణప్రసాద్ పదేండ్లు గడిచాక ఒక సి.బి.ఐ. అధికారిగా వస్తాడు. చిన్నవాడు మురళి ఒక దగా కోరుతో కలసి జనాన్ని మోసగిస్తూ రకరకాల వ్యాపారాలు సాగిస్తూ వుంటాడు. పదేండ్లు పూర్తయిన మరుక్షణమే రెండోవాడు రాజావారి దివ్యభవనంలో అడుగుపెడతాడని కుటుంబ పురోహితుడు చెప్పిన జోస్యం వలించినందుకు వాసుదేవ ప్రసాద్ కోడలు రాజేశ్వరి ఉప్పొంగిపోతుంది. అక్షరాలా జోస్యం వలించి మురళి తన శిష్యునితో కలసి అనుకోని పరిస్థితులలో కరుగుడు పట్టి పడతాడు.

ఘటనపై పుట్టుపూర్వోత్తరాలు ఆధారంగా తొలుకునే గుర్తిస్తుంది రాజేశ్వరి. ఆ వారసుని పాతమూర్తి తన అక్రమ వ్యాపారాలు సాగించి ఆస్తి కాజేయాలని ప్రయత్నాలు సాగిస్తాడు. ఆమెకు వరుసకు అన్న అయిన యుగంధర్.

కాని ఇద్దరు హీరోలు 'అన్నదమ్ములు' సాగనిస్తారా? అందులోను వారసులూ కూడా. వారికి ఒక హీరోయిన్ తోడవుతుంది. అంతా కలసి యుగంధర్‌ను, అతని మురాసు పోలీసులకు ఎలా పట్టిస్తారో తెరపై చూస్తే తెలుస్తుంది.

కృష్ణ, మహేష్, ప్రభాకరరెడ్డి, సోమయాజులు, కె.ఆర్.విజయ, గౌతమి, తదితరులు నటించారు. పైటింగ్ హీరోగా మహేష్‌కు మంచి భవిష్యత్ వుంటుందని ఆశించవచ్చు. పైట్స్ తీరుగా వున్నాయి. సంగీతం ఆశించిన స్థాయిలో లేదు.

కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నిర్మాతలు పద్మావతి, మంజుల. ఇంటవనగాలలో ఈ చిత్రం సంధ్య 70, గంగ 70, శ్రీరమణ, నవరంగ్, సత్యం, అంజలి థియేటర్లలో విడుదలయింది. వంపిణీ దిప్తి పిక్చర్స్ (డి.తె.ఎం.)

## "అల్లుడుగారు"తొలి షెడ్యూల్

వలస చిత్ర నిర్మాణానికి ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు ప్రభుత్వం కల్పించడంలేదని నటుడు, నిర్మాత మోహన్‌బాబు 27వ జరిగిన గోష్ఠిలో తమ సంతృప్తి ప్రకటించారు.

"అల్లుడుగారు" చిత్రం షూటింగ్ మూడొంతులు పూర్తయిందని చెప్పారు. అనుకున్న గడువుకు రెండు రోజులు ముందుగానే తొలి షెడ్యూలు ముగిసినట్లు తెలిపారు. మద్రాసు నుంచి అందరం రైలులోనే ఇక్కడకు వచ్చి షూటింగ్ చేసుకుంటున్నామన్నారు.

కర్నాటకలో ఎక్కడ షూటింగ్ చేసుకున్నా రూ. 100 మాత్రమే వసూలు చేస్తారని ఆ సౌకర్యం ఇక్కడకూడా కల్పించాలని సూచించారు. మద్రాసు నుంచి వచ్చిన చిత్ర పరిశ్రమ తిరిగి మద్రాసుకే తరలి వెడుతున్నట్లు సాగుతున్న ప్రచారం నిరాధారమని, కొందరు అసూయాపరులు ఆ విధంగా పుకార్లు లేపారని చెప్పారు.

రెండవ షెడ్యూలు షూటింగ్ హార్స్ లీజెస్, తలకోన, తిరుపతిలో చేస్తామన్నారు.

## సినిమా సినిమా సినిమా

## "కొండవీటి శివ"గా అర్జున్

'చిన్నారి దేవత' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన తుమద కృష్ణుడు రాజానాయుడు దర్శకత్వంలో అర్జున్ కథానాయకుడిగా కె.ఆర్.పి ప్రొడక్షన్స్ పతాకంపై తయారయిన "కొండవీటి శివ" డబ్బింగ్ కార్యక్రమాలు జులైలో జరిగాయి. అర్జున్, రఘువరన్, రంజని, వాణిశ్వనాథ్, బి. సరోజాదేవి, మాధురి, జయగణేష్, అనంత్‌రాజ్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి బాంబే ఫైట్‌మాస్టర్ విక్రమ్ ధర్మ ఫైట్స్ ప్రత్యేక ఆకర్షణ.

డి.కె. రెడ్డి సమర్పిస్తున్న ఈ చిత్రానికి విజయసత్యం, సెల్వరాజ్, చంద్రబోస్, ఆర్. విరల్, బి. నాగరాజన్, విక్రమ్‌ధర్మ, నాగరాజన్, సుందరం సాంకేతిక సారథులు.

దర్శకత్వం: రాజానాయుడు
నిర్మాత: కొ్యలమూడి రాము.

## "పాంచాలి ప్రతీకారం"

అరుణం, పోలీస్ అధికారి, కర్తవ్యం చిత్రాల తర్వాత పోలీస్ ఆఫీసర్ ప్రధాన పాత్రగా వస్తున్న మరో వైవిధ్య చిత్రం పాంచాలి ప్రతీకారం. హిట్ చిత్రాల లిస్ట్‌లో చేరిన "జక్కీ భూపతి"లో డింపుల్ కపాడియా పోషించిన పోలీస్ ఆఫీసర్ పాత్రను గ్లామర్ క్వీన్ రాధ పోషించింది ఈ "పాంచాలి ప్రతీకారం"లో.

పోలీస్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్, పర్పస్‌ఫుల్ పాత్రలో ఎంతో ఇష్టపడి రాధ నటిస్తున్న ఈ భారీ చిత్రంలో చరణ్‌రాజ్, శరత్‌బాబు, శ్రీవిద్య, రేఖ, రాజశేఖర్, మాస్టర్, కెప్టెన్‌రాజు, అరవింద్‌రాజ్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. సీతాలక్ష్మి అర్ట్ పిక్చర్స్ పతాకంపై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి రాజశ్రీ, వాణ్యా, కన్నా, కేశవన్ ఛాయాగ్రాహకులు పనిచేస్తున్నారు.

దర్శకత్వం: పి.వి.రాజేంద్రప్రసాద్
నిర్మాతలు: ఆర్. పద్మనాభం
చిత్రా, రాము, సమర్పణ, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: చిత్రాలక్ష్మణ్.

-బి.ఎ. రాజు.

## 'ఉదయం'పై క్రిమినల్ అప్పీలు కొట్టివేత

(లీగల్‌కరస్పాండెంట్)

హైదరాబాదు, జూలై 29:

'ఉదయం'దినపత్రిక నిర్వాహకులు ప్రచురణకర్తపై పరువునష్టం కేసులో ప్రభుత్వం దాఖలుచేసుకున్న క్రిమినల్ అప్పీలును హైకోర్టు కొట్టివేసింది. ఎడిటర్ సంపాదకులు శ్రీ ఎ.వి.కె. ప్రసాద్‌పై ఆరోపణం పత్రికలలోనే వ్యాసంచేసారన్న శ్రీ ఎం.రంగారెడ్డి తీర్పునిచ్చారు.

మెట్రోపాలిటన్ సెషన్స్‌న్యాయమూర్తి ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.

లంచాలుపుచ్చుకున్న కారణ అధికారులు ఒక సీనియర్ ఎ.సి.ఎస్.-ఎల్.టి.సి. అధికారి నివాసంపై దాడిచేసి లెక్కలేనంత సొమ్ము స్వాధీనం చేసుకున్నారని ఈ దినపత్రిక ఒక వార్త ప్రచురించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్త ఆర్.టి.సి.మేనేజింగ్‌డైరెక్టర్ శ్రీ రామమోహనరావును వివరణ కోరింది. ఈ వివరణ సంతృప్తికరంగా లేదని ప్రభుత్వం పరువునష్టం దావా వేసింది. కాని సెషన్సుజడ్జి ప్రభుత్వాదానను త్రోసివుచ్చుతూ తీర్పు చెప్పారు.

## నృత్య కళాశాలలు: మంత్రి ఆకస్మిక తనిఖీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29:

రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీమతి గీతారెడ్డి బుధవారం నాడు నగరంలోని ప్రభుత్వ త్యాగరాజ సంగీత, నృత్య కళాశాల, శ్రీ భక్తరామదాసు సంగీత నృత్య కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతికశాఖ అధ్వర్యంలోని పది సంగీతనృత్యసంస్థలలో సంగీత, నృత్య, వాయిద్య శిక్షణతో ఒక కోటి రూపాయలను ప్రస్తుత సంవత్సరంలో కేటాయించినట్లు తెలిపారు.

బాలబాలికలలో చిన్నతనం నుండే సంగీత, నృత్యాలపట్ల ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించాలనీ, అప్పుడే వారు కళాకారులుగా రూపొందగలరనీ శ్రీమతి గీతారెడ్డి అన్నారు.

## సాయిబాబాసంస్థాన్‌పై ఆరోపణలు అబద్ధం

హైదరాబాద్, జూలై 29:

దిల్‌సుఖ్‌నగర్‌లో శ్రీ షిరిడీసాయిబాబా సంస్థాన్ యాజమాన్యం అందులో పనిచేసే సిబ్బందివల్ల నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నదని విమర్శిస్తూ 22వ తేదీ ఆదివారంనాడు ఎల్.బి.నగర్ కౌన్సిలర్లు చేసిన ఆరోపణను శ్రీ కృష్ణానగర్ సంక్షేమ సంఘం ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

వేల సంఖ్యలో నగరంలోని సాయిభక్తులను ఆకర్షిస్తున్న ఈ మందిరంపై వారు చేసిన ఆరోపణను సంఘం తీవ్రంగా గర్హిస్తూ రాజకీయ నాయకులు పవిత్ర స్థలాలైన మందిరాలకు 'రాజకీయ' రంగు పులమవద్దనీ, తమను నాయకులుగా ఎన్నుకున్న స్థానిక ప్రజలకు సేవ చేయడంలో విఫలమౌతున్నామన్న నిజాన్ని గుర్తించి వార్డుల అభివృద్ధికి పాటుపడితే బాగుంటుందని సంఘం అధ్యక్షుడు శ్రీ అప్పారావు వారికి సలహా ఇచ్చారు.

ఇకనైనా ఇలా అసత్యపు ప్రకటనలతో పత్రికలకెక్కకుండా మందిరం అభివృద్ధి కృషిలో తమవంతు సహకారాలందించాలని ఆయన వారిని కోరారు.

## సిటిజెన్సు కమిటికి బి.ఎన్.రెడ్డి అభినందనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి గురువారం నాడు తనకు జరిగిన పౌర సన్మానంలో 90 నిముషాలపాటు ప్రసంగించి ఆయన ఆరోగ్యంపై ప్రజలకుగల అనుమానాన్ని తొలగించారని పార్లమెంటు సభ్యుడు శ్రీ బి.ఎన్. రెడ్డి అన్నారు. శ్రీ చెన్నారెడ్డి సన్మానసభను జయప్రదంగా నిర్వహించిన సిటిజన్స్ కమిటి చైర్మన్ శ్రీ వెంకటస్వామి తదితరులను ఆయన అభినందించారు.

## బాట్లింగ్ యూనిట్ల కార్మికుల హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29:

బాట్లింగ్ యూనిట్లలో పనిచేస్తున్న క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీలిస్తూ వస్తున్నా ఇంతవరకు తమ సమస్య పరిష్కృతం కాలేదని, దీనికి నిరసనగా యూనిట్లలో పనిచేస్తున్న వెయ్యి మంది కార్మికులు ఆందోళన చేపట్టనున్నారని ఆంధ్రప్రదేశ్ బ్రేవరేజెస్ కార్పొరేషన్ కార్మికులు, ఉద్యోగుల సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ బి.బాలరాజు ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. 500 కోట్ల రూపాయల భారీమొత్తాలలో లాభాలు ఆర్జించిపెడుతున్న శ్రమజీవులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తమ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఆగస్టు మొదటితేదీనుండి పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## పాలేరువంతెనతో పాట్లు తప్పుతాయి

పాలేరునది పైభాగంలో ఉన్న సూర్యాపేట నియోజకవర్గం మూడు గ్రామాల ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందిని తొలగించేందుకు పాలేరు వంతెన నిర్మాణానికి 30 లక్షల అంచనా వేయించి ప్రభుత్వానికి పంపామని సూర్యాపేట నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ ఎ.సుదర్శన్ తెలిపారు. ఈ వంతెన నిర్మాణం జరిగితే ఈ గ్రామాల ప్రజలు అనేక తండాల నివాసులకు సూర్యాపేట రావడానికి 25 కిలోమీటర్ల అదనపు ప్రయాణం తగ్గుతుందని చెప్పారు. సూర్యాపేట-అశ్వారావుపేట రోడ్డును వెడల్పు చేయాలని ప్రస్తుతం ఇరుకుగా ఉన్నందువల్ల ప్రమాదాలు బాగా జరుగుతున్నాయని తెలిపారు. జరాజిపల్లి-రెడ్డిపల్లెరోడ్డులో కల్వర్టుల నిర్మాణం జరగాలని, ఇవి లేక పోవడంవల్ల వర్షాకాలంలో ఇబ్బందులెదురవుతున్నాయని చెప్పారు.

దోసపాడు లిఫ్ట్‌ఇరిగేషన్ పథకం నీరు లేక ఇచ్చర్లు కుంటుపడిందని, దానిని శీఘ్రంగా అమలు చేయాలని కోరారు. ఇదే విధంగా అన్నారం, లింగాలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రారంభించాలని సూర్యాపేటలోని 132 కె.వి.సబ్‌స్టేషన్‌ను 220 కె.వి.సబ్‌స్టేషన్‌గా మార్చేందని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. వ్యాపారపరంగానూ, జనాభావరంగాను అభివృద్ధి చెందిన సూర్యాపేటలో పి.జి. కోర్సులను ప్రారంభించాలని కోరామని చెప్పారు. నియోజకవర్గంలోని సుమారు 40 గ్రామాలకు ఇప్పటికీ విద్యుద్దీకరణ జరగలేదని, అందుకోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసానని చెప్పారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రికి 2 లక్షల రూపాయల విరాళంను అందజేస్తున్న ఎ.సర్కార్

## ముఖ్యమంత్రినిధికి మోటార్ ఇండస్ట్రీస్ విరాళం 2 లక్షలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29:

ముఖ్యమంత్రి తుపాను సహాయనిధికి నాను మోటారు ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఎ.సర్కార్ రాష్ట్రరవాణాశాఖ మంత్రి శ్రీ జి.వి.సుధాకర్‌రావుకు రెండులక్షల రూపాయల డిమాండ్ డ్రాఫ్టును అందజేశారు.

తుపాను సహాయనిధికి మోటారు ఇండస్ట్రీస్ కంపెనీ ముందుకువచ్చి విరాళం అందించడంవల్ల మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ చొరవతో ఈ విరాళాలు సేకరించినట్లు ఆ సంస్థ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామంతపూరులో పార్కుస్థలం ఆక్రమణ

ఉప్పల్, జూలై 29:

రామంతపురం 22 వ వార్డులోగల కామాక్షిపురం ప్రాంతంలోని 2200 చ. గజాలపార్కుస్థలాన్ని కొంత మంది స్వార్థపరులు ఆక్రమించుకుంటున్నారని, ఈమధ్యలో రెండులారీల కంకర రాళ్ళను ఒక వారం రోజుల క్రిందట వేసారని, ఏ సమయంలోనైనా ఈ పార్కు స్థలంలో అక్రమంగా భవన నిర్మాణాలు చేపట్టడానికి తీవ్ర ప్రయత్నాలు భూ ఆక్రమణదారులు చేయగలరని కామాక్షిపురం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.

ఉప్పల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి మున్సిపల్ అధికారులు ఒప్పుకున్నారని, కాని ఈరోజు వరకు మున్సిపల్ పార్కుగా వరిగణించినప్పటికీ భూ ఆక్రమణదారులతో కుమ్మక్కై ఈ పార్కు స్థలంలో భవన నిర్మాణాలకు అధికారులు తలఒగ్గినట్టు తెల్సిందని ఆయన అధికారుల తీరును తీవ్రంగా విమర్శించారు.

22వ వార్డు కౌన్సిలర్ శ్రీ పి.రామచంద్రయ్య ఈ పార్కుస్థలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక పోతున్నారని, ఇప్పటికైనా కౌన్సిలర్ ఉప్పల్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసికెళ్ళి చైర్మన్‌తో ఆదేశాలు జారీ చేయించాలని శ్రీ బుచ్చిరెడ్డి కోరారు.

ఉప్పల్ మున్సిపల్ అధికారులు చొరవ చూపవట్టయితే ఈ పార్కు కాపాడుకోవడానికి మున్సిపల్ అధికారుల అనుమతితో బట్టబయలు చేయగలమని హెచ్చరించారు.

## వృద్ధకళాకారులకుసహాయం

హైదరాబాదు, జూలై 28:

ఆర్థికంగా ఇబ్బందులనెదుర్కొంటూ జీవయాత్రసాగిస్తున్న వృద్ధకళాకారులు, సాహితీవేత్తలు ఆర్థికసహాయాన్ని పొందవచ్చని సాంస్కృతిక వ్యవహారాలశాఖ డైరెక్టరు శ్రీ సి.వి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. 58 ఏండ్ల వయసునిండినవారు సాలుసరి ఆదాయం రు. 4800 మించని షరతులో దరఖాస్తులు పెట్టుకోవచ్చు.

అంతర్జాతీయ రెగెట్టా సిల్వర్‌ప్లేట్ విభాగంలో వరుసగా మూడు రేసులు గెలుపొందిన గ్లెథిల్

## విద్యుత్‌రంగ అభివృద్ధికి ప్రైవేట్ పెట్టుబడులు

కలకత్తా, జూలై 29:

తమ రాష్ట్రంలో అదనంగా ఒకటేమెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రైవేట్ పెట్టుబడిని ఆహ్వానిస్తున్నామని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లలూప్రసాద్‌యాదవ్ శనివారం నాడు ఇక్కడ చెప్పారు.

విద్యుత్‌రంగంలో అభివృద్ధి సాధించాలంటే ప్రైవేట్ పెట్టుబడి లేకుండా సాధ్యంకాదని ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు నచ్చచెప్పామని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, భారత చాంబర్ ఆఫ్‌కామర్స్ ప్రతినిధులతో జరిగిన చర్చలలో వెల్లడించారు.

విద్యుత్ అదనంగా ఉత్పత్తి జరగాలంటే కేవలం పబ్లిక్‌రంగం మీదనే ఎక్కువకాలం ఆధారపడలేమని ఆయన తెలిపారు.

## నంద్యాలలో వ్యక్తి హత్య

నంద్యాల, జూలై 29:

నంద్యాలపట్టణంలో బుధవారంనాడు జరిగిన మర్కణసంఘటనలో నంద్యాల వాస్తవ్యుడు రాజు అనే వ్యక్తి తీవ్రగాయాలతో మృతి చెందాడు. ఇతనితోపాటు ఇతని తండ్రి బండి పెద్దనుబ్బారాయుడనే వ్యక్తికూడా గాయపడ్డాడు. దాడికి పూనుకున్న మల్లికార్జున్ అనే వ్యక్తి తండ్రికొడుకులను వారి ఇంటివద్దే కత్తితో పొడిచి పారిపోయినట్లు. పోలీసులు తెలిపారు. నంద్యాల ఎస్.ఐ. శ్రీ కొండారెడ్డి, కేసు దర్యాప్తుచేస్తున్నారు. పాతకక్షలకారణంగా ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు.

## పేదరైతులపై చంద్రవర్గం దాడికి సి.పి.ఎం.ఖండన

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29:

వరంగల్ జిల్లా భూనావూర్ మండలం, అశోకనగరం గ్రామంలో ఈనెల 18న చంద్రపుల్లారెడ్డి వర్గానికి చెందిన "రామదళం" స్థానిక పైరవీకారుతో కుమ్మక్కై పేదరైతులపై దాడికి పాల్పడటాన్ని సి.పి.ఐ.(ఎం) శాసనసభాపక్షనాయకుడు శ్రీ బి.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ సంఘం ప్రధానకార్యదర్శి, ఎం.ఎల్.ఎ. శ్రీ పాతూరు రామయ్య ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

గత 15 ఏళ్ళుగా పారిజన, గిరిజనులైన 600 కుటుంబాలవారు ప్రభుత్వభూమిని దున్నుకుంటున్నారనీ, ఆ భూమిని స్వాధీనంచేసుకోవడానికై స్థానిక పైరవీకారు నాజీనాయక్ పేదరైతులను గత కొన్నేళ్ళుగా హింసిస్తున్నాడని వారు ఆరోపించారు. ఈ విషయంపై తాము ప్రభుత్వానికి గురువారంనాడు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించామనీ, పేదలకు రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరామని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

మెడ్విన్ ఆసుపత్రిలో ఇటీవల ప్రజాటెలిఫోన్‌బూత్‌ను ప్రారంభించిన మెడ్విన్ డైరెక్టర్ డా.వి.రమేష్‌బాబు, వికలాంగురాలు కుమారి పి.శారదక్క ఈ టెలిఫోన్‌బూత్‌ను ఉపాధిగా కేటాయించారు.

## బాలికల ఐ.టి.ఐ.ల అభివృద్ధికి రు.3 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29:

రాష్ట్రంలో మూడు బాలికల ఐ.టి.ఐ. లను అభివృద్ధి పరిచేందుకు ప్రపంచ బ్యాంకు రు. 3కోట్ల సహాయాన్ని మంజూరుచేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఇవాళ ఒక ఉత్తర్వును కూడ జారీచేసింది. కార్మిక ఉపాధి కల్పనాశాఖ మంత్రి శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ "ఆంధ్రపత్రిక"ప్రతినిధితో మాట్లాడుతూ పైవిషయాన్ని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, చిత్తూరు జిల్లాలోని కార్వేటినగర్, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం బాలికల ఐ.టి.ఐ. అభివృద్ధి కోసం ఈ మొత్తంలోనుంచి కోటిరూపాయల చొప్పున కేటాయిస్తామని శ్రీ చిత్తరంజన్ వివరించారు. ఈ ఏడాది కొత్త ఐ.టి.ఐ. లను నెలకొల్పేయోచన ప్రభుత్వానికి లేదని, పాతవాటినే అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ఎవరైనా ప్రైవేటు ఐ.టి.ఐ. లను నెలకొల్పటానికి ముందుకొస్తే ముఖ్యమంత్రితో చర్చించి అనుమతి మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

ఇదిఇలావుండగా రు. 48.47 లక్షల ఖర్చుతో సెప్టెంబర్ నెలాఖరునాటికి రాష్ట్రంలోని పదమూడు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలను కంప్యూటరైజ్ చేయనున్నామని మంత్రి తెలిపారు. కరీంనగర్, హైదరాబాదు, (ఎస్.సి.-ఎస్.టి.) వరంగల్, చిత్తూరు, అనంతపూర్, కర్నూలు, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం,(క్లరికల్), విశాఖపట్నం(లేబర్), కొత్తగూడెం, చెల్లంపల్లి ఎక్స్‌ఛేంజీలను సెప్టెంబర్ నెలాఖరునాటికి కంప్యూటరైజ్ చేస్తామని ఆయన వివరించారు. అయితే ఇందులో వరంగల్ ఎక్స్‌ఛేంజీ పనిపూర్తయిందనీ, వచ్చేవారం దానిని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు.

ఇదికాకుండా 1990-91 లో హైదరాబాద్ (క్లరికల్), హైదరాబాద్ (టెక్నికల్) హైదరాబాదు(లేబర్), నంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, కడప, ఏలూరు, శ్రీకాకుళం, ఎక్స్‌ఛేంజీలను కంప్యూటరైజ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలలో అధికారుల, సిబ్బంది అవసరాలను నిర్ణయించేందుకే కంప్యూటరైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొంటూ ఇటీవల అవసరాలు పేరుకపోయిన నంగారెడ్డి ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజీపై విచారణకు ఆదేశాలు జారీచేశామని తెలిపారు.

## మంచినీటివనరులున్నాసరఫరా సున్నా

మల్లాపురం, జూలై 29:

కాప్ర మునిసిపాలిటీ పరిధిలోని మల్లాపురానికి ప్రక్కనున్న హౌసింగ్‌బోర్డు కాలనీకి ప్రక్కనే, మౌలాలీ వాటర్ రిజర్వాయర్, మంజీరా ట్యాంకులున్నా కాలనీ ప్రజలకు మంచినీటి సరఫరా మాత్రం జరగలేదని పట్టణ తెలుగుదేశం పార్టీ సంయుక్తకార్యదర్శి శ్రీ కె. ఆంజనేయులు తెలిపారు.

గతంలో నిత్యం ఉదయం, సాయంకాలం పావుగంటసేపు నీరు వదిలేవారని, ప్రస్తుతం అది ఎత్తివేశారనీ దాని వల్ల ప్రజానీకం అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల వత్తిడి మేరకు 5 నిముషాలు నీరు వదులుతున్నారనీ, కాలనీ పరిధిలో ఎత్తుపల్లాలయంగా ఉండటంతో ఆ సమయంలో నీరుకొంత మందికి అసలు అందటంలేదని ఆయన వివరించారు.

మునిసిపాలిటీవారు కాలనీకి నీటిని సరఫరా చేయటానికి 3 ట్యాంకర్లు ఏర్పాటుచేసినా వాటిలో ఎప్పుడూ కిరోసిన్ వంకతో అవి సరిగా పనిచేయటంలేదని అన్నారు.

ప్రక్కనే రిజర్వాయర్ ఉన్నా ప్రజలు సుదూరప్రాంతాలకు పోయి మంచినీరు తెచ్చుకొనవలసిన దుస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. ప్రజల అవస్థలను గుర్తించి వాటర్‌వర్క్స్ అధికారులు, మునిసిపల్ అధికారులు తక్షణం చర్యలు తీసుకునిమంచినీటి సరఫరా సవ్యంగా జరిగేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (కం)





వరల్డ్ ఫేమస్ బుల్లితెరపై మళ్ళీ మళ్ళీ

3-8-'90 సంచిక వెలువడింది.

కథలు:
శిలలో శిల్పం (టానా కథ)
నివేదన
అసూయా.... నీపేరేమి?
స్వయంకృతం
ఆపరేషన్ అపెండి సైటిస్
(దెయ్యం కథ)
ప్రశ్న

సీరియల్ నవలలు:
మన్నెం శారద- సూపర్ హీరో
అమరేశ్వరరావు-హిట్ లిస్ట్
చల్లా సుబ్రహ్మణ్యం-లవ్ గేమ్
శాతవాహన-వజ్రసంకల్పం, ఎం.హారా కెరటాలు- కేరింతలు

వ్యాసాలు, శీర్షికలు: టిట్ ఫర్ టాట్ ఫలితాలు, హల్లో డాక్టర్ నేనేం చెయ్యాలి?, యువతా కవితా, న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు, ఈ వారంలో మీ యోగం, సినిమా సినిమా.


## బహ్రెయిన్‌లో ఉపేంద్రచర్చలు

బహ్రెయిన్, జూలై 29:

భారత-బహ్రెయిన్‌ల మధ్య సమాచార, సాంస్కృతికసంబంధాలను అభివృద్ధి పరచడానికి భారతసమాచార, ప్రసారశాఖమంత్రి, బహ్రెయిన్‌సమాచార శాఖమంత్రి షారిఖ్ అల్- మొయ్యద్‌తో విస్తృత చర్చలు జరిపారు.

శుక్రవారం ఇక్కడికి చేరుకున్న భారతసమాచార ప్రసారశాఖమంత్రి శ్రీ ఉపేంద్రకు బహ్రెయిన్ సమాచార శాఖ మంత్రి అల్-మొయ్యద్ ఘనంగా స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారతదౌత్య చేత్త శ్రీనాథూరామ్ వర్మ, బహ్రెయిన్ సమాచార ప్రసార శాఖకు చెందిన అధికారులు, ప్రముఖులు స్వాగతం చెప్పిన వారిలో ఉన్నారు.

బహ్రెయిన్ అధినేత అమీర్ షేక్‌ను శ్రీ ఉపేంద్ర ఆదివారం కలుసుకొని చర్చలు జరుపుతారు.

20 వేల మంది ప్రజలను ప్రాతినిధ్యం వహించే తెలుగుకళాసమితి శుక్రవారం రాత్రి శ్రీ ఉపేంద్రకు విందు ఏర్పాటు చేసింది.

భారతదేశంనుండి సాంస్కృతికబృందాలను బహ్రెయిన్‌కు పంపించి, సాంస్కృతిక సంబంధాలను విస్తృతం చేయాలని తెలుగు కళాసమితి శ్రీ ఉపేంద్రకు విజ్ఞప్తిచేసింది. తెలుగు సమితి చేసిన విజ్ఞప్తిమేరకు సాంస్కృతిక బృందాలను అధికంగానే పంపిస్తామని శ్రీ ఉపేంద్ర హామీఇచ్చారు.

Printed and Published for Nageswararao Estates Ltd; by Vamaraju Chakrapani; at the AndhraPatrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029 Editor: C. V. Rajagopalarao (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037.